మెయిల్ గత వారం రోజుల్లో ముఖ్యాంశాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 299 పేజీలు: 16 వెల: 8.00

# ఇక 3 ప్రాంతీయ జోన్లు

## రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధికి సమప్రాధాన్యం
## సిఆర్‌డిఎ అధికారులపై వస్తున్న ఫిర్యాదులపై తగిన చర్యలు
## గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తయ్యేలా కృషి
## మీడియాతో సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధి సమాంతర ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థికమంత్రికి వివరించామని, కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని, అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న సీఎం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగే కొందరికి అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. సీఎంకు వినతులు ఇచ్చేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో ఎవరికీ >>2



శనివారం కొలంబోలో భారీ తుఫాన్‌తో జలమయమైన ప్రధాన రహదారులు


# 3 దేశాల్లో జల కల్లోలం

## శ్రీలంకను ముంచేసిన దిత్వా తుఫాన్
## 132 మంది మృతి, 176 మంది గల్లంతు
## థాయ్‌లాండ్‌లోను పరిస్థితి ఘోరం
## ఇండోనేసియాలో 303కు పెరిగిన మృతులు

**కొలంబో,జకార్తా,బ్యాంకాక్, నవంబరు 29:** ప్రపంచంలోని మూడుదేశాలను ప్రకృతి భీభత్సం సృష్టిస్తోంది. ద్వీపకల్పదేశం అయిన శ్రీలంకలో రోజురోజుకూ మృతులసంఖ్యపెరుగుతోంది. మొత్తం 132 మంది చనిపోగా 176 మందికిపైగా ఆచూకీ గల్లంతయిందని శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే ప్రకటించారు. వీధులన్నీ నదీప్రవాహంలా మారి ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. 15వేలకుపైగా ఇళ్లు దెబ్బతినడంతో 78 వేలమందికిపైగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన షెల్టర్లలో కాలం గడుపుతున్నారు. ప్రకృతి విలయానికి శ్రీలంకలో అపారనష్టం సంభవించడంతో పరిస్థితి రోజురోజుకూ మరింత మారుతున్నందున దేశాధ్యక్షుడు అత్యవసర పరిస్థితిని విధించారు. కుంభవృష్టి వర్షాలు వారం మొత్తం శ్రీలంకను ముంచివేయడంతో జనజీవనం అస్తవ్యస్తం అయిపోయింది. అలాగే ఇండోనేసియాలో కూడా వరదలకు 303 మంది చనిపోగా 279 మంది ఆచూకీ గల్లంతయింది. ఒక్క నార్త్ సుమత్రాలోనే 166 మందిచనిపోయారు. ఇప్పటికీ 143 మంది ఆచూకీ గల్లంతయింది. పశ్చిమసుమత్రలో 90 మంది చని పోగా 85 మంది అదృశ్యం అయ్యారు. ఏస్ ప్రాంతంలోనే 47 మంది >>2

# దక్షిణ కోస్తా, సీమలో భారీ వర్షాలు

## నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్



తుఫాన్ కదలికలపై వాతావరణశాఖ విడుదల చేసిన సాంకేతిక చిత్రం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలోని శ్రీలంక తీరంలో ఏర్పడిన దిత్వా తుపాను ఉత్తర వాయువ్య దిశగా వేగంగా కదులుతోంది. ప్రస్తుతం ట్రికోమలికి వాయువ్యంగా 80 కి.మీలు, పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 330 కి.మీలు, చెన్నైకి దక్షిణంగా 430 కి.మీల దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను ప్రభావంతో రాగల 24గంటల్లో దక్షిణ కోస్తాలో నెల్లూరు, రాయలసీమలోని చిత్తూరు, కడప జిల్లాలు ఆకస్మిక వరదల హెచ్చరికలు జారీ చేశారు.తుఫాను ప్రభా వంతో రాబోయే మూడు రోజుల్లో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ లోని కొన్ని ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని, >>2

## సిఎస్ విజయానంద్ పదవీ కాలం 3నెలలు పొడిగింపు

**విజయవాడ,నవంబరు 329,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు పొడిగించారు. అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది.వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని >>2

**2026 మార్చి నుంచి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్** 2లో

# 'కల్తీనెయ్యి'లో విస్తుపోయే నిజాలు!

## సూత్రధారుల్లో ఏడుగురు టిటిడి అధికారులు
## ఫిర్యాదుదారుడైన జిఎం మురళీకృష్ణ నిందితుడే!
## మాజీ జిఎంలపై, గోశాల మాజీ డైరెక్టర్‌పై కేసులు నమోదు

**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా, వినియోగం కేసులో సిబిఐ సిట్ అధికారులు విస్తుబోయే నిజాలు రాబట్టారు. ఇప్పటికే కల్తీనెయ్యి ఉదంతంలో 24మందిని నిందితులుగా చేర్చి ఎఫ్ఐఆర్ చేశారు. వారిలో పదిమందిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు ప్రస్తుతం మరో 11మందిని నిందితులుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సంచలనం కలిగిస్తోంది. టిటిడి అధికారుల్లో రెండురోజుల క్రిందట మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ళ జిఎం సుబ్రమణ్యంను తొలిఅరెస్ట్ చేసిన విషయం విదితమే. ఆయన రిమాండ్ రిపోర్టు ఆధారంగా ఏడుగురు టిటిడి అధికారులు మాజీ జిఎంలు, సీనియర్ ,జూనియర్ అసిస్టెంట్‌లు కల్తీ నెయ్యి వ్యవహారంలో కర్త,కర్మ,క్రియగా ఉన్నారనేది తేల్చారు. ఆ మేరకు 2019-24మధ్యకాలంలో టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళ విభాగం,డెయిరీ విభాగంకు సంబంధించి 28వ నిందితుడుగా ఇఇ, మాజీ జిఎం పేరూరు జగదీశ్వర్‌రెడ్డి,29వ నిందితుడుగా పి.వెంకటరామసుబ్రమణ్యం, 30వనిందితుడుగా ఫిర్యాదిదారుడు అయిన పి.మురళీకృష్ణ(2024 సెప్టెంబర్‌లో తిరుపతి పోలీసులకు ఫిర్యాది), తోబాటు ఇలా వరుసగా టిటిడి ఎస్వీగోశాల మాజీ డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, డెయిరీ టెక్నాలజీ నిపుణులు డాక్టర్ ఎం.మహేందర్, డాక్టర్ వి.వెంకటసుబ్రమణియన్, ఎం.విజయ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ బత్తులసురేంద్రనాథ్, డాక్టర్ కె.జయరాజారావులు నిందితులుగా పేర్కొంది. ఈ అందరినీ రానున్న వారం రోజుల్లో అరెస్ట్ చేసేందుకు కూడా రంగం సిద్ధంచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. **డిసెంబర్ 15కి కేసు క్లైమాక్స్‌కు :** ఈ కేసులో డిసెంబర్ 15కి క్లైమాక్స్‌కు తీసుకురావాలని భావిస్తున్న సిట్ మరింత వేగం పెంచింది. ఇందుకు సంబంధించి నెల్లూరు ఏసిబి కోర్టులో మెమో శనివారం దాఖలు చేయడం సంచలనంగా మారింది. మరీ రానున్నరోజుల్లో జీఎం జగదీశ్వర్‌రెడ్డిని, మురళీకృష్ణ.ఎస్వీగోశాల మాజీ డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డిని అరెస్ట్‌చేసే దాఖలాలు లేకపోలేదు. దేవుని ఖజానాకు గండికొట్టి అప్పనంగా కల్తీకి సహకరించినవారిని ఆ దేవదేవుడే వెలుగులోకి తీసుకువస్తున్నాడనేది భక్తుల వ్యాఖ్యలు. **లోతైన విచారణ దిశగా అడుగులు:** కోట్లాదిమంది భక్తులు నమ్మికొలిచే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి వినియోగించారనేది దాదాపు తేల్చేసిన సిట్ అధికారులు బృందం ఆ దిశగా ఇప్పటికే మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని ఆధారాలతో విచారణ చేసింది. అయితే వారినుండి రాబట్టిన సమాచారంతో సిట్ సంతృప్తి చెందలేదనేది ఇప్పుడు గుప్పుమంటోంది. ఈ కల్తీబాగోతంలో కీలకమైన గత టిటిడి బోర్డులోని పెద్దలు, కొనుగోళ్ళకమిటీలో ఉన్న సభ్యులు కూడా ఇప్పుడు కేసులో విచారణ ఎదుర్కోనున్నారనేది మరోవాదన. ఈ కేసులో ఇప్పటికే టిటిడి మార్కెటింగ్ అధికారులను నిందితులుగా చేర్చిన సిట్ బృందం మాజీ లను విచారణ చేయనుందనేది గుప్పుమంటోంది. అసలు నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేసినా ఎందుకు అడ్డుకోలేదనేది తెలియాల్సి సమాచారం. గత టిటిడి మాజీ ఇఒ శ్యామలరావు కూడా కల్తీనెయ్యిపై రసాయనాలు కలిపారనేది పరిశోధనశాల నివేదికలను వెల్లడించారు. 2024జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సర ఫరా జరిగిందని గుర్తించిన అప్పటి టిటిడి ఇఒ ఆ ట్యాంకర్ల నెయ్యి తీసుకో కుండా తిరుమల నుండి వెనక్కుపంపిన విషయం కూడా విదితమే. ఆ ట్యాం కర్లలో నెయ్యికల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు తిప్పిపంపారు. కల్తీ నెయ్యి సరఫరా వెనుక బలమైన కుట్ర, లాభం పొందిందెవరనేది వెలుగుచూడనున్న విషయం.

## కెజిహెచ్‌లో అగ్ని ప్రమాదం
### కార్డియాలజీ విభాగంలో షార్ట్‌సర్క్యూట్
### దగ్ధమైన కంప్యూటర్లు, టేబుళ్లు

**విశాఖపట్నం , నవంబరు 29 ప్రభాతవార్త :** కేజిహెచ్ కార్డియాలజీ విభాగం క్రిందఅంతస్తులో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. తక్షణమే అధికారులు రోగులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొని ఏసీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉంటుందని వారు ప్రాథమిక అంచనాకి వచ్చారు. ఉదయం సుమారు 9.30 గంటల ప్రాంతంలో కార్డియాలజీ డిపార్టుమెంట్‌లో డేటా ఎంట్రీ గది నందు మంటలు వచ్చాయి. అక్కడ ఉన్న సిబ్బంది అగ్ని మాపక అధికారులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ ఘటనలో ఒక ఏసీ రెండు కంప్యూటర్లు పూర్తిగా దగ్ధమైయ్యాయి. ఈ తరుణంలో అక్కడ చికిత్స పొందుతున్న 43మంది రోగులను వేరే వార్డుల లోకి తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. వరుస సంఘటనలపై రోగులు, వారి కుటుంబ సభ్యులు అందోళన చెందుతున్నారు. ఈ నేపధ్యంలో కార్డియాలజీలో అగ్ని ప్రమాదం జరగడంతో రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అక్కడకి చేరుకొని పరిస్థితిని సమీక్షించి రోగులకు ధైర్యం చెప్పారు.




## మంచుతెరలో రెండు కార్లు ఢీ
# ఐదుగురు దుర్మరణం
### మృతులంతా ఒకే కుటుంబ వాసులు, మరో ఇద్దరి పరిస్థితి విషమం

**కర్నూలు , నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్ గ్రామ మలుపు వద్ద మరో భయంకర రోడ్డు ప్రమాదం సంభవించింది. తెల్లవారుజాము జరిగిన ఈ హృదయ విదారక ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరధిలోని కోటికల్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహోసహాళి చెందిన వెంకటేష్ (76) మీనాక్షి (32) సతీష్ (34) బనిత్ (5), రుత్విక్ (4)గా గుర్తించారు. చిక్కహోసహాళి చెందిన ఏడుగురు. కారులో మంత్రాలయం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు. రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి వైద్య సాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు. ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు. మృతుల వివరాలను తెలుసుకున్నారు.




30-11pg2exHMNWJQE.qxd:30-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1





శనివారం శ్రీలంకలో వరదబాధితులను పడవలో తరలిస్తున్న దృశ్యం

# 3 దేశాల్లో జల కల్లోలం

>> చనిపోయారు. 51 మంది ఆచూకీ తెలియడంలేదని ప్రభుత్వమే నేరుగాప్రకటించింది. ఇదిలా ఉంటే థాయిలాండ్‌లోకూడా 150మందికిపైగా చనిపోయారు. ఎనిమిది దక్షిణాది ప్రాదేశికాల్లో కూడా వరదల భీభత్సం పెరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. సోంఖ్లా ప్రాంతంలోనే 110 మందికిపైగా చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకూ వరదల పీడితప్రాంతాల్లో 3.54 మిలియన్ల ప్రజానీకం దెబ్బతిన్నారని, నీటిప్రవాహాలు చాలాప్రాంతాల్లో తగ్గినప్పటికీ రాకపోకలు, విద్యుత్ సరఫరాలు నేటికీ పునరుద్ధరణ కాలేదు. గతంలో కూడా 2017లో ఏర్పడిన ప్రకృతి విలయానికి 200 మందికిపైగా చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

**చెన్నై ఎయిర్‌పోర్టులో విమానాలరద్దు:** శ్రీలంకలో ఏర్పడిన ధిత్వ తుపాను భీభత్సం ప్రభావం దక్షిణభారత్‌ను తాకింది. శ్రీలంక దిత్వ రానురాను తమిళనాడు కోస్తాదిశగా మారుతున్నట్లు గుర్తించిన అధికారులు అప్రమత్తం అయ్యారు. వాతావరణపరిస్థితులు అనుకూలించకపోవడంతో 54 విమానాలను చెన్నై ఎయిర్‌పోర్టు అధికారులు రద్దుచేసారు. శ్రీలంక పరిస్థితిని పరిశీలించిన భారత్ మానవతా సాయం అందించింది. నౌకద్వారా మొత్తంనిత్యావసరాలను సరఫరాచేసింది. ఇలాంటి విపత్కరపరిస్థితిలో శ్రీలంకకు తమవంతుగా చేయూతనిస్తామని,ఆపత్‌సమయంలో ద్వీపదేశానికి అండగా నిలుస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. **శ్రీలంకలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన సర్కారు:** శ్రీలంకలో మరోసారి అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. గతంలో ఆర్థిక మాంద్యం కారణంగా ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. తాజాగా దిత్వా తుఫాన్ కారణంగా అత్యవసర పరిస్థితిని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా అనేకమంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో దేశంలో అత్యవసర పరిస్థితిని శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమంతటా అత్యవసర పరిస్థితి ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాన్ 123 మందికిపైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత్ తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీచాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతోమంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం (డిఎంసి) శనివారం ఓ ప్రకటనలో పలువిషయాలు వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయని తెలిపింది. 43వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డిఎంసి జనరల్ డైరెక్టర్ సంపంత్ తెలిపారు. పోలీసులు, అధికారులు రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందల మందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డిఎంసి జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.



శనివారం శ్రీలంకలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఆపత్కాల బృందాలు

## దిత్వా తుఫాను నేపథ్యంలో హోం మంత్రి అనిత సమీక్ష

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాను కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు



దిత్వా తుఫాను తాజా పరిస్థితులపై అధికారులను ఆరా తీస్తున్న హోంమంత్రి అనిత

జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షి త ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షి తంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## దేశానికే ఓ దిక్సూచి సంజీవని ప్రాజెక్టు

### ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి వంటిదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన చేపడుతున్నా, పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. కుప్పంలో పైలట్ గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షి స్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## 3నెలలు పొడిగింపు

>> మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది. వివాదాలకు తావులేని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ గుర్తింపు పొందారు.

## 2026 మార్చి నుంచి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలలు (మార్చి 28, 2026) పొడిగిస్తూ ఉత్తర్వులు ఏపీ సర్కార్.జారీ చేసింది,ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసింది ప్రభుత్వం. పదిమంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228 సిఎస్ విజయానంద్ జారీ చేశారు.

## కేబినెట్‌లో తప్పుడు ప్రెజెంటేషన్ మున్సిపల్ సెక్షన్ అధికారి సస్పెన్షన్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రిమండలి సమావేశానికి తప్పుడు సమాచారమిచ్చిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖసెక్షన్ ఆఫీసర్ కె.విజయ్‌కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. శుక్రవారం నాటి క్యాబినెట్ ఎజెండాలో నగరాలు,పట్టణాల్లో హోర్డింగ్‌ల ప్రదర్శనకు లైసెన్సులు తప్పనిసరి చేస్తూ సవరించిన నిబంధనలు చర్చకు రావాలి. ఇందుకు బదులుగా సెక్షన్ ఆఫీసర్ నిర్లక్ష్యం,భాధ్యతారాహిత్యం కారణంగా మరో ప్రెజెంటేషన్ వచ్చింది.దీనిపై సిఎంతో పాటు మంత్రుల తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తప్పు జరిగిన విషయాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు సవరించిన నిబంధనల వివరాలను అప్పటికప్పుడు మళ్లీ మంత్రిమండలి ముందు పెట్టి ఆమోదం పొందారు. విజయ్‌కుమార్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి, విధుల్లోంచి సస్పెండ్ చేస్తున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఆదేశాలిచ్చారు.

## శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు పర్యాటకులను రప్పించేందుకు మంత్రి లోకేష్ చర్యలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంకలో దిత్వాతుపాను ప్రభావంతో చిక్కుకున్న తెలుగు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమను భారత్‌కు తీసుకురావాలంటూ ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏడు రోజుల పర్యటన నిమిత్తం 25 మంది తెలుగు ప్రజలు శ్రీలంక వెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏపీ ప్రజలు లోకేశ్‌కు తెలిపారు. దీంతో కొలంబోలో చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్ కు రప్పించేందుకు విద్య, ఐటీ శాఖ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణ సమన్వయం చేసి, చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షి తంగా, త్వరితగతిన స్వదేశానికి చేరు కునేలా చర్యలు తీసుకోవాలని తన కార్యాలయానికి స్పష్టం చేశారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ నుంచి 25 మంది బృందం కొలంబో వెళ్లింది. వెంటనే స్పందించిన లోకేశ్ చర్యలు చేపట్టారు.

## విజయవాడ నుంచే త్వరలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ రైల్వే శాఖ వందే భారత్ ట్రైన్ స్లీపర్ వెర్షన్‌ను విజయవాడలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టబోతుంది. ట్రయల్స్ అనంతరం సీట్లు, బోగీలకు సంబంధించి పలు మార్పులను చేశారు. ఈ రైళ్ల విజయవాడ డివిజన్ మీదుగా నడిపేందుకు అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ముందుగా రద్దీ ఎక్కువగా ఉండే విజయవాడ సికింద్రాబాద్, విజయవాడ విశాఖకు తొలి రైళ్లు నడపనున్నారు. అన్నీ అనుకూలిస్తే డిసెంబర్‌లో ప్రారంభించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. చెన్నై సెంట్రల్ విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్ (నంబరు 20677/20678) రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. త్వరలో ఈ సర్వీసు మొదలుకానుంది. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరే వందే భారత్ రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 12.10కి చేరుతోంది. పొడిగించిన సర్వీసు 11.45 గంటలకు విజయవాడకు చేరుకొని, అక్కడి నుంచి 11.50కి బయల్దేరి మధ్యాహ్నం 12.25కుగుడివాడ, 1.30కి భీమవరం, 2.10కి నరసాపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.50 గంటలకు నరసాపురంలో బయలుదేరి 3.20కి భీమవరం, 4.10కి గుడివాడ, 4.50కి విజయవాడకు చేరుతుంది.



శనివారం ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

# ఇక 3 ప్రాంతీయ జోన్లు

>>ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయ సిబ్బంది సీటింగ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబుఎంతో ఓపిగ్గా ఒక్కొక్కరి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించానన్నారు. అమరావతి నగర విస్తరణకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతోంది. దీని కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలనుంచి భూసమీ కరణ చేసింది. తొలిదశలో 29 గ్రామాల నుంచి భూమిని సమీకరించగా తాజాగా మరో సారి ప్రభు త్వం దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి అమరావతికి దగ్గరగా ఉన్న 7 గ్రామాల పరిధిలో భూసమీకరణకు ప్రణాళిక రూపొందించింది. మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించ నుంది. రెండో విడతలో సేకరించిన భూములలో ప్రధా నమైనవి నిర్మించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవి అంత ర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్, రైల్వేలైన్ నిర్మాణాలు చేయనున్నారు. వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితోపాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తరదక్షి ణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్‌రింగ్‌రోడ్డుతో అనుసంధానం కానున్నాయి. అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుకు స్థలాలు అందు బాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టడానికి వ్యాపా రవేత్తలు ముందు కొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతోంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం

## సాంకేతిక లోపం వల్ల మొరాయించిన ఇండిగో విమానం




**రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:** రేణిగుంట విమానాశ్రయం నుండి మధ్యాహ్నం 11.45 నిమిషాలకు హైదరాబాద్ వెళ్లవలసిన ఇండిగో విమానం శనివారం సాంకేతిక లోపం వల్ల మొరాయించడంతో టేక్ ఆఫ్ కాలేదు. హైదరాబాద్ నుండి మధ్యాహ్నం ఇండిగో విమానం రేణిగుంటకు చేరుకుంది. తిరిగి 179 మంది ప్రయాణికులను ఎక్కించుకొని టేక్ ఆఫ్ అవుతున్న సమయంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో రన్వేపై దాదాపు గంటలపాటు ఉండిపోయింది. సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని టేక్ ఆఫ్ చేయలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. మరోసారి రన్వపై ప్రయాణించి వెనుకకు వచ్చినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని విమానాశ్రయ అధికారులు ధ్రువీకరించలేదు. రాత్రి వరకు విమానం ఎయిర్పోర్ట్ లోనే ఉంది. విమానంలో వెళ్లాల్సిన ప్రయాణికులను ఇండిగో విమానయాన సంస్థ బొంబాయి నుంచి విమానాన్ని పిలిపించి కొంతమంది ప్రయాణికులను అందులో గమ్యస్థానాలకు చేర్చే ప్రయత్నాలు చేశారు. మరి కొంతమంది ప్రయాణికులు విమాన టికెట్లను రద్దు చేసుకొని వేరే విమానాల్లో వెళ్లారు. ఈ మధ్యకాలంలో తరచూ ఇండిగో విమానాల్లో సాంకేతిక లోపాలు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు భయాందోళనలు వ్యక్త పరుస్తున్నారు.

### నందిగం రాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

## సొమ్ము వసూలులో ఆమెది కీలక పాత్ర

### ముందస్తు బెయిలు ఇచ్చేందుకు నిరాకరణ

### మిగిలిన నిందితులకు షరతులతో బెయిలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** హర్షిత పాఠశాల ఏర్పాటు పేరుతో రూ.కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యవహారంలో నందిగం రాణికి ముందస్తు బెయిలివ్వడానికి హైకోర్టు నిరాకరించింది. నిందితులు దర్యాప్తునకు అడ్డంకులు సృష్టించి సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని పేర్కొంది. ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతాయని ఆ నేరాలతో దేశ ఆర్థిక స్థిరత్వానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని వెల్లడించింది. సొమ్ము వసూలులో నందిగం రాణి కీలకపాత్ర పోషించారనే ఆరోపణలున్నాందున ఆమెకు ముందస్తు బెయిలు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో నిందితులుగా ఉన్న నందిగం లక్ష్మిహర్షిత,గవిర్ని కృష్ణారావు,గవిర్ని రమేష్,గవిర్ని సురేష్,గవిర్ని యజ్ఞవల్లికి షరతులతో కూడిన ముందస్తు బెయిలిచ్చింది. ఒక్కొక్కరు రూ.2 లక్షల చొప్పున మూడు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అభియోగపత్రం దాఖలు చేసే వరకు నిందితులు ప్రతి శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఎస్‌హెచ్‌వో ముందు హాజరుకావాలని,సాక్షులను బెదిరించడం,ప్రలోభాలకు గురిచేయడానికి వీల్లేదంది. దర్యాప్తు అధికారి వద్ద పాస్‌పోర్టును జమచేయాలని,పాస్‌పోర్టు లేకపోతే ఆ మేరకు అఫిడవిట్ ఇవ్వాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు. పాఠశాల ఏర్పాటు పేరుతో అధిక వడ్డీ చెల్లిస్తామని, లాభాల్లో వాటా ఇస్తామని ఆశ చూపి ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడిలో శ్రీ హర్షిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ జూనియర్ కళాశాల చైర్‌పర్సన్ నందిగం రాణి,ఆమె భర్త పలువురి నుంచి రూ.33 కోట్లకు పైగా వసూలు చేసి మోసగించారని కొర్రపాటి చంద్రశేఖర్ మంగళగిరి సీఐడీకి ఫిర్యాదు చేశారు. హర్షిత ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో భారీగా డిపాజిట్లు సేకరించారన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీఐడీ అధికారులు రాణితో పాటు ఆమె భర్త ధర్మరాజు,కుమార్తె లక్ష్మీ హర్షిత,ఆమె తండ్రి గవిర్ని కృష్ణారావు సోదరులు రమేష్,సురేష్,వదిన యజ్ఞవల్లిపై గతేడాది ఆగస్టులో ఏపీ డిపాజిటర్ల చట్టంతో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో నందిగం రాణి,తదితరులు హైకోర్టులో ముందస్తు బెయిలు పిటీషన్ వేశారు. సీఐడీ తరపున సహాయ పీపీ నీలోత్పల్ వాదనలు వినిపిస్తూ నిందితుల కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమని బెయిలిస్తే దర్యాప్తునకు సహకరించరని చెప్పారు. ఫిర్యాదుదారుడు కొర్రపాటి చంద్రశేఖర్ తరపున న్యాయవాదులు ఉన్నం అఖిల్ చౌదరి, దండ్లమూడి రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ, నందిగం రాణి, ఆమె భర్త,కుటుంబ సభ్యులు ప్రజల ననుంచి రూ.33 కోట్లు వసూలు చేశారన్నారు. దర్యాప్తునకు సహకరించకుండా పోలీసులను అడ్డుకునేందుకు రాణి పాఠశాల విద్యార్థులను వినియోగించుకునే స్థాయికి వెళ్ళారన్నారు. నేరతీవ్రతను దృష్టిలో పెట్టుకొని బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలని కోరారు. ఇటీవల జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేసిన న్యాయమూర్తి ఇటీవల నిర్ణయాన్ని ప్రకటించారు. నేరారోపణల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాణికి బెయిలివ్వడానికి నిరాకరించారు.

# దక్షిణ కోస్తా, సీమలో భారీ వర్షాలు

>> అందువలన ముందస్తుగా అప్రమత్తం చేస్తున్నట్లుఅమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా తుపాను ప్రభావం చూపే అవకాశమున్న ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని ఈ సందర్భంగా వెల్లడించింది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షి ణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏపీలోని అన్ని ఓడరేవుల్లో 2వ నంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈనెల 30వ తేదీన ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ రోజు మధ్యాహ్నం నుంచి కోస్తాంధ్ర తీరం వెంబడి గంటకు 50 కి.మీల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. దిత్వా తుపాను శ్రీలంకలో బీభత్సం సృష్టిస్తోంది. దీని ప్రభావంతో అక్కడ భారీ నుంచి అత్యంత భారీవర్షాలు కురుస్తున్నాయి. తుపాను శుక్రవారం సాయం త్రానికి ట్రింకోమాలి(శ్రీలంక)కి 40 కి.మీ., బట్టికాలోవా (శ్రీలంక)కు 140 కిలోమీటర్లు, కరైకల్ (భారత్)కు 270, పుదుచ్చేరికి 380, చెన్నైకి 490 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను ఉత్తరవాయవ్య దిశగా కదు లుతూ శనివారం అర్ధరాత్రి నాటికి లేదా ఆదివారం తెల్లవారుజాములోపు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షి ణ కోస్తా (ఏపీ) తీరాలను సమీపించే అవకాశముంది. తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. అంతేకాకుండా ఆయా జిల్లాల్లో సైతం 20సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా

## వారం - వర్జ్యం

**30-11-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం**
**శరద్ ఋతువు, శుక్లపక్షం**
దశమి రా.9.29
ఉత్తరాభాద్ర రా.1.11, అనూరాధ కార్తె
వర్జ్యం : రా.2.24-తె.5.10
దు.సా.4.00-4.45
శుభసమయం: ఉ.6.30-7.30, సా.7.15-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** తండ్రి తరపు నుండి ఆస్తి లాభం పొందుతారు. కోర్టు వివాదాలు పరిష్కారమవుతాయి. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**వృషభం:** వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ఆటంకాలు తొలగుతాయి.

**మిథునం:** ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఆర్థికపరమైన సర్దుబాట్లను నేర్పుగా చేసుకోగలుగుతారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** మిమ్మల్ని మాయమాటలతో మోసగించాలనుకునే వారు భంగపడతారు, సహనాన్ని, ఓర్పును కలిగి ఉండండి.

**సింహం:** ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు అవసరం. ముఖానికి చిరునవ్వు ఇచ్చిన అందం చికాకు ఇవ్వదు.

**కన్య :** సాంప్రదాయ కార్యక్రమాలను ఉపసాగిస్తారు. అర్థం లేని రాజకీయాలు చోటు చేసుకుంటాయి. పని ఒత్తిడి పెరుగుతుంది.

**తుల :** విరుద్ధమైన ఆలోచనలు మానసిక సంతోషానికి గురి చేస్తాయి. వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి.

**వృశ్చికం:** ఆర్థిక వ్యవహారాలలో ఒడిదుడుకులు ఏర్పడినా అధిగమిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** మీరు చేసే ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. వివాదాలు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**కుంభం:** బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** సభలు, సమావేశాలు నిర్వహిస్తారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు

## రాజధాని రైతుల లేఖ

**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** రాజధానికి భూములు ఇచ్చిన తమకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన మూలధనంపై పన్ను మినహాయింపును పొడిగించాలని రాజధాని రైతులు కోరుతున్నారు. ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం భూములు ఇచ్చిన రైతులకు సిఆర్డీఏ అభివృద్ధి చేసి తిరిగి ఇచ్చిన ప్లాట్లను అమ్ముకునే సమయంలో వచ్చే మూలధనంపై పన్ను భారం పడకుండా 2017లో కేంద్ర ప్రభుత్వం రెండేళ్ళపాటు మినహాయింపు లభించింది. వైకాపా ప్రభుత్వం రైతుల ప్లాట్ల కేటాయింపులో ఆలస్యం చేయడం,అభివృద్ధి పనులు నిల్చిపోవడంతో ప్లాట్లు పొందని రైతులు మూలధన పన్ను మినహాయింపును వినియోగించుకోలేక పోయారు. ఈ నేపథ్యంలో ఆ రాయితీని మరో 3 సంవత్సరాల పాటు కొనసాగించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు నిన్న ఆమె అమరావతి పర్యటన సందర్భంగా రైతులు లేఖ అందించారు.

## మంత్రి సంధ్యారాణి అనధికార పిఎ సతీష్ తొలగింపు

### ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించిన సిఎంఓ

**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** గిరిజనసంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అనధికార పీఎ సతీష్ ఓ మహిళను వేధించారనే ఆరోపణలు రావడంతో అతడిని తక్షణమే విధుల్లోంచి తొలగించాలని ముఖ్యమంత్రి కార్యాలయం(సిఎంఓ) ఆదేశించింది. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ భాధ్యతల్లో కొనసాగేందుకు వీల్లేదని పేర్కొంది. అలాగే అతనిపై కేసు నమోదు చేయాలని కూడా ఆదేశించింది. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరుకు చెందిన ఓ మహిళ సతీష్ తనను వేధిస్తున్నారని ఆరోపించడంతో సిఎంఓ తీవ్రంగా స్పందించింది. మరోవైపు, ఆ మహిళ ఆరోపణలు ఎంత వరకు వాస్తవమనేది కూడా విచారణ జరపాలని, వాటిలో వాస్తవం లేకపోతే ఆమె పైనా చర్యలు తీసుకోవాలని సీఎంఓ ఆదేశించింది.



# నేరచరితులపై పిడి యాక్టు

**తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు**

**తిరుపతి,నవంబర్29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాను డ్రగ్స్,గంజాయి రహితంగా తీర్చిదిద్దడంలో భాగంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పనితీరు సాగిస్తున్నారు. జిల్లాలో పలు రకాల నేరాలకు పాల్పడిన వారిపై పిడియాక్టు క్రింద కేసులు నమోదు చేస్తున్నారు. వారిపై మరింత కఠినంగా నిఘా ఉంటుందని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహర చారి తెలిపారు. శనివారం ఆరుమందిపై పిడియాక్టు కేసు వివరాలు వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ నేరాలకు వరుసగా పాల్పడుతున్న తిరుచానూరు, శ్రీకాళహస్తిటౌన్, తడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను పరిశీలించి నిందితుల నేరచరిత్రను పరగణనలోనికి తీసుకుని పిఐటి-ఎన్‌డిపి ఎస్,పిడి యాక్టు అమలు చేయడం జరిగిందన్నారు. వారిపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. శ్రీకాళహస్తి శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కరణి సాయికుమార్‌అనే స్పార్కిల్‌సాయి, బృందమ్మకాలనీకి చెందిన చెరుకుర్తి వంశీ, విఎంపల్లికి చెందిన వైపూరి వేణుగోపాల్, పి.పరంధాము, తిరుపతి పద్మావతిపురంకు చెందిన హరి, తడకు చెందిన ఎన్.మురళిలపై ఈ పిడి యాక్టు నమోదైంది.

## సైన్స్‌ఫేర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిర్మల స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి పటమట సీఐ పావన కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రెవరెండ్ సిస్టర్ బ్లాంచ్ డిమెల్లో పాల్గొనగా, ప్రిన్సిపాల్ సిస్టర్ గిబి ఆంటోని విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని అభినందించారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, కంప్యూటర్, ఆర్ట్ , క్రాఫ్ట్ విభాగాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, ప్రతి విభాగం నుంచి విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్‌ను సిద్ధం చేశారు. ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల కళాత్మక ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు కరస్పాండెంట్ సిస్టర్ రోబిల్ మాథ్యూ అభినందించారు.

## ఇ స్టాంప్ కుంభకోణంపై పిల్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఇ స్టాంప్ కుంభకోణంపై పిల్‌ను విచారణకుహైకోర్టు స్వీకరించింది. ఈ కేసులో హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం అమిలినేని సురేంద్రబాబు ఇ'స్కాంచేశారంటూ పిల్ హైకోర్టులో దాఖలైంది ఈకేసును సీబీఐకి అప్పగించాలంటూ ఫిర్యాది దారులు దాఖలు చేసిన పిల్‌లో కోరారు,

ఈ క్రమంలో విచారణకు హాజరైన ఈడీ అధికారులు ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేస్తామని వెల్లడి పిల్ దాఖలు చేసిన అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య పిటిషనర్ తరఫున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.

## కర్లంలో స్క్రబ్ వైరస్‌తో మహిళ మృతి

**భయాందోళనలో మండల ప్రజలు**

**చీపురుపల్లి (విజయనగరం) నవంబర్ 29 ప్రభాతవార్త** విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో రాష్ట్రంలో సంచలనం రేపుతున్న స్క్రబ్ టైపస్ వైరస్ గురై చందక రాజేశ్వరి 36 అనే మహిళ రెండు రోజుల క్రితం మృతి చెందడంతో చీపురుపల్లి మండలంలో పలు ప్రాంతవాసులు ఆందోళన గురవుతున్నారు. మృతురాలి భర్త కథనం మేరకుక కర్లాం గ్రామానికి చెందిన చందక రాజేశ్వరి మెడ పైన ఇటీవల ఓ పురుగు కొట్టడంతో ఆ భాగంలో దురద ఏర్పడడంతో ఆ ప్రాంతంలో చేతితో గోకారు, అనంతరం ఆమెకు జ్వరం రావడంతో చీపురుపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు అందజేశారు, స్థానిక వైద్యులు టైఫాయిడ్ జ్వరముగా భావించి వైద్యం అందజేసినప్పటికీ జ్వరం తగ్గిన తర్వాత వాంతులు ప్రారంభమయ్యాయి, తరువాత అదే ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందజేసినప్పటికీ ఆమెకు నయం కాకపోగా ఆయాసం ప్రారంభం కావడంతో స్థానిక ప్రైవేటు వైద్యుల సలహా మేరకు విజయనగరంలోని కశ్వి ఆసుపత్రికి తరలించారు.

అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్స పొందుతున్న ఆమెకు ఇటీవల ఏవైనా పురుగులు కరిసాయని ప్రశ్నించారన్నారు.

# రైతుల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి

**రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లతో సిఎస్ విజయానంద్ టెలికాన్ఫరెన్స్**

**విజయవాడ,29 నవంబరు, ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ కారణంగా పంట నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులకు సూచించారు. బాపట్ల,పల్నాడు, కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దిత్వా తుఫాను నేపథ్యంలో శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య,శ్రీసత్య సాయి,నెల్లూరు, బాపట్ల,ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను కారణంగా వచ్చే మంగళవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రం లోనికి చేపల వేటకు వెళ్లకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అదే విధంగా ఆయా జిల్లాల పరిధిలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండే విధంగా విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజిఎస్ ద్వారా తుఫాను సమాచారాన్ని ఎస్ఎంఎస్ లు ద్వారా తెలియజేయాలని చెప్పారు.రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకుని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకునేలా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. శిథిలావస్థలో ఉండే ఇళ్ళల్లోని వారిని గుర్తించి ముందుగానే సురక్షి త ప్రాంతాలకు తరలిం చాలని అన్నారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి తగిన ముందుస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుఫాను వల్ల ఎక్కడైనా చెట్లు విరిగితే వెంటనే తొలగించడం, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్తు అంతరా యం జరిగితే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షి తంగా ఉండేలా ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని సూచించారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు,హోర్డింగ్స్ వద్ద ఉండకుండా ముందుస్తు హెచ్చరికలు జారీ చేయాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్, పౌర సరఫరాల సంస్థ ఎండి ఢిల్లీ రావు, అమరావతి భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా, ఎన్డిఆర్ఎఫ్ డైరెక్టర్,జలవనరులు, రక్షి త మంచినీటి సరఫరా శాఖల ఇఎన్సిలు, ఎస్పిడ ిసిఎల్, సిపిడిసిఎల్ సిఎండిలుఉన్నారు.

## పరకామణి చోరీ కేసు లబ్ధి యవ్వారం ఎందరి మెడకో?

**- టిటిడి, పోలీస్, విజిలెన్స్ వర్గాల్లో అంతర్మథనం**

**తిరుపతి,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం ఇప్పుడు తుదిదశలో ఎవరికి గుదిబండగా మారనుందనే ఆందోళన సర్వత్రా చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్,గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్ల రూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వర స్వామికివిరాళంగా అందించామని బోర్డులో తీర్మానం చేయడం వంటివి ఇప్పుడు సిఐడి వివరాలు రాబట్టింది. అయితే 2023లో తిరుమలలో విజిలెన్స్ విభాగం కూడా అప్పటి చోరీ కేసు సిసిపుటేజీలు మాయం చేశారనేది ఇప్పుడు గుప్పుమంటోంది. అంతేగాక ఇప్పటికే మాజీ ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డిని, భూమన కరుణాకర్‌రెడ్డిని,మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని, మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్‌ను, మాజీ విజిఒ గిరిధర్‌ను సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ లోతైన విచారణ చేసి వివరాలు రాబట్టారు. నిందితుడు రవికుమార్‌ను విచారణ చేసి కీలక సమాచారం సేకరించారు. ఈ నేపథ్యంలో తిరుమల మాజీ పోలీసు అధికారులను కూడా విచారణ చేసిన సిఐడి డిసెంబర్ 2వతేదీ హైకోర్టుకు నివేదించే నివేదికల తరువాత ఎలాంటి ఆదేశాలు వెలువడ నుందనేది సర్వత్రా సంచనం కలిగిస్తోంది. పరకామణి కుంభకోణంపై తొలినుండి వివాదమే రగులుతున్నా గత వైసిపి ప్రభుత్వంలో, టిటిడి బోర్డులో పెద్దల అండతో ఏమీ పట్టించుకోలేదనేది ప్రధాన ఆరోపణలు. నిజంగా దేవుని సోమ్ము కాజేసిన రవికుమార్‌కు చట్టప్రకారం శిక్షించాల్సిన పోలీసులు వత్తాసు పలికిన టిటిడి వర్గాలు, అధికారులపై వేటు తప్పదనేది తెలుస్తోంది.

పలురకాలుగా విభిన్న వాదనలు వినిపించిన ప్రముఖులు వారి పాత్ర తేల్చేసేందుకు సిఐడి హైకోర్టు ఆదేశాల తరువాత ఎంతవరకు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కాలమే నిర్ణ యించనుంది.

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టండి

**- మానవ హక్కుల కమిషన్**

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ

చేసింది.ఇటీవల స్లీపరు బస్సులు ఎక్కువగా వరుస ప్రమాదాలకు గురవుతున్నాయి.దాంతో భారీగా ప్రయాణికులు మరణిస్తున్నారు.కొన్ని ఘటనల్లో ఒకే కుటంబానికి చెందిన అక్కచెల్లుళ్ళు, మొత్తం కుటుంబ సభ్యులు,ముక్కపచ్చలారని బిడ్డలను దిక్కులేని వారిని చేస్తూ ప్రమాదాల్లో మరణించారు.హృదయ విధారకమైన ఈ ప్రమాదాల నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్పందించింది.ఇష్టానుసారంగా బస్సులకు మార్పులు, చేర్పులు చేసి నడపడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అత్యవసర ద్వారాలు మూసివేయడం, తనిఖీలు చేయకపోవడం, అగ్నిప్రమాదం నియంత్రించే పరికరాలు లేకుండా నడవడం వల్లే బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫిర్యాదులను కమీషన్ అందుకంది. దీంతో ఇటువంటి బస్సులను వెంటనే పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసిన మానవ హక్కుల కమిషన్.

## ఆదాయపు పన్ను అధికారులమని నమ్మించి ట్రాన్స్‌కో డిఇఇ నుంచి రూ.34.66 లక్షలు దోచుకున్న సైబర్ నేరగాళ్లు

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయపు పన్ను అధికారులమని నమ్మించి విజయవాడ నగర శివారులకు చెందిన ఓ ప్రభుత్వ అధికారిని సైబర్ నేరగాళ్లు బెదిరించి రూ. 34.65 లక్షలు కాజేశారు. ఎనికేపాడుకు చెందిన ట్రాన్స్‌కో డీఈఈ విషయంలో జరిగిన ఈ ఘటన నగరంలో సంచలనం సృష్టిస్తుంది.పోలీసులు వర్గాలు అందించిన వివరాలను అనుసరించి బాధితుడు విజయవాడ గుణదలలోని విద్యుత్ సౌధలో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డీఈఈ)గా పని చేస్తున్నారు. ఈ నెల 20న ఆయనకు ఒక ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తులు తాము ఖిఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్‌ఖి అధికారులమని పరిచయం చేసుకున్నారు.మీ పేరుతో ఉన్న సిమ్ కార్డు నుంచి యువతులు, మహిళల నగ్న చిత్రాలు వెళ్లాయి. దీనిపై బెంగళూరులో 18 మంది ఫిర్యాదు చేశారు. కేసు నమోదైంది. మీరు అర్జంటుగా రెండు గంటల్లో బెంగళూరు రావాలిఖి అని హుకుం జారీ చేశారు. భయంకరమైన కట్టుకథలు: ఈ మాటలతో డీఈఈ కంగారుపడ్డారు. ఇదే అదనుగా నేరగాళ్ల కథను రక్తి కట్టించారు. మీ ఆధార్ నంబరును పరిశీలిస్తే, ముంబయిలో మానవ అక్రమ రవాణా, మనీలాండరింగ్ కేసులు ఉన్నట్లు తేలింది అని బాంబు పేల్చారు. కెనరా బ్యాంకులో మీ పేరుతో ఉన్న ఖాతాలో రూ. 3 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఆ డబ్బుతో ఫిలిప్పైన్స్, కంబోడియా, మయన్మార్ దేశాలకు విమాన టిక్కెట్లు బుక్ అయ్యాయి. రూ. 600 కోట్ల భారీ కుంభకోణంలో మీరు ఇరుక్కున్నారు. ఇందులో బడా నాయకులు, బ్యాంకు మేనేజర్ల పాత్ర ఉంది. ఇప్పటికే అరెస్టయిన సదాఖాన్ అనే నేరస్తుడితో మీకు సంబంధాలున్నాయిఖి అంటూ హడలెత్తించారు. సుప్రీంకోర్టు పేరుతో గ్యాగ్ ఆర్డర్: బాధితుడు ఎవరినీ సంప్రదించకుండా ఉండేందుకు నేరగాళ్లు పక్కా ప్లాన్ వేశారు. ఈ నెల 20 నుంచి 23 వరకు నిత్యం డీఈఈతో మాట్లాడుతూనే ఉన్నారు. ప్రతి రెండు గంటలకు తమకు అప్‌డేట్ ఇవ్వాలని ఆదేశించారు. 24న ఫోన్ చేసి కేసు సీబీఐకి బదిలీ అయ్యింది. అరెస్టు వారెంట్ కూడా వచ్చేసిందిఖి అని చెప్పారు. ఖిఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. ఈ విషయం మీ కుటుంబ సభ్యులకు గానీ, మిత్రులకు గానీ చెబితే సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా పడుతుందిఖి అని తీవ్రంగా భయపెట్టారు. అప్పు చేయించి మరీ దోపిడీ: బాధితుడు పూర్తిగా లొంగిపోయాక అసలు విషయం బయటపెట్టారు. ఖమీ ఖాతాలో జరిగిన రూ. 3 కోట్ల లావాదేవీల్లో పది శాతం, అంటే రూ. 30 లక్షలు వెంటనే డిపాజిట్ చేయాలి. విచారణ పూర్తయ్యాక తిరిగి ఇచ్చేస్తాంఖి అని నమ్మించారు. తన దగ్గర అంత డబ్బు లేదని డీఈఈ ప్రాధేయపడ్డారు. అయితే బ్యాంకు లోన్ తీసుకోండి అని ఉచిత సలహా ఇచ్చారు. భయంతో వణికిపోయిన డీఈఈ, వెంటనే ఎస్బీఐకి వెళ్లి రూ. 35 లక్షలు వ్యక్తిగత రుణం తీసుకున్నారు. ఈ నెల 26న నేరగాళ్లు సూచించిన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ బ్యాంకు ఖాతాకు ఆర్టీజీఎస్ ద్వారా రూ. 34.65 లక్షలు బదిలీ చేశారు. నకిలీ రసీదుతో నమ్మకం: డబ్బు పంపిన తర్వాత డీఈఈ రసీదు అడిగారు. నేరగాళ్లు ఏమాత్రం తడబడకుండా ఆదాయపు పన్ను శాఖ పేరుతో నకిలీ రసీదును వాట్సాప్‌లో పంపించారు.

ఆ తర్వాత వారి ఫోన్లు పని చేయకపోవడంతో తాను మోసపోయానని డీఈఈ గ్రహించారు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరకామణి దోపిడీ కేసులో భూమన, వై వి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి జైలుకు పోవడం ఖాయం

**- మాజీ ఎవిఎస్ఒ సతీష్ కుమార్‌ని చంపింది వైసిపినే - త్వరలో అందరి బండారు బయట పెడతాం**

**- మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి**

**తిరుపతి హెల్త్, నవంబర్ 29, ప్రభాతవార్త :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి భక్తులు భక్తితో సమర్పించే కానుకలు లెక్కించే పరకామణిలో జరిగిన డాలర్ల చోరీ కేసుకు మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలకు సంబంధం ఉందని, బోర్డు తీర్మానం లేకుండా డాలర్లను దొంగలించిన రవికుమార్ ఆస్తులను ఎస్టేట్ కమిటీ సిఫార్సు లేకుండానే రాయించుకున్నారని ఇందుకు సంబంధించిన బోర్డు తీర్మాన ప్రతులను మీడియాకు చూపించారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మన్నూరు సుగుణమ్మలతో కలిసి పట్టాభిరామ్ మాట్లాడారు. 2023 ఏప్రిల్ 29వ తేదీన శ్రీవారి పరకామణిలో రవికుమార్ డాలర్లు దొంగతనం చేయడం, అక్కడి విధుల్లో ఉన్న ఏవీఎస్ఓ సతీష్ కుమార్ దీనిని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే సతీష్ కుమార్ టిటిడి ఈవోకు, బోర్డు చైర్మన్ కు ఎటువంటి రిపోర్టు ఇవ్వకుండా అప్పటి తిరుమల వన్ టౌన్ సిఐ జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారా?, కరుణాకర్ రెడ్డికి, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, వైవి సుబ్బారెడ్డికి పరమ భక్తుడైన సీఐ జగన్మోహన్ రెడ్డి చోరీ కేసులో నిందితుడిగా గుర్తింపబడిన రవికుమార్ పై కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2023 జూన్ 19న బోర్డు సమావేశంలో రవికుమార్ ఆస్తుల జప్తు అంశాన్ని టేబుల్ అజెండాగా తీసుకువచ్చారని, కానీ మే 12వ తారీకునే రవికుమార్ కు సంబంధించిన స్థిర ఆస్తులను గిఫ్ట్ డీడ్‌గా తీసుకున్నారన్నారు. టీటీడీ నిబంధనల ప్రకారం




టీటీడీకి ఒక ఆస్తిని ఇవ్వాలంటే ఎస్టేట్ కమిటీ ఉంటుందని, ఆ ఎస్టేట్ కమిటీకి ఏదైతే ఆస్తి ఇవ్వదలుచుకున్నారో ఆ ఆస్తికి సంబంధించి 30 రోజుల ముందే పత్రికా ప్రకటన ఇవ్వాల్సి ఉందన్నారు. ఎస్టేట్ కమిటీలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడైన పోకల అశోక్ కుమార్ అప్పుడు సభ్యుడుగా ఉండి, పరకామణి చోరీ కేసును పగడ్బందీ ప్రణాళికతో ముగింపు చెయ్యాలని ఓవైపు సిఐ జగన్మోహన్ రెడ్డి కేసును నీరుగార్చడానికి సెక్షన్లు మార్పు చేయడం, మరోవైపు టీటీడీ బోర్డు ముందుకు సభ్యులందరికీ తెలియకుండా టేబుల్ అజెండాగా రవికుమార్ ఆస్తుల గిఫ్ట్ డిడ్ విషయాలను చేర్చి అంతా ముగిసిపోయిందని, అందిన కాడికి దోచుకున్నారు కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలు. మళ్ళీ రవికుమార్ ఆస్తుల గిఫ్ట్ డీడ్ విషయాన్ని చర్చించడానికి 2023 ఆగస్టు 7వ తేదీన జరిగిన బోర్డు సమావేశంలో, అటు తర్వాత భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ అయిన తర్వాత 2023 సెప్టెంబర్ 5వ తేదీన బోర్డు సమావేశంలో రవికుమార్ ఆస్తుల గిఫ్ట్‌డిడ్ అంశాన్ని చర్చలు ఉంచారన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి దర్శనం చాలా సంతోషం: టిడిపి నేత వర్మ

**తిరుమల,నవంబర్29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని పిఠాపురం టిడిపి నేత ఎస్‌విఎస్ఎన్ వర్మ తెలిపారు.శనివారం ఉదయం వర్మ దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధి కారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.



## సామాన్యునికి అందనంత ఎత్తున సినిమా!

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము**



డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చర్చ గోష్టిలో ప్రసంగిస్తున్న డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** సినిమా ఇప్పుడు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉందని, సినిమాను అందరికీ అందుబాటులోకి తీసుకోరావాల్సిన అవసరం ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి. కళింగ అన్నారు. శనివారం సినిమా - పైరసీ - ప్రేక్షకుల పై భారాలు అనే అంశంపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చర్చ గోష్టి డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సామాన్యుడు నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర అనేక సమస్యలతో సతమతమవుతూ వినోదం కోసం రెండు గంటల సినిమాకు వేళ్ళితే అక్కడ ఉన్న సినిమా టికెట్ ధరలు, తినిబండరాల ధరలు చూసి విషాధమే మిగుతుందని అన్నారు. సినిమా అంటే హీరో కోసమే అన్నట్టు తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. బెనిఫిట్ షో పేరుతో చేస్తున్న దోపిడీ అంత ఇంత కాదన్నారు. దేశానికి అన్నం రైతుకు మద్దతు ధర ఇవ్వని ప్రభుత్వాలు సినీ నిర్మాతలకు మాత్రం టికెట్ పెంచుకునే వెసులుబాటు, బెనిఫిట్ షో పేరుతో డబ్బులు దండుకునే వెసులుబాటు ఎందుకు ఇస్తుందని నిలదీశారు. కుటుంబంతో కలిసి సినిమా చూసే పరిస్థితి లేకుండా చేశారని అన్నారు. సినిమాకు సమాజం పట్ల బాధ్యత ఉండాలన్నారు. పైరసీని ఆరికట్టాలని డిమాండ్ చేశారు. సినిమా ప్రజలకు అందుబాటులో లేని కారణంగానే పైరసీలు పుట్టుకోస్తాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఇండస్ట్రీ పెద్దలు దాని పై దృష్టి పెట్టాలని కోరారు. సినిమా ప్రొడక్షన్ ధర పెంచడానికి కారణం కేవలం హీరోల పారితోషికం కోసం అన్నారు. ప్రజల్లో ఐ బోమ్మ రవికి మద్దతు పెరగడానికి కారణం ప్రజలకు సినిమా అందుబాటులో లేకపోవడం, ఇండస్ట్రీ మొత్తం ఐదుగురి చేతిలో ఉండటం వారి గుత్తాధిపత్యం ప్రధాన కారణం అన్నారు. చిన్న సినిమాల పరిస్థితి అధ్వానంగా ఉందని, చిన్న సినిమా బ్రతికే పరిస్థితి లేదన్నారు. కొత్త హీరోలకు అవకాశం రాకుండా కొన్ని కుటుంబాలు వారసులు మాత్రమే వస్తున్న పరిస్థితి ఉందన్నారు. సినిమా థియేటర్లలో పార్కింగ్ చార్జీలు వసూలు చేయరాదని, త్రాగునీరు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు . రాజేష్, గోళ్ల నారాయణరావు, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్స్ తేజ, భార్గవ్, కిరణ్, విఠల్, లక్ష్మణ్, వి. నాగరాజు, జాషువా సంస్కృతి వేదిక నాయకులు గుండు నారాయణ, మహిళ నాయకులు రెహ్మత్ నూషియా, సుభాషిని, శ్రీ విద్య, క్రీడా సంఘం నాయకులు కె.స్వామి, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.సూర్యారావు, సిఐటియు నాయకులు డి.రమాదేవి, సోమేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు అశోక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శోభన్ కుమార్ పాల్గొన్నారు.

## రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ?

**- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**విజయవాడ,నవంబరు 29,ప్రభాత వార్తప్రతి నిధి:** అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ లూటీ జరుగుతుందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.విజయవాడలో శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అమరావతికి రెండో విడుత భూసేకరణకు తాము వ్యతిరేకమని స్పష్టం చేసారు.ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధిస్తూ మాట్లాడారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉ 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు.. 217 చదరపు కి.మీ విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు ఆకాశ హర్మ్యాల్లో ఒక్క భవనం కట్టలేదు 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారు మొత్తం అభివృద్ధి జరిగి విశ్వనగరం అయినట్లు చెప్తున్నారు బెస్ట్ లెవెబుల్ సిటీ అయినట్లు కలరింగ్ ఇస్తున్నారు అంతా అభివృద్ధి జరిగి ఇప్పుడు మళ్ళీ భూములు కావాలని స్కెచ్ వేశారు ఇది ఎంతవరకు న్యాయమో చంద్రబాబు సమాధానం చెప్పాలి. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకు ? రెండో విడతలో 44 వేల ఎకరాలు ఏం అవసరం వచ్చింది ? అమరావతి రైతులను చంద్రబాబు




:మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

బెదిరిస్తున్నార అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం అయ్యా చంద్రబాబు మొదటి విడతలో 54 వేల ఎకరాలు సేకరించినప్పుడు అమరావతి మున్సిపాలిటీ అని తెలియదా ? 54 వేల ఎకరాల్లో అద్భుత నగరం అన్నప్పుడు మున్సిపాలిటీ అని తెలియదా ? 54 వేల ఎకరాలు దగ్గర పెట్టుకున్నప్పుడు సింగపూర్,జర్మనీ,

న్యూ డిల్లీ అవ్వదు అని తెలియదా ? 54 వేల ఎకరాల్లోనే అమరావతి అన్ని రంగాలకు హబ్ చేస్తా అన్నారు.

ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా ? 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు.

## ఆపరేషన్ చేశారు..సర్జరీ బ్లేడ్ లోపల మరిచారు

**తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్వాకం**

**తుని, నవంబర్ 29, (ప్రభాతవార్త ) :** సర్జరీ కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ యువకుడి కాలిలో సర్జికల్ బ్లేడు మర్చిపోయి కుట్లు వేసిన సంఘటన తునిలో వెలుగు చూసింది.వైద్యులు ఆపరేషన్ అనంతరం యువకుడికి కాలినొప్పి రావడంతో ఎక్స్ రే తీయించగా కాలి లోపల బ్లేడు కనిపించడంతో అంతా అవాక్కయ్యారు.మళ్లీ ఇంకోసారి సర్జరీ చేసి వైద్యులు ఆ బ్లేడు తొలగించారు.తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తుని మండలం ఎస్.అన్నవరం పంచాయతీ రామకృష్ణ నగర్ ప్రాంతానికి చెందిన కొప్పిరెడ్డి చిన్న రెండేళ్ల క్రితం ప్రమాదానికి గురి కావడంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. అయితే సర్జరీ సమయంలో వేసిన ప్లేట్లకు సంబంధించిన బోల్ట్ ను తీసివేయాలని వైద్యులు సూచించడంతో రెండు రోజుల క్రితం తుని ఏరియా ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. తుని ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ గా విధులు నిర్వహించే మహేష్ కుమార్ పదోన్నతి పై కాకినాడ వెళ్లడంతో ఆయన స్థానంలో ప్రత్తిపాడు నుంచి వచ్చిన ఆర్థోపెడిక్ సర్జన్ ఆధ్వర్యంలో చిన్నాకు ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత చిన్నాను వార్డుకు తరలించారు. అయితే కొద్దిపాటి నొప్పి రావడంతో చిన్న ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశాడు. దీంతో వైద్యులు సూచన మేరకు కాలికి మళ్లీ ఎక్స్ రే తీయించారు. ఎక్స్ రేలో కాలు లోపల బ్లేడ్ కనిపించడంతో సిబ్బంది భయపడ్డారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రబీ (యాసంగి) సాగుపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఈసీజను మార్చి లేదా ఏప్రిల్ వరకూ కొనసాగనుంది. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకుగురై రైతులు నష్టాలపాలయ్యారు. దీనికి తగినట్లుగా ఎరువుల కొరతప్రధానంగా యూరియా కోసం రైతులు పడరానిపాట్లు పడ్డారు. ఈ విధంగా ఖరీఫ్‌లో వర్షాభావం, అప్పుడప్పుడూ కురిసిన భారీ వర్షాలతో పంట నష్టాలను చవిచూసిన అన్నదాతలు రబీసీజన్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌లో వేసిన పంటలు ప్రస్తుతం చివరి దశకు చేరుకోవడం, అలాగే ఏ పంటా వేయకుండా ఖాళీగాఉన్న ప్రాంతాలతో పాటు, రబీ సీజనులో నీటి వసతి ఉంటే రబీ పంటలుగా పప్పు దినుసులు, నూనెగింజల పంటలను విత్తుకుంటే మంచిది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అపరాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. గత కొంతకాలంగా ఆకర్షణీయంగా ఉన్న మార్కెట్ ధరలు, సంప్రదాయ పంటలకన్నా స్వల్పకాలంలో అందివచ్చే పంటలే మేలని వ్యవసాయ నిపుణులు సైతం సూచిస్తుండటంతో రైతులు రబీలో వీటి సాగుకు మొగ్గు చూపుతున్నారు. మరోపక్క రబీ పంట దిగుబడులకు సకాలంలో, తగినంత వర్షాలు కీలకంగా ఉంటాయి. రబీ పంటల సాగులో అకాల వర్షాలు రావడం వంటి పరిణామాలు సంభవించి పంటలు దెబ్బతినడం సర్వసాధారణంగా జరుగుతోంది. అయితే బోర్ల కింద కూడా వరి సాగుచేపట్టడంవల్ల నీటి వినియోగంతో పాటు, విద్యుత్ వినియోగం పెరిగి యాసంగి పంట చివరిదశలో వివిధ ప్రాంతాల్లో సాగు నీరు అందక ఎండిపోవడం గత కొన్ని సంవత్సరాలుగా పరిపాటిగా మారింది. మొత్తానికి రబీపంటలకు సరియైనవర్షపాతం, నిరంతరం విద్యుత్, ఎరువుల కొరత లేకుండా ఉండటం, అకాల వర్షాలు లేకపోతే రైతులకు ఈ సీజన్ మేలు చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# రబీ రైతులకు ఎరువులు వచ్చేదెప్పుడు?

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశవ్యాప్తంగా రబీ సీజను ప్రారంభమైంది. వర్షాభావ పరిస్థితులు, భారీ వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు దూరంగా ఉన్న రైతులు రబీకి సిద్ధమయ్యారు. ప్రస్తుత యాసంగి సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 68.67లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నారు. అయితే గత యాసంగి కన్నా ఈ సారి 16.50 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గడం విశేషం. ఇక ప్రస్తుత సీజను అంచనా విస్తీర్ణంలో వరి 51.48లక్షల ఎకరాల్లో వేస్తారని అంచనా. యాసంగిలో సాగు చేసే విస్తీర్ణంలో ప్రధానంగా వరికి అత్యంత ప్రాధాన్యత కల్పించింది. అలాగే మొక్కజొన్న 6.45 లక్షల ఎకరాలు, శనగలు 3.04 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.60 లక్షల ఎకరాల్లో వేసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో కేంద్రం 20.10లక్షల టన్నుల ఎరువులు రాష్ట్రానికి కేటాయించింది. ఇందులో 10.40 లక్షల టన్నుల యూరియా, 1.45 లక్షల టన్నుల డిఎపి, 7 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 65 వేల టన్నుల ఎమ్ఓపి, 60 వేల టన్నుల ఎస్ఎస్పి ఎరువులు ఉన్నాయి. గత ఖరీఫ్‌లో యూరియా కొరత, రైతుల కష్టాలు పడిన నేపథ్యంతో రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల టన్నుల యూరియాలో 6 లక్షల టన్నులను అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని సర్కార్ కోరింది. రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల్లో 70 శాతం వరకు ముందస్తుగా తెప్పించుకున్నట్టయితే, ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయవచ్చని భావిస్తోంది. గత నెల నుండి ఇప్పటి వరకూ 1.88 లక్షల టన్నుల యూరియా సరఫరా అయింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేల టన్నుల డిఎపి, 2.09 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ బఫర్ నిల్వలు రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో యూరియా వినియోగం ప్రధానంగా డిసెంబర్ మూడో వారం నుండి ఉంటుంది. కాగా పంటలకు సకాలంలో యూరియా వేస్తే పంట ఏపుగా పెరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. లేదంటే సమస్యలు తప్పవని రైతుల్లో ఆందోళన ఉంది. యూరియా కొరతతో ఒకవైపు దిగుబడి తగ్గడంతోపాటు, పైరుఎర్రబారడం, చీడపీడలు వాటి నివారణ ఖర్చు పెరగనుంది. రెండురాష్ట్రాల్లో ఎకరానికి 23 నుంచి 25 క్వింటాళ్ల ధాన్యం ఉత్పత్తి అవుతున్నది. యూరియా కొరత కారణంగా దిగుబడి 30 శాతం



తగ్గితే దాదాపు ఏడు క్వింటాళ్ల దిగుబడి తగ్గే అవకాశంఉంది. అదే జరిగితే ఒక్కోరైతు ఎకరాకు సగటున రూ. 17వేలవరకు నష్టపోతాడు. ఈఏడాది ఖరీఫ్ సేద్యానికి 9.80లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్రం 9.8 లక్షల యూరియా కేటాయించింది. ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32లక్షల టన్నులు రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. అలాగే ఏప్రిల్ 1.70లక్షల టన్నులు, మే 1.60లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది. దీంతో ఆగస్టువరకు 1.69లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. ఈ నేపథ్యంలో యూరియా కోసం రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. రాత్రి, పగలుబేధం లేకుండా, తిండి తిప్పలు కూడా లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకూ కుటుంబ సభ్యులు యూరియా కోసం లైన్లలో నిలబడి వేచిఉన్నా దొరకని పరిస్థితి ఏర్పడడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పైర్లుపచ్చగా, ఏపుగా పెరిగి అధికదిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం రసాయనాలను వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు గుర్తించారు. తెలంగాణలో ప్రతీఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో ఒక్క యూరియానే 20లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నట్లు అంచనా. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డిఎపి వినియోగం పెరిగింది. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో ఏటా 5 లక్షల టన్నులకు పైగా డిఎపిని వినియోగిస్తున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో రైతులు రబీ తమ పొలాలను సిద్ధం చేసుకుంటుండగా, వ్యవసాయశాఖ అధికారులు వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ రబీ సీజనులో 11.91 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా. ఇందుకు అనుగుణంగా రైతు సేవా కేంద్రాలు, ఏపీసీడ్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యాపారులు కలిసి విత్తనాలు, ఎరువులను సిద్ధం చేశారు. ప్రధానంగా వరి, మినుము, శనగలు, పప్పుధాన్యాల సాగుఎక్కువగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తోంది. జీలుగ, జనుము వంటి విత్తనాలను రైతులకు 50 శాతం రాయితీతో అందిస్తోంది. వరి పండించే రైతులకు ప్రభుత్వం ఎకరానికి మూడు బస్తాల యూరియా అందజేయనుంది. మినుము, ఉద్యాన పంటల సాగు చేసే రైతులకు ఒక్కోబస్తా యూరియా ఇవ్వనున్నారు. అయితే కాంప్లెక్స్ ఎరువుల వినియోగంపై ఎలాంటి పరిమితులు విధించలేదు. రైతుసేవా కేంద్రాల్లో విత్తనాల నాణ్యతను పరీక్షించి మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. చిరుధాన్యాల విత్తనాలను రాయితీపై అందిస్తున్నారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజనుకు రాష్ట్రానికి 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. ఇది అంతకు ముందు సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. గత సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297టన్నులు సరఫరా కాగా, ఈ ఏడాది 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండివచ్చింది. రాష్ట్రానికియూరియా కోత 96 వేల టన్నులకు పైగా ఏర్పడింది. ఆగస్టుకి 1 లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది మాత్రం 49,485 టన్నులు మాత్రమే. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53వేల టన్నులు విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో ఈ రబీ సీజనులో ఎరువులు సకాలంలో ఏ మేరకు అందుబాటులో ఉంటాయనేది రెండు రాష్ట్రాల రైతాంగంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

---

# ‘చండీ’ రగడ!

శిత్ర... పంజాబ్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో అదిగో పులి అంటే ఇదిగో తోక అనేవారు ఎక్కువే ఉంటారు. అక్కడ పులి నిజంగా ఉండొచ్చు.. ఉండకపోవచ్చు కానీ తోకపట్టుకు ఊరేగేవారు మాత్రం తరచుగా కనిపిస్తూనే ఉంటారు. చండీగఢ్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారం రాష్ట్రపతి పరిధిలోకి తేవడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లుగా వార్తలు బయటకు రావడంతో గత వారం రోజులుగా పంజాబ్ అంతా భగ్గుమంటోంది. పంజాబ్, హర్యానాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న చండీగఢ్‌పై హక్కు తమకే ఉన్నదని ఆప్ ప్రభుత్వం వాదన. గతం లో జరిగిన ఒప్పందాల ప్రకారం చూసినా అది సబబే అనిపిస్తుంది. తమ హక్కులను హరించడానికి కేంద్రం యత్నిస్తున్నదనీ, దానిని తాము సహించబోమనీ అంటూ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ యుద్ధాన్ని ప్రకటించారు. కేంద్రం ప్రతిపాదనకు వ్యతిరేకంగా, అనుకూలంగా రెండు వర్గాలు బయల్దేరాయి. పంజాబ్‌లో ఆప్ అధికారంలో ఉండడంతో ఆ పార్టీ అధినేత కేజ్రీవాల్ కూడా వెంటనే రంగంలోకి దిగి తాను పెద్ద ఉద్యమాన్నే నిర్వహిస్తాననీ, అవసరమైతే ఇతర రాష్ట్రాల మద్దతును కూడగడతాననీ ప్రకటించడంతో చండీగఢ్ వివాదం ఉధృత రూపం దాల్చింది. చాలాకాలం నుంచి రాజకీయ ప్రకటనలకు దూరంగా ఉంటున్న కేజ్రీవాల్‌కు చండీగఢ్ వివాదం ఊతమిచ్చినట్లయింది. ఢిల్లీలో అధికారం పోయిన తర్వాత, లిక్కర్ కుంభకోణం లో చిక్కుకొన్నప్పటి నుంచి కేంద్రానికి, బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడడం ఆయన చాలావరకు తగ్గించారు. ఆయనపై నమోదైన కేసులు కావచ్చు, ఆప్‌కు ఆదరణ తగ్గుతూండడం కావచ్చు. మొత్తానికి నిశ్శబ్దంగా ఉంటున్నారు. అయితే చండీగఢ్ వివాదం మొదలు కాగానే దానిని జాతీయ సమస్యగా చేసి దాని నుంచి లబ్ధి పొందాలనుకున్నారు. కానీ కేంద్రమే కొంత వెనక్కి తగ్గినట్లు కనిపించడంతో కేజ్రీవాల్ కూడా మళ్లీ నిశ్శబ్దంగా ఉన్నారు. అయితే జరగ వలసిన నష్టం ఈలోగా జరిగిపోయింది. చండీగఢ్ కేంద్రంగా సెంటిమెంట్ రాజకీయాలు మొదలయ్యాయి. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానాగర్ హవేలీ తరహాలో చండీగఢ్‌ను కూడా రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి తేవడానికి కేంద్రం యోచిస్తున్నట్లుగా ప్రచారంలోకి వచ్చింది. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్రం బిల్లు ప్రవేశపెట్టనున్నదని కూడా ప్రచారమైంది. ఒకవేళ



భగవంత్ మాన్

అటువంటి బిల్లును ప్రవేశపెట్టి, అది పార్ల మెంటు ఆమోదం పొందితే పంజాబ్ గవర్నర్ పర్యవేక్షణలో ఉన్న చండీగఢ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి స్వతంత్ర పాలకుడుగా నియమితుల వుతారు. ఆ బిల్లు వల్ల చండీగఢ్‌పై నియంత్రణ తోపాటు నేరుగా చట్టాలు చేసే అధికారం రాష్ట్రపతికి లభిస్తుంది. ఆ కారణంగా రాష్ట్రపతి కేంద్రానికి అనుగుణమైన నిర్ణయాలు తీసుకొంటారనీ, ఫలితంగా రాష్ట్రానికి నష్టం చేకూరుతుందనీ భావిస్తూ ఆప్ సహా పలు రాజకీయ పార్టీలు వ్యతిరేకించడం ప్రారంభించాయి. ఆప్‌కు కాంగ్రెస్ కూడా వంత పాడింది. చండీగఢ్ కోసంచేసే చట్టాల ప్రక్రియను సరళం చేయడానికే తాము ఆ ప్రతిపాదన చేశామని కేంద్రం వివరణ ఇచ్చినా ఆప్ వ్యతిరేకిస్తూనే ఉంది. రాష్ట్రంలో పలుచోట్ల ర్యాలీలు నిర్వహించింది కూడా. ఆ ప్రతిపాదనపై ముందుకు వెళ్లడం లేదని కేంద్రం కూడా ప్రకటించింది. అయినా అటు ఆప్, ఇటు కాంగ్రెస్ రాష్ట్రంలో ఆందోళనలు జరుపుతూనే ఉన్నాయి. 1966లో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను ఏర్పాటు చేసినప్పుడు చండీగఢ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఉమ్మడి రాజధాని చేశారు. ఇది ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ పాలనలో ఉంది. 1984కు ముందు చండీగఢ్‌కు చీఫ్ సెక్రటరీ స్వతంత్ర హోదాలో అడ్మినిస్ట్రేటర్‌గా ఉండేవారు. అయితే కొన్ని సందర్భాల్లో చండీగఢ్ పై పంజాబ్ ఎలాంటి పెత్తనం చలాయిం చలేక పోవడంతో ఆ ప్రాంతాన్ని రాష్ట్రంలో కలిపేయాలనే డిమాండ్ వచ్చింది. శీతాకాల సమావేశాల్లో కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే తాము దానిని అడ్డుకొంటామని శిరోమణి అకాలీ దళ్ కూడా ప్రకటించింది. చండీగఢ్‌ను 240వ అధికరణం పరిధిలోకి తెస్తే దానిపై సర్వాధికారాలు రాష్ట్రపతి చేతిలోకి వెళ్తాయి. దానివల్ల తాము రాజకీయంగా నష్టపోతామని పార్టీలు భావిస్తున్నాయి. ముఖ్యంగా భగవంత్ మాన్ చేస్తున్న ప్రచారం అలాగే ఉంది. చండీగఢ్‌ను కేంద్రం స్వాధీనం చేసుకొంటోందనీ, అలా జరిగితే పంజాబ్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుందనీ ప్రచారం చేస్తున్నారు. దీనికి ప్రజల్లోని కొన్ని వర్గాల నుండి తగిన స్పందనే లభిస్తోంది. నిజంగా కేంద్రం తమ హక్కులను హరించి వేస్తుందనే భయం కొందరిలో ఎక్కువైంది. దీనితో ఆప్ పిలుపుమేరకు వారు రకరకాల ఆందోళనలు కొనసాగిస్తున్నారు. నిజానికి చండీగఢ్‌లో కొన్ని పాత సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. చండీగఢ్‌ను పూర్తిగా పంజాబ్‌కు ఇచ్చివేసి, అక్కడి కొన్నిప్రాంతాలను హర్యానాకు బదలీ చేసే విధంగా 1986 లోనే రాజీవ్ గాంధీ లోంగోవాల్ ఒప్పందం కుదిరింది. అయితే నేటికీ అది అమలు లోకి రాలేదు. ఆ ఒప్పందం అమలు జరిగి ఉంటే ఇప్పుడీ సమస్యలు వచ్చి ఉండేవి కాదు. ఉద్యోగ నియామకాలు, ఇతర పాలనా విధానాలు పెద్ద సమస్యలే సృష్టిస్తున్నాయి. ఆ ఒప్పందం అమలు జరిగితే ప్రధానంగా ఉద్యోగ నియామకాల సమస్య పెరిగి ఉండేది కాదు. చండీగఢ్ ను 240వ అధికరణం లోకి తేవడానికి బదులుగా గతంలోని లోంగోవాల్ ఒప్పందం ప్రకారం పంజాబ్ లో కలిపివేస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయి. కేంద్రం ఈ దిశగా ఆలోచించడం అవసరం.

---

# చిక్కుతెచ్చిన ‘ఇమ్రాన్’ భద్రత!

దేశం... పాకిస్థాన్

**గన్ని మోహన్**

అంతర్గత సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పొరుగుదేశం పాకిస్థాన్‌లో మరో చిక్కువీడని సమస్య షరీఫ్ సర్కారుకు వచ్చిపడింది. అదే తన ప్రధాన ప్రత్యర్థి పిటీఐ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ మృతి చెందారన్న ప్రచారం. ఈ ప్రచారం నుంచి బయటపడేందుకు పాక్ సర్కారు ఆపసోపాలు పడుతోంది. మిలిటరీచీఫ్ ఆసిమ్ మునీర్‌కు విశేషాధికారాలు సంక్రమించిన తర్వాతనే పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రాణహాని ఉందన్న భయాందోళనలు కుటుంబ సభ్యులు వ్యక్తంచేస్తూనే ఉన్నారు. దీనికితోడు గడచిన వారం రోజులుగా ఎవ్వరినీ జైలు అధికారులు అనుమతించకపోవడంతో ఈభయాలకు మరింత ఊతం లభించినట్లయింది. దీనికితోడు పక్కలో బల్లెంగా ఉన్న బలూచిస్తాన్ విదేశాంగశాఖ తమ అధికారిక సోషల్ మీడియాలోనే పాక్ ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్, నిఘావిభాగం ఐఎస్ఐలు కలిసి ఆయన్ను చంపేసారని వార్తలు వస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఈ వార్తలకు తోడు ఈవారంలోనే ఇమ్రాన్ సోదరీమణులను జైలులో కలిసేందుకు నిరాకరించడం, పిటీఐ పార్టీ సీనియర్ నేతలను కూడా జైలు అధికారులు అనుమతించకపోవడంపై పార్టీలోను, ఇమ్రాన్ అభిమానుల్లోను తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రాజకీయ ఖైదీగా తన తండ్రిని 865 రోజులుగా నిర్బంధించారని, ఇప్పటికీ కేసులపేరుతో విచారణలని చెప్పి జైలుకే పరిమితం చేస్తున్నారని ఇమ్రాన్ కుమారుడు ఖాసింఖాన్ వాపోయారు. అయినా కూడా షరీఫ్ సర్కారుఇప్పటికీ క్లుప్తంగా మాత్రమే జవాబిచ్చి ఊరుకుంది. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ)స్థాపించిన తిరుగులేని మెజార్టీతో ఎన్నికైన మాజీ క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ తదనంతర పరిణామాల్లో పదవిని కోల్పోయారు. 13పార్టీలు కలిసి ఆయనకు మద్దతు ఉపసంహరించి పదవి నుంచి దింపేయడం ఆపైషరీఫ్‌ప్రభుత్వం పగ్గాలు చేపట్టడం, అప్పటినుంచి ఇమ్రాన్‌కు గడ్డురోజులు దాపురించడం జరిగిన సంగతి మనందరికీ తెలిసిందే. షరీఫ్‌ప్రభుత్వం తనపై సుమారు 125కి పైగా కేసులు నమోదు చేసిందని, వీటిలో ఏ ఒక్కటి కూడా ఆధారాలు చూపించలేకపోయిందని చెపుతూ వస్తున్న ఇమ్రాన్ ఖాన్‌కు తోషాఖానా కేసులోను, మరో రెండుకేసుల్లో జైలుశిక్షలు అనుభవించాల్సివచ్చింది. రావల్పిండిలో ఉన్న ఆడియాల జైలు నుంచి తన తండ్రిని తరలించారని భయం కూడా వ్యక్తంచేసిన వారసుడు తన తండ్రి భద్రతపై సర్కారు సమగ్ర స్పష్టత ఇవ్వా లని ఆయన డిమాండ్‌చేసారు. 2023 నుంచి జైలులోనే కొనసాగుతున్న పాక్ మాజీ ప్రధానికి విఐపి సౌకర్యాలు కల్పిస్తున్నామని, అయనకు సకల సౌకర్యాలు అందు



ఇమ్రాన్‌ఖాన్

తున్నాయని జైలు అధికారులు చెపుతున్నారు. రెండువేల కోట్ల రూపాయల అవినీతి కేసులోనే ఇమ్రాన్ జైలుశిక్ష అనుభవిస్తున్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం మూడు వారాలుగా ఇమ్రాన్‌ను కలిసేందుకు ఎవ్వరినీ అనుమతించడంలేదు. కుటుంబ సభ్యులు, న్యాయ సలహాదారులను కూడా తిరస్కరించారు. దీనితో ఇమ్రాన్ అసలు బతికే ఉన్నారా అన్న భయాలు అటు పార్టీకేడర్‌లోను, కుటుంబ సభ్యుల్లోను వ్యక్తం అయింది. వారం రోజులుగా పాక్ సోషల్ మీడియాలో వేరీస్ ఇమ్రాన్‌ఖాన్ అన్న హ్యాష్‌ట్యాగ్ వైరల్‌అవుతోంది. నిజానికి ఆడియాలా జైలులో వారానికి ఒకరోజు మాత్రమే ఖైదీలను సందర్శించేందుకు అనుమతిస్తారు. అయితే ఇమ్రాన్‌ను కలిసేందుకు భారీ సంఖ్యలో పిటిఐ కార్యకర్తలు, నాయకులు జైలు ముందుకు రావడంతో జైలు అధికారులు అనుమతించలేదని, పైగా ఇమ్రాన్ జైలులో తనను కలిసేందుకు వచ్చినవారిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేయాలని, దాడులు చేయాలని ఆందోళనలు కొనసాగించాలని నూరిపోస్తున్నారని అందుకే అనుమతులపైఆంక్షలు ఉన్నాయని జైలు అధికారులు స్పష్టం చేయడాన్ని చూస్తుంటే జైలు జీవితంలో కూడా ఇమ్రాన్‌కు ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులు తప్పడంలేదనిపిస్తోంది. పిటిఐ సీనియర్‌నేత జుల్ఫీ బుఖారీ తాను కొన్నివారాలుగా ఆయన్ను కలవలేదని, ఆయన పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని ప్రకటించడం పైగా ఇమ్రాన్‌కూడా జైలులో తనకేదయినా ప్రాణహాని జరిగితే అందుకు ఆర్మీచీఫ్ ఆసిమ్‌మునీర్‌దే కీలక పాత్ర అవుతుందని, ఇందుకు షరీఫ్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని కూడా స్పష్టం చేయడం వంటివి పిటిఐలో ఆయన భద్రతపట్ల సవాలక్ష అనుమానాలను రేకెత్తించాయి. ఇమ్రాన్ ఆరోగ్యంపై వస్తున్న సోషల్‌మీడియా పోస్టులన్నీ కూడా భారత్, ఆఫ్ఘనిస్తాన్ నుంచే వస్తున్నాయని విదేశీ సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్ ఖాతాల ద్వారానే తమ నాయకుడి భద్రతపై అనుమానాలు పోస్టు చేసారని, దీనిపై సంకీర్ణ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలంటూ పిటిఐ నాయకులు, ఇమ్రాన్ అక్కచెల్లెళ్లు డిమాండ్ చేసినా పాక్ సర్కారు మాత్రం మౌనముద్రలోనే ఉండిపోయింది. ఫోన్ కాల్స్ లేవని, విజిటర్స్‌ను కలుసుకోనీయడం లేదని, తన తండ్రి ఆరోగ్యం పైనా స్పష్ట మైన సమాచారం లేదన్న వారసుడి ఆందోళనకుకూడా పాక్ సర్కారు నోరుమెదప లేదు. అయితే పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత్వం మాత్రంఇమ్రాన్‌ను తరలించడం అవాస్తవమని, ఆయన రాజకీయ సమావేశాలు నిర్వహిస్తున్నారని, ప్రదర్శనలు, అల్లర్లకు సూచనలిస్తున్నారని అటు జైలు పర్యవేక్షకుడు, పాక్ సమాచార మంత్రి అజ్మాబు ఖారి చెప్పడాన్ని చూస్తుంటే పాక్ జైలులో నిర్బంధ ఖైదీగా ఇమ్రాన్‌ను కొనసాగించాలన్న లక్ష్యం కనిపిస్తోంది. క్రికెటర్‌గా ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన ఇమ్రాన్‌కు భద్రత కొరవడిందన్న వార్త మాత్రం ఇప్పుడు ముస్లింలీగ్ దేశాల్లోనే కాకుండా ఇతర ప్రపంచ దేశాల్లోను, అందులోను క్రికెట్ ప్రపంచంలో కలకలంరేకెత్తించే అంశమే. మొత్తంగా చూస్తే ఖైదీపేరిట ఇమ్రాన్‌ను మానసిక క్షోభకు గురిచేసి తీవ్ర అనారోగ్యానికి గురి చేయాలనే ఆర్మీ చీఫ్, పాక్ సర్కారులు కుట్రలు చేస్తున్నాయని కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణలపై ఇపుడు షరీఫ్ జవాబుదారీ

---

# ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రకృతి విపత్తులు

**బైరబోయిన వేంకటేశ్వర్లు**

ఈ భూమ్మీద ఉన్న అన్ని జీవులలో మనిషి జన్మ ప్రత్యేకమైనది. ఏ జీవికి లేనట్టుగా ఒక తరం నిర్మించిన వారధిపై మరో తరం జీవనం సాగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని వందల కోట్ల ప్రజల అవసరాలను తీర్చడానికి మొదటగా బలి అవుతుంది ప్రకృతే అన్నది మనిషి గమనించాలి. పారిశ్రామిక విప్లవం మొదలవక ముందు భూమి మీద వంట చెరుకుని మండించడం తప్ప కర్బన ఉద్గరాలు వెలువడేవి కావు. పారిశ్రామిక విప్లవ ప్రభావంతో యాంత్రీకరణ పెరిగి ఇంధనంగా శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, సహజవాయువు వాడడం మొదలైంది. అప్పటినుండి శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా కర్బన ఉద్గారాల వ్యాప్తి పర్యావరణంలోకి విడుదలై విషతుల్యం చేయడం మొదలు పెట్టాయి. తాజా నివేదికల ప్రకారం 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా 42 బిలియన్ టన్నుల సిఒ2 వాతావరణంలో కలిసింది. అందులో చైనా 32 శాతం ఉద్గారాలను విడుదల చేస్తూ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండగా తరువాతి స్థానాలలో అమెరికా(13శాతం), ఇండియా(8శాతం), యూరప్ దేశాలు(6 శాతం), జపాన్, ఇండోనేషియాలున్నాయి. ఈ ఉద్గారాల వలన భూతాపం పెరిగి వరదలు, కరువు, తుఫానులు, మంచు కరిగి సముద్రమట్టలు పెరగడం వంటి ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. గత పక్షం రోజుల క్రితం ఫంగ్ వాంగ్, కల్మాగి అనే టైఫూన్లు ఫిలిప్పైన్స్ దేశానికి అపార నష్టాన్ని చేసాయి. గత నెలలో కరేబియన్ దీవుల్లో సంభవించిన మెలిస్సా హరికేన్ తీరప్రాంతంలోనీ ఇళ్లను, విద్యుత్ లైన్లను, పంటలను, ఫిషింగ్ బోర్డ్స్, పరిశ్రమలను టూరిజం స్పాట్లను సర్వనాశనం చేసింది. ఈ ప్రకృతి విపత్తు చేసిన నష్టం సుమారుగా ఒక జమైకా దీవిలోనే 7 బిలియన్ డాలర్లుగా, మెలిస్సా హరికేన్ చేసిన నష్టం కరేబియన్ దీవుల జి.డి.పిలో 30శాతంగా ఉందని అంచనా వేశారు. ఈ ఒక్క సంఘటన ప్రకృతి విపత్తులు రాబోయే రోజులలో జీవజాలాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో అర్థంచేసుకోవచ్చు. ఇది ఇలాగే కొనసాగితే భూమి మీద మానవాళి ఉనికికే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ప్రపంచ దేశాలతో అభివృద్ధిలో పోటీపడుతూ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనీ లక్ష్యంగా పెట్టు కొన్న మన దేశం, కర్బన ఉద్గారాల వ్యాప్తి చేసి వాతావరణ మార్పు లకు కారణమవుతున్న దేశాలలో మూడో స్థానంలోఉంది. దేశంలో ఈ కర్బణ ఉద్గారాలు ఇంధన శాఖ(75శాతం), వ్యవసాయ రంగం(14 శాతం), పారిశ్రామిక రంగం (8శాతం) రవాణా, వ్యర్థాల (3శాతం) నుండి వెలువడుతు న్నాయి. దేశంలో వెలువడే ఉద్గరాలలో ఎక్కువ శాతం ఇంధన రంగంనుండే వస్తున్నాయి. జనాభా పరంగా మనదేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. దేశం లోని 140 కోట్ల ప్రజల విద్యుత్ అవసరాలు తీర్చడానికి, విద్యుత్ ఉత్పత్తికి జెనరేటింగ్ స్టేషన్లు ప్రధానంగా బొగ్గుపై ఆధారపడుతున్నాయి. శిలాజ ఇంధనమైన బొగ్గును మండించడం వల్ల కర్బన ఉద్గరాలు వాతావరణంలో కలుస్తున్నాయి. ప్రధానంగా వేగంగా వృద్ధి చెందుతున్న పట్టణీకరణ, చెట్లను నరకడం, రసాయన ఎరువులు వాడడం, పంట వ్యర్థలను కాల్చడం, వాహనాల నుంచి వెలువడే పొగ, అడవుల నరికివేత, భూమిలో కలవని ప్లాస్టిక్ వ్యర్థాలను వాడడంవల్ల పర్యావరణం సమతుల్యత లోపించి వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. గ్రీన్‌హౌస్ గ్యాస్ కారణంగా భూతాపం పెరగడం వల్ల మంచు కరగి సముద్ర మట్టాలు పెరగడం, వరదలు, కరువు, తుఫానులు వంటి ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. కొవిడ్ కాలం నుండి గమనిస్తే ప్రతి సంవత్సరం అతివృష్టితో దేశమంతా వరదలు సంభవిస్తు వస్తున్నాయి. గడిచిన సంవత్సరం 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదైంది. పేద ధనిక అని తేడా లేకుండా విచ్చలవిడిగా చేస్తున్న



కాలుష్యానికి వాతావరణ మార్పులతో ఋతువుల గమనం మారి మొదటగా బలవుతుంది రైతులే అని చెప్పా లి. దేశానికి వెన్నుముక రైతని అంటాము కానీ ఆ రైతు వెన్నుముకను విరుస్తున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు. దేశంలో గత ఐదేళ్లలో ఫని(2020), అంఫాన్ (2021), టౌక్తే(2022), బిపోర్జాయ్(2023), రెమోల్ (2024), మోంత(2025) తుఫానులు సంభవించి అపార ధన, ప్రాణ, పంటనష్టాలను కలిగించాయి. వాతావరణ మార్పులలో నియంత్రణ రాకుంటే 140 కోట్ల ప్రజలకు అన్నం పెడుతున్న వ్యవసాయ రంగం కుంటుపడే అవకాశం ఉంది. అలాగే పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా దేశ రాజధాని ఢీల్లిలో గాలి నాణ్యత క్షీణించి జనజీవనం స్తంభించిన సందర్భాలున్నాయి. వారసత్వమే సంపదగా భావించే భార తీయులు భవిష్యత్ తరాలకు మాత్రం కలుషితమైన పర్యా వరణాన్ని అందిస్తున్నారు. మనషి సృష్టించే సంపద భవి ష్యత్ తరాల జీవన ప్రమాణాలు పెంచేదై ఉండాలి కానీ కనీసం బ్రతకడానికి కావలసిన ప్రాణవాయువును భవిష్యత్ తరాలకు దూరం చేసేలా ఉండకూడదు. పెరుగుతున్న భుతాపాన్ని తగ్గించడానికి, వాతావరణంలో విడుదలయ్యే కర్బన ఉద్గారాల నియంత్రణకు, భూమిని కలుష్యరహితంగా మార్చడానికి ప్రపంచ దేశాలు ఐకమత్యం, దేశాల మధ్య సమన్వయం కోసం దేశాలన్నీ ప్రతి సంవత్సరం కాప్ శిఖరాగ్ర సమావేశాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో క్యోటో ప్రోటోకాల్(1997), ప్యారిస్ ఒప్పందం (2015) అత్యంత ప్రాధా న్యత సంతరించుకున్నా సమావేశాలు. ప్యారిస్ ఒప్పందానికి పదేండ్లు గడిచిన సందర్భంగా అమెజాన్ నదిపరివాహక వర్షారణ్య ముఖ ద్వారం అయినా బ్రెజిల్ దేశంలోని బెలం నగరం లో జరిగిన అంతర్జాతీయ పర్యావరణ శిఖరాగ్ర సదస్సు కాప్-30 ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవనే చెప్పాలి. వాతావరణ మార్పులకు కారణమవుతున్న శిలాజ ఇంధనాల వాడకం తగ్గించడానికిధనిక దేశాలు అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు ఆర్థిక సహాయం చేయాలనే భావనాతోగత ఏడాది వాతావరణ అర్థిక నిధిని ఏర్పాటు చేస్తూ, ధనిక దేశాలన్నీ ఏడాదికి 100బిలియన్ డాలర్లను సమకూర్చే విధంగా నిర్ణయం తీసుకున్నాయి. ప్రస్తుత సమావేశంలో ఆ లక్ష్యాన్ని మూడు రేట్లకు పెంచుతూ 300బిలియన్ డాలర్లు గా నిర్ణయించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా 1.3 ట్రిలియన్ డాలర్లు 2035 వరకు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. పారిశ్రామిక విప్లవానికి ముందు ఉన్నసగటు భూమి ఉష్ణోగ్రతను ఆధారంగా చేసుకొని ప్రస్తుత భూ ఉష్ణో గ్రతను పోల్చి భుతాపన్ని కొలుస్తారు. దీని పరిమితి 2015 ప్యారిస్ ఒప్పందంప్రకారం 1.5దాటకుండా ఉండా లని ప్రపంచ దేశాలునిర్ణయించాయి. దీనినే ఈసమావేశాల లో అన్నిదేశాలు బలపరిచాయి. ప్రస్తుత పరిస్థితుల నుండి తమ ఆశయాల(వాతావరణ మార్పునకు సంబంధించిన) సాధనకు తీసుకున్న జాతీయ నిర్ణీత విధానాల ప్రకటన, ఉష్ణమండల అరణ్యాల పరిరక్షణ, శిలాజ ఇంధనాల వాడకం నుండి దశలవారీగా పరివర్తన, ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గుర్తింపువంటి సూక్ష్మ విషయాలకే ఈ సదస్సు పరిమితమైంది. అతిపెద్ద కర్బన ఉద్గార దేశంగా ఉన్న చైనా ఈ సమావేశాల్లో సంయమనం పాటిస్తే రెండవ స్థానంలో ఉన్నఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రంప్యారిస్ ఒప్పందం నుండి వైదొలుగుతాం అనేప్రకటన చేస్తూవచ్చాడు. ఉక్రెయిన్ రష్యా యుద్ధాలు, గాజాలోపరిస్థితులు, కొన్ని దేశాలు తమ సౌభ్రాతృత్వం దెబ్బతీసేలా ఉంటే అణుదాడులకు సిద్ధమనే ప్రకటనల నేపథ్యంలో కాప్30సదస్సు కొద్దిపాటి విషయాలకే పరిమితమై విప్లవాత్మక నిర్ణయలేవితీసుకోలేదు అనడంలో సందేహంలేదు. ధనిక దేశాలసాయం ఎంతవరకు చేస్తాయనేది ప్రశ్నార్థకమే. అభివృద్ధి చెందిన దేశాలే పర్యావరణాన్ని ఎక్కువ విషతుల్యం చేస్తున్నాయి. ఉన్నవాడి విలాసానికి లేనివాడి జీవితం బలిఅన్నట్టు ధనిక దేశాలు శిలాజ ఇంధనాలను వాడుకుంటూ ఆర్థికంగా బలపడుతుంటే వాటి పర్యవసనాలు మాత్రంపేదదేశాలు అనుభవిస్తున్నాయి. మానవాళి అభివృద్ధిపరంగా సౌకర్యాలపరంగా ఎంత పరిగెత్తిన భావి

30-11Pg5exN.qxd:30-11Pg5exN.qxd 1/1/02 5:56 AM Page 1






దిత్వా తుఫాను ప్రభావంతో శనివారం శ్రీలంకలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధానికి గురైన దృశ్యం



# ఇక గందరగోళం లేదు

## డికెతో 'టిఫిన్' మీటింగ్ తర్వాత సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు, నవంబరు 29:** కర్ణాటక సిఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కెసి వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని, కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెర దించేందుకు ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. బిజెపి, జెడిఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డికె ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికలపై దృష్టి సారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పనిచేస్తానని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని హైకమాండ్ ఏం చెప్పినా దానిని అందరం అనుసరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సిఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని ఇంకొంతకాలం కూడా వేచి ఉండటానికి సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సిఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదేపదే ఖండిస్తున్నా ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్దూ, డికె నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# మా కమాండర్ హత్యకు ప్రతీకారం తప్పదు..

## ఇజ్రాయెల్‌కు హెజ్‌బొల్లా చీఫ్ హెచ్చరిక



**బీరుట్, నవంబరు 29:** తమ దళ కమాండర్‌ను చంపినందుకు ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకునే హక్కు తమకు ఉందని హెజ్బొల్లా గ్రూప్ అధినేత నయీమ్ ఖాసెమ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో మరో యుద్ధం వచ్చే అవకాశం ఉందని ఆయన నొక్కిచెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖాసెమ్ టెలివిజన్‌లో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఆయుధ కేంద్రాలను వదిలిపెట్టాలనే ఇజ్రాయెల్ డిమాండ్‌ను హెజ్బొల్లా ఇప్పటికే చాలాసార్లు తిరస్కరించింది. ఈనెల 23న బీరుట్ శివారుల్లో జరిగిన దాడిలో హెజ్బొల్లా టాప్ కమాండర్ హైదర్ అలీ తబ్తాబాయ్ మరణించారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం తర్వాత హమాస్‌కు మద్దతుగా హెజ్బొల్లా, యెమెన్‌లోని హౌతీలు దాడులు చేసిన విషయం తెలిసిందే. నయీమ్ ఖాసెమ్ మాట్లాడుతూ తమ ప్రతీకార చర్యల సమయాన్ని తామే నిర్ణయిస్తామని చెప్పారు. ఇజ్రాయెల్ విస్తృత వైమానిక దాడులు చేస్తామనే బెదిరింపులకు తాము లొంగబోమనన్న ఆయన కొత్త యుద్ధం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 'యుద్ధాన్ని మీరు ఆశిస్తున్నారా అయితే అది ఎప్పుడైనా సాధ్యమే. అవును, ఈ అవకాశం ఉంది, యుద్ధం రాకపోయే అవకాశం కూడా ఉందని ఖాసెమ్ అన్నారు. ఘర్షణలపై తమ వైఖరి గురించి ఖాసెమ్ స్పష్టంగా చెప్పనప్పటికీ లెబనాన్ తన సైన్యం, ప్రజలపై ఆధారపడి ఇజ్రాయెల్‌ను ఎదుర్కోవడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోప్ లియో రాబోయే లెబనాన్ పర్యటన శాంతిని తీసుకురావడంలో, ఇజ్రాయెల్ దురాక్రమణను ముగించడంలో సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అటు, హెజ్బొల్లా సహా దేశంలోని ఇతర మిలిటెంట్ గ్రూపులను త్వరగా నిరాయుధులను చేయాలని లెబనాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో దేశ దక్షిణ ప్రాంతంలో హెజ్బొల్లా ఆయుధాలను స్వాధీనం చేసుకోవడానికి లెబనాన్ సైన్యం చేస్తున్న ప్రయత్నాలు సరిపోవని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి అవిచాయ్ అడ్రీ వ్యాఖ్యానించారు. ఖాసెమ్ ప్రసంగం ముగిసిన కాసేపటికే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'హెజ్బొల్లా మోసం చేస్తూ, తమ ఆయుధాలను రహస్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తోంది' అని అడ్రీ ఎక్స్‌లో ఆరోపించారు. అయితే, ఇజ్రాయెల్ తన దాడులు, ఆక్రమణలను కొనసాగిస్తున్నంత కాలం ఆయుధాలను వదులుకోవడానికి తాము సిద్ధంగా లేమని హెజ్బొల్లా స్పష్టం చేసింది.

# 62వ యేట ఆస్ట్రేలియా ప్రధాని వివాహం..



**కాన్‌బెర్రా, నవంబరు 29:** ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ తన ప్రేయసి జోడీ హేడెన్‌ను వివాహం చేసుకున్నారు. 62 ఏళ్ల అల్బనీస్, ఆర్థిక సేవల రంగంలో పనిచేస్తున్న జోడీ హేడెన్‌తో ఒక్కటయ్యారు. ఈ పెళ్లితో ఆయన ఒక అరుదైన రికార్డును కూడా సొంతం చేసుకున్నారు. ఆదేశ చరిత్రలో అధికారంలో ఉండగా వివాహం చేసుకున్న మొట్టమొదటి ప్రధానిగా ఆయన నిలిచారు. కాన్‌బెర్రాలోని ప్రధాని అధికారిక నివాసం ది లాడ్జ్ గార్డెన్‌లో కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఈ వివాహ వేడుక నిరాడంబరంగా జరిగింది. పెళ్లి తర్వాత, వధువు చేతిని పట్టుకుని ఉన్న ఒక వీడియోను మ్యారీడ్ అనే ఒకే ఒక్క పదంతో ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మా భవిష్యత్ జీవితాన్ని కలిసి పంచుకోవాలన్న మా ప్రేమను, నిబద్ధతను కుటుంబం, స్నేహితుల ముందు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ జంట ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వేడుకలో అల్బనీస్ పెంపుడు కుక్క టోటో రింగ్ బేరర్‌గా వ్యవహరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2024 వాలెంటైన్స్ డే రోజున అల్బనీస్ ఆమెకు ప్రపోజ్ చేశారు. అల్బనీస్‌కు 2019లో మొదటి భార్యతో విడాకులు కాగా, వారికి నాథన్ అనే కుమారుడు ఉన్నాడు. అయిదేళ్ల క్రితం మెల్‌బోర్న్‌లో జరిగిన ఒక బిజినెస్ డిన్నర్‌లో అల్బనీస్, హేడెన్‌కు పరిచయం ఏర్పడింది. నూతన దంపతులు సోమవారం నుంచి ఐదు రోజుల పాటు ఆస్ట్రేలియాలోనే హనీమూన్‌కు వెళ్లనున్నారు.

# తండ్రితో గొడవపడి పాక్ సరిహద్దు దాటేసిన భారతీయుడు

## మూడునెలలుగా పాక్ అదుపులోనే ఉన్న పంజాబీ యువకుడు



**గువాహతి, నవంబరు 29:** పాకిస్థాన్‌లోని పంజాబ్ పోలీసులు సరిహద్దులు దాటి వచ్చిన ఒక భారతీయుణ్ణి అదుపులోకి తీసుకున్నారు. పొరపాటున అతడు తమ దేశంలోకి ప్రవేశించాడని తెలిపారు. తండ్రితో జరిగిన వివాదం కారణంగా అతడు ఇంటి నుంచి వెళ్లిపోయి, సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన మూడు నెలల క్రితం చోటు చేసుకున్నప్పటికీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాక్ భూభాగంలోకి ప్రవేశించిన భారతీయుడిని అరెస్టు చేసినట్లు పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అసోంకు చెందిన 31 ఏళ్ల బీజే సింగ్ ఆగస్టు 16న పంజాబ్ సరిహద్దును దాటి తమ దేశంలోకి ప్రవేశించాడని అక్కడి అధికారులు వెల్లడించారు. సరిహద్దు ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. బీజే సింగ్ దాదాపు 100 రోజులుగా తమ ఆధీనంలో ఉన్నాడని వారు పేర్కొన్నారు. విచారణ సందర్భంగా అతడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో లాహోర్ నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాసూర్ పోలీస్ స్టేషన్‌కు అతడిని అప్పగించినట్లు అధికారులు తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా తండ్రి బర్షన్ సింగ్‌తో గొడవపడి ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు బాధితుడు విచారణలో వెల్లడించినట్లు సమాచారం. అతడు తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించినందుకు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు: ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ




**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా 46 యేళ్ల మహిళా డాక్టర్ షాహీన్ సయీద్ పేరు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఒక వైద్యురాలు, రెండు విఫలమైన వివాహాలు, కొత్తగా దొరికిన ప్రేమ.. చివరికి ఆమెను ఉగ్రవాదం వైపు ఎలా నడిపించాయో దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం ఢిల్లీ పేలుళ్ల కేసులో నిందితుడిగా ఉన్న మరో డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను షాహీన్ 2023 సెప్టెంబర్‌లో వివాహం చేసుకుంది. ఈ బంధమే ఆమెను ఉగ్రవాద ప్రపంచంలోకి లాగిందని అధికారులు భావిస్తున్నారు. లక్నోలో విద్యావంతుల కుటుంబంలో పుట్టిన షాహీన్, అలహాబాద్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసి ఫార్మకాలజీలో స్పెషలైజేషన్ చేసింది. 2003లో ఆమె నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జాఫర్ హయత్‌ను వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే 2012లో వారు విడిపోయారు. ఆమె చాలా ప్రేమగల వ్యక్తి. తన పిల్లలన్నా, కుటుంబమన్నా ఎంతో ఇష్టం. అలాంటి వ్యక్తి ఇలాంటి పనుల్లో ఉందని నేను అస్సలు ఊహించలేను అని ఆమె మాజీ భర్త హయత్ ఇంటర్వ్యూలో తెలిపారు. విడాకుల తర్వాత ఒంటరితనానికి గురైన షాహీన్, తన ఉద్యోగాన్ని కూడా మానేశారు. ఆ తర్వాత ఘజియాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని రెండో వివాహం చేసుకున్నా అది కూడా ఎక్కువ కాలం నిలవలేదు. ఈ క్రమంలోనే హర్యానాలోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో తన జూనియర్ అయిన కశ్మీరీ డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఆమె జీవితంలోకి ప్రవేశించాడు. వీరి పరిచయం పెళ్లికి దారి తీసింది. ఈ సమయంలోనే జైషే మహ్మద్ మహిళా విభాగం జమాత్ ఉల్ మోమినాత్ సభ్యులు ఆమెను సంప్రదించి, ఉగ్రవాద భావజాలంవైపు మళ్లించినట్లు ఏజెన్సీలు గుర్తించాయి. పాకిస్థాన్‌లో మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలోని ఈ విభాగానికి ఇండియాలో షాహీన్‌ను హెడ్‌గా నియమించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె ప్రమేయంపై కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. నా కుమార్తె ఇలాంటి చర్యలకు పాల్పడిందని నేను నమ్మలేకపోతున్నాను అని ఆమె తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఐఎఎన్ఎస్ పేర్కొంది. ఈ కేసులో షాహీన్, ఆమె భర్త ముజమ్మిల్ షకీల్‌తో పాటు మరో డాక్టర్ అదీల్ అహ్మద్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్లలో 15 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

# కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జైస్వాల్ కన్నుమూత



**కాన్పూర్, నవంబరు 29:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శ్రీప్రకాశ్ జైస్వాల్ (81) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో తుదిశ్వాస విడిచారు. నగరంలోని సివిల్ లైన్స్ ప్రాంతంలో ఉంటున్న ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా విషమించడంతో కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి, ఆ తర్వాత రీజెన్సీ ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. 1944 సెప్టెంబర్ 25న కాన్పూర్‌లో జన్మించిన జైస్వాల్, తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో సొంత నగరంతో విడదీయరాని బంధాన్ని కొనసాగించారు. 1989లో కాన్పూర్ మేయర్‌గా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన ఆయన, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాన్పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై 1999, 2004, 2009 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గెలుపొందారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ2 ప్రభుత్వంలో కీలకమైన బొగ్గు శాఖతో పాటు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. సౌమ్యుడిగా, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా పేరున్న జైస్వాల్‌ను ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ ఓబీసీ నాయకుడుగా గుర్తింపు ఉంది. 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన మృతి పారిశ్రామిక ప్రాంతమైన కాన్పూర్‌లో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయనకు మంచి పేరుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. జైస్వాల్ భౌతికకాయాన్ని శనివారం ఉదయం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచి, మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు.



# భారత్‌తో సైనిక సహకార ఒప్పందం ఆమోదించిన రష్యా పార్లమెంట్

**మాస్కో, నవంబరు 29:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సిద్ధమవుతున్న వేళ మాస్కో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. భారత్‌తో కుదుర్చుకున్న సైనిక సహకార ఒప్పందాన్ని రష్యా పార్లమెంట్‌లో ఆమోదించింది. పుతిన్ పర్యటనకు కొన్ని రోజుల ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో రక్షణ రంగంలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. మాస్కోలో జరిగిన కార్యక్రమంలో రష్యా రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్, ఆ దేశంలో భారత రాయబారి వినయ్ కుమార్‌లు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఇప్పుడు దీనికి చట్టబద్ధత కల్పిస్తూ రష్యా పార్లమెంట్ ఆమోదముద్ర వేయనుంది. దీంతో ఇరు దేశాల మధ్య సైనిక బంధం మరింత బలోపేతం కానుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు వచ్చేనెల 4, 5 తేదీల్లో పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన గౌరవార్థం ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నారు. ఈ భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య మరిన్ని కీలకఒప్పందాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# లక్షలాది ప్రాణాలను కాపాడిన 'మీజిల్స్' టీకా

## ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి



**బెర్న్, నవంబరు 29:** తట్టు (మీజిల్స్)పై పోరాటంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. వ్యాక్సిన్ విస్తృత పంపిణీలో గత 24 యేళ్లలో మీజిల్స్ మరణాల్లో 88 శాతం తగ్గుదల కనిపించిందని తాజా నివేదికలో పేర్కొంది. ఈ టీకా ద్వారా రెండున్నర దశాబ్దాల్లో 59 మిలియన్ చిన్నారుల ప్రాణాలు రక్షించినట్లయ్యిందని తెలిపింది. ప్రజారోగ్య చరిత్రలో అత్యంత విజయవంతమైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిందని డబ్ల్యుహెచ్ఒ తెలిపింది. మీజిల్స్ మరణాల సంఖ్య ఇటీవల భారీగా తగ్గింది. 2000లో 7,77,000 మరణాలు నమోదు కాగా, గతేడాది 95,000 మంది చిన్నారులు చనిపోయారు. ప్రపంచ వ్యాప్తంగా మరణాల సంఖ్య తగ్గుతున్నప్పటికీ కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. 2000లో 3.8 కోట్ల కేసులు నమోదు కాగా 2024లో 1.1 కోట్ల కేసులు నమోదయ్యాయి. కరోనాకు ముందు యేడాదిలో (2019)తో పోలిస్తే గతేడాది ఈ కేసులు 8 లక్షలు అదనంగా రికార్డయ్యాయి. తూర్పు మధ్యధరాప్రాంతంలో అత్యధికంగా 86 శాతం పెరగగా, యురోపియన్ ప్రాంతంలో 47శాతం, ఆగ్నేయాసియాలో 42 శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఆఫ్రికాదేశాల్లోకేసులు (40 శాతం), మరణాలు (50 శాతం) తగ్గడం గమనార్హం. ఇక్కడ విస్తృతంగా వ్యాక్సిన్ పంపిణీ చేయడం వల్లే పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల అనేక ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నప్పటికీ, పోషకాహారం, మెరుగైన వైద్యం అందుబాటులో ఉండడంతో మరణాల సంఖ్య తక్కువగానే ఉంటోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. 'ప్రపంచంలో వేగంగావ్యాపించే వైరస్ మీజిల్స్. ఇది సరిహద్దులను లెక్కచేయదు. ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందిస్తే, వ్యాప్తికి అడ్డుకట్ట వేయడంతోపాటు ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. తద్వారా అన్ని దేశాల నుంచి ఈ వ్యాధిని తరిమికొట్టవచ్చు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డా. టెడ్రోస్ అధనోమ్‌పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్ఒ నిబంధనల ప్రకారం రెండు డోసుల్లో ఈ టీకా తీసుకుంటే వైరస్ వ్యాప్తిని 95 శాతం అడ్డుకోవచ్చు.

# నేషనల్ హెరాల్డ్‌కేసులో తీర్పు వచ్చే 16కు వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 29:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉన్న నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ కోర్టు కీలక నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ ఫిర్యాదును (ఛార్జ్‌షీట్) విచారణకు స్వీకరించాలా వద్దా అనే అంశంపై తన నిర్ణయాన్ని వచ్చేనెల16కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే ఈరోజు తీర్పు వెలువరిస్తారని భావించినప్పటికీ, దానిని వాయిదా వేశారు. గతంలో ఈడీ సమర్పించిన అదనపు ఆధారాలు, పత్రాలను కోర్టు పరిశీలించిన నేపథ్యంలో ఈ నెల 7న తీర్పును రిజర్వ్ చేసింది. లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, నిధుల ప్రవాహం, అద్దె లావాదేవీలను మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని కోర్టు భావిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రచురణకర్త అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను కేవలం రూ. 50 లక్షల నామమాత్రపు చెల్లింపుతో కాంగ్రెస్‌నేతలు అక్రమంగా చేజిక్కించుకున్నారని ఈడీ ఆరోపిస్తోంది. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా ఈ కుట్ర జరిగిందని, అందులో సోనియా, రాహుల్ గాంధీలకు మెజారిటీ వాటాలు ఉన్నాయని ఈడీ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ కేసులో సోనియా, రాహుల్‌తో పాటు కాంగ్రెస్ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దూబే తదితరులను మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద నిందితులుగా చేర్చారు. అయితే, కాంగ్రెస్ నేతలు ఈ ఆరోపణలను కొట్టిపారేశారు. 2012లో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి చేసిన ఫిర్యాదుతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 16న కోర్టు వెలువరించబోయే నిర్ణయంతో ఈకేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

# సంక్షిప్తంగా..

## అల్ ఫలా వర్సిటీలో రూ.18 లక్షలు స్వాధీనం



**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసుకు కేంద్రంగా మారిన అల్ ఫలా యూనివర్సిటీలో ఇటీవల అధికారులు సోదాలు చేశారు. కీలక నిందితురాలైన షాహీన్ షహీద్ ఉన్న గదిలో దాదాపు రూ.18 లక్షల నగదు దొరికినట్లు విశ్వసనీయ వర్గాలను పేర్కొంటూ పలు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ నగదు మొత్తాన్ని వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కార్యకలాపాల కోసం ఉపయోగించేందుకే దాచినట్లు తెలుస్తోందని ఆంగ్ల మీడియా పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎన్ఐఎ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు.

## 90 యేళ్ల వయసులో ఎన్నికల్లో పోటీ!



**తిరువనంతపురం, నవంబరు 29:** కేరళలో వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ప్రధాన రాజకీయపార్టీల మధ్య తీవ్రపోటీ నెలకొంది. ఈ క్రమంలో ఓ 90యేళ్ల వృద్ధుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగడం చర్చనీయాంశంగా మారింది. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన నారాయణ్ నాయర్‌కు 90 యేళ్లు. ఆయన అశమన్నూర్ గ్రామ పంచాయతీ రెండో వార్డు నుంచి ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీకిదిగుతున్నారు. తెల్లచొక్కా, ధోతీ ధరించిన నారాయణ్ వణుకుతున్న స్వరం తోనే ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థులు కార్యకర్తలు, మద్దతు దారులతో ప్రచారాలు నిర్వహిస్తుండగా నారాయణ్ ఒంటరిగా ప్రజల నివాసాలకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ వయసులో ఎన్నికల్లో పోటీకి దిగడంపై ఓ విలేకరి ప్రశ్నించగా ఆయన బదులిస్తూ వయసు దేనికీ అడ్డుకాదన్నారు.

## పోలీసులపై పెట్రోలుపోసి నిప్పంటించిన నిరసనకారులు



**చండీగఢ్, నవంబరు 29:** రోడ్‌వేస్ కార్మికుల ఆందోళనలో నిరసనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. చేతిలోని బాటిల్స్‌లో ఉన్న పెట్రోల్ పోలీసులపై చల్లారు. ఒక పోలీస్ అధికారికి నిప్పంటించడంతో ఆయనకు కాలిన గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ నిరసనకారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో ఈ సంఘటన జరిగింది. స్థానిక కాంట్రాక్ట్ రోడ్‌వేస్ ఉద్యోగులు తమ డిమాండ్ల కోసం నిరసనకు దిగారు. కొందరు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు. వారి చేతుల్లో పెట్రోల్ ఉన్న బాటిల్స్ ఉన్నాయి. నిరసనకారులను అదుపులోకి తీసుకునేందుకు పోలీ సులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఘర్షణ జరిగింది.

## ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. వరుసగా 15వ రోజు కూడా గాలి నాణ్యత 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) శనివారం ఉదయం 7 గంటలకు విడుదల చేసిన డేటా ప్రకారం, ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 338గా రికార్డయింది. ముందు రోజు నమోదయిన నమోదైన 385 ఏక్యూఐతో పోలిస్తే ఇది స్వల్పంగా మెరుగుపడినప్పటికీ, పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. నవంబర్ నెలలో దాదాపు ప్రతీరోజూ గాలి నాణ్యత ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. వాతావరణ పరిస్థితులు కాలుష్య కారకాలు చెదిరిపోవడానికి అనుకూలంగా లేనందున, రానున్న వారంలో కూడా పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని వాతావరణ ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉండగా, కాగా మరోరెండురోజులు పొగమంచు ఉంటుందని, గరిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ తెలిపింది.

## ఇండిగో, ఎయిర్‌ఇండియాలకు సౌర రేడియేషన్ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలు ఇండిగో, ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు తీవ్ర అంతరాయం కలగనుంది. ఈ సంస్థలు వినియోగిస్తున్న ఎయిర్‌బస్ ఎ320 ఫ్యామిలీ విమానాల్లోని ఫ్లైట్ కంట్రోల్ సిస్టమ్‌లో ఒక సాంకేతిక సమస్యను గుర్తించడంతో, దానిని సరిదిద్దేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 200 నుంచి 250 విమానాలను తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. తీవ్రమైన సౌర రేడియేషన్ కారణంగా ఎ320 విమానాల్లోని ముఖ్యమైన ఫ్లైట్ కంట్రోల్ డేటా దెబ్బతినే ప్రమాదం ఉందని విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్ వెల్లడించింది. ఈ సమస్యను పరిష్కరించడానికి సాఫ్ట్‌వేర్ మార్పులు లేదా హార్డ్‌వేర్ అమరిక అవసరమని, దీనివల్ల విమాన సర్వీసులపై ప్రభావం పడుతుందని ఎయిర్‌బస్ ఒక ప్రకటనలో తెలిపింది.

30-11Pg6exHMNWJQE.qxd:30-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1



# ఉలిక్కిపడ్డ నెల్లూరు - గంజాయి అమ్మకాలను అడ్డుకున్నందుకు హత్య

## - పట్టుకోబోయిన పోలీసుల పై దాడి - గంజాయి మాఫియా కిరాతకం

**నెల్లూరు క్రైం, నవంబర్ 29, ప్రభాతవార్త:** గత రెండు మూడు నెలలుగా ప్రశాంతంగా ఉన్న నెల్లూరు నగరంలో శుక్రవారం సాయంత్రం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు సమీపంలో జరిగిన హత్య, తదనంతరం నిందితులను పట్టుకు పోయిన పోలీసులపై గంజాయి బ్యాచ్ కత్తితో దాడి, నిందితుల్లో ముఖ్యుడైన వ్యక్తిపై పోలీసుల కాల్పులు.. వెరసి నెల్లూరు నగరం ఒక్కసారిగా ఉలికిపాటుకి గురైంది. జిల్లా ఎస్పీగా అజిత వేజెండ్ల బాధ్యతలు స్వీకరించాక గతంతో పోలిస్తే నెల్లూరులో ప్రశాంత వాతావరణం కనిపించింది. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న పటిష్టమైన చర్యల వలన రౌడీయిజం కాస్త తగ్గిందనే చెప్పాలి. అయితే పట్టబగలు శుక్రవారం జరిగిన పెంచల హత్య పోలీసుల పనితీరును మరోసారి ప్రశ్నించేలా చేసింది. నెల్లూరు గ్రామీణ పరిధిలోని హౌసింగ్ బోర్డు ఆర్డిటి కాలనీలో నివాసముండే కె. పెంచలయ్య అనే వ్యక్తిని గంజాయి బ్యాచ్ కిరాతకంగా హత్య చేసింది. తమ కాలనీలో ఎటువంటి డ్రగ్స్ అమ్మకాలు జరగకుండా పెంచలయ్య అడ్డుకుంటూ పోలీసులకు సమాచారం ఇస్తున్నాడని కారణంతో అక్కడ గంజాయి అమ్మకాలు సాగించే ఓ మహిళ, ఓ రాజకీయ నేత ప్లాన్ ప్రకారం తమ అనుచరులైన గంజాయి బ్యాచ్ చేత ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలోనే నిందితులు మూతబడిన కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో తలదాచుకున్నారని సమాచారం రావడంతో రూరల్ జి వేణు నేతృత్వంలో సిబ్బంది వారిని పట్టుకునేందుకు అక్కడికి వెళ్లారు. అక్కడ ఆదినారాయణ అనే హెడ్ కానిస్టేబుల్ పై హత్య కేసులో ప్రధాన నిందితుడైన జేమ్స్ కత్తితో దాడి చేశాడు. వెంటనే కానిస్టేబుల్ కేకలతో అప్రమత్తమైన సీఐ ఆత్మరక్షణ కోసం తొలుత గాల్లోకి కాల్పులు జరిపారు. అయినప్పటికీ జేమ్స్ లో మార్పు కనిపించక పోవటంతో కాల్పులు జరపాల్సి వచ్చిందని రూరల్ డిఎస్పీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, నిందితుడు జేమ్స్ లను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదినారా యణను పోలీసు ఉన్నతాధికారులు పరామర్శించారు.

# కలువాయి ప్రజల కడుపుకోతకు గురికావద్దు

## తిరుపతిలో కలువాయిని కలపవద్దు - నెల్లూరులోనే ఉంచాలంటు ఆందోళన

## - వేలాది మందితో భారీర్యాలీ

**కలువాయి (నెల్లూరు) నవంబర్ 29 ప్రభాతవార్త** కలువాయిని తిరుపతిలో కలిపి మా బిడ్డల గోష్టకు గురికావద్దంటు మండలకేంద్రమైన కలువాయిలో వేలాది మంది ఆందోళనకు దిగారు. కలువాయి తిరుపతికి 140 కిలోమీటర్లు, అదే నెల్లూరు 69 కిలో మీటర్లు, మేమంతా సోమశిల డ్యామ్‌కింద వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగించే ప్రజలం. అసలు మాకు తిరుపతికి సంబంధం ఏమిటని వారు తీవ్రంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వం గూడూరుడివిజన్ తిరుపతిలో కలిపి దిద్దుకోలేని తప్పు చేసింది . అప్పట్లో ప్రతపక్షంలో ఉన్న టిడిపి మా ప్రభుత్వం రాగానే గూడూరును నెల్లూరులో కలుపుతామని మాట ఇచ్చిన చంద్రబాబునాయుడు ఆమాటను మరచిపోయారా అని ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా వద్ద.... నెల్లూరు జిల్లానే ముద్దు అంటు కలువాయిలో అన్ని వర్గాల ప్రజలు నిరసన ర్యాలీలతో హోరెత్తించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని గూడూరు డివిజన్‌లోకి మారుస్తు ప్రభుత్వం నుండి వెలువడిని గెజిట్ వలన మండలంలోని ప్రజలు తీవ్ర ఆందోళన వెళ్ళ బుచ్చారు. ఈక్రమంలో కలువాయి యువత పిలుపు మేరకు శనివారం కలువాయమ్మ దేవస్ధానం నుండి తహసిల్దారు కార్యాలయం వరకు వేలాది మంది పాల్గొని ర్యాలీని నిర్వహించి తహసిల్దారు కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ముందుగా బస్టాండ్ కూడలి నందు మానవ హారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. తిరుపతి వద్దు కలువాయి సేవ్ అనే నినాదంతో గ్రామం మారు మ్రోగింది. ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ప్రజలు మాట్లాడుతు ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని వదలి 75 కిలోమీటర్లు దూరంలో ఉన్న గూడూరు డివిజన్‌కు రెవిన్యూ డివిజన్‌కు మార్చడం ఎంత వరకు సమంజసమని వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు డివిజన్ తిరుపతి జిల్లా అవడం వల్ల రెవిన్యూ డివిజన్‌లో పనులు నిమిత్తం పేద,మధ్య తరగతి వారు తిరుపతి జిల్లాకు 140కిలో మీటర్లు దూరం వెళ్లాలంటే ప్రయాణం ,పరిస్దితుల నిమిత్తం పడే కష్టాలు వర్ణతాతీంగా ఉంటుందని వారు వెళ్ళ బుచ్చారు. అదే విధంగా 69 కిలోమీటర్లు దూరంలో ఉన్న నెల్లూరు అయితే అన్ని విధలా మండల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. రాబోయే రోజులలో అవసరం నిమిత్తం జిల్లా హెడ్‌క్వాటర్ తిరుపతికి వెళ్ళాలంటే ఒక్కరోజు పడుతుందని,అదే నెల్లూరుకి అయితే విద్యాపరంగా,హాస్పటల్స్ పరంగా వ్యాపార పరంగా ప్రయాణ పరంగా ఉండే సౌకర్యాన్ని గుర్తు చేశారు.ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ,పలు కార్యాలయాలకు వెళ్ళి సమస్యలు తెలపాలంటే 140 కిలోమీటర్లు వెళ్ళాల్సిన దుస్దితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు తో ఎంతో అనుబంధం ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి కలపడం సరికాదని

కలువాయి మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేస్తామని అన్నారు.




# ఎఎంఆర్‌పై దాడి.. చెక్ పోస్టు బాక్సుల ధ్వంసం - సిబ్బందిపై దాడులు

**అద్దంకి(బల్లికురవ), నవంబర్ 29, ప్రభాతవార్త** ప్రభుత్వం నుండి సీజనరేజ్ వసూళ్ల హక్కులను సొంతం చేసుకుని నిర్దేశిత ప్రాంతాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సీనరేజ్ వసూళ్ల చేస్తున్న ఏఎంఆర్ చెకు పోస్టులు, సిబ్బందిపై శనివారం గ్రానైట్ ఫాక్యక్టరీ అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య ఆధ్వర్యంలో అక్రమ దందాలు ఎత్తివేయాలంటూ ర్యాలీ నిర్వహిస్తూ దాడులకు పాల్పడ్డారు. ప్రభుత్వం నుండి హక్కులు పొందిన, ఏఎంఆర్ సీనరీ వసూళ్ల అక్రమదందా ఎలా అవుతుంది అంటూ ప్రశ్నిస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, పరోక్షంగా హెచ్చరికలు చేశామని సంబరపడుతున్నారు. వేమవరం నాలుగు రోడ్ల కూడలిలోని రెండు చెక్ పోస్ట్ బాక్సులను, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. ఏఎంఆర్ ప్రతినిధి అంజయ్యపై పరుష పదజాలం వాడుతూ దూషిస్తూ దాడి చేశారు. చెక్ పోస్టుల ఏర్పాటు సమయంలోను గుర్తు తెలియని వ్యక్తులు బాక్సులను పలు ప్రాంతాలలో ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో గ్రానైట్, కంకర, ఇసుక, గ్రావెల్ క్వారీల నుండి సీనరీ వసూళ్ల చేసే హక్కులను ఏఎంఆర్ సంస్థ సొంతం చేసుకుంది. ఇందుకుగాను రెండేళ్ల కాలపరిమితిలో రూ.1128 కోట్ల రూపాయలను ప్రభుత్వానికి ఈ సంస్థ చెల్లించనుంది. ఇందులో భాగంగానే బల్లికురవ, అద్దంకి, మార్టూరు ప్రాంతాలలో 54 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసే సమయంలో గత మాసంలో బల్లికురవ, ధర్మవరం, మార్టూరు, రాజుపాలెం తదితర ప్రాంతాలలో బాక్సులను ధ్వంసం చేశారు. చెక్‌పోస్టుల ఏర్పాటు ద్వారా గ్రానైట్, కంకర, ఇసుక అక్రమంగా తరలించే వ్యాపారులకు తమ ఆటలు సాగవని అర్ధం కావడంతో, ఏకంగా సొంత పార్టీ నేతలే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. శనివారం ఒక వైపు పోలీసు పర్యవేక్షణ కొనసాగుతూ ఉండగానే ఏఎంఆర్ సిబ్బందిపై దాడులు కొనసాగాయి. తమపై దాడి వ్యవహారాన్ని, ఏఎంఆర్ ప్రతినిధులు బల్లికురవ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



# తిరుమలకొండకు పాత డీజిల్ ,పెట్రోల్ వాహనాలు బ్యాన్?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆధ్యాత్మిక నగరం...యాత్రాస్థలం తిరుపతిలో రోజురోజుకూ పెరిగినకాలుష్యశాతాన్ని నియంత్రించడంలో భాగంగా పుణ్యక్షేత్రం తిరుమలకు పాత డీజిల్, పెట్రోల్‌తోనడిచే వాహనాలకు త్వరలోనే చరమగీతం పాడాలనే కార్యాచరణ టిటిడి రూపొందిస్తోంది. ఇందుకోసం యాత్రికులు కూడా వీలైనంత వరకు విద్యుత్ వాహనాలను వినియోగించుకునే దిశగా టిటిడి అవగాహన కల్పించనుంది. తిరుపతినుండి తిరుమలకు ఘాట్‌లో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరిగిపోతోంది. పర్యావరణం కూడా కలుషితమవుతోందని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలకొండపై వాయు, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వాహనాలవినియోగంపై టిటిడి అధికారులు ఇప్పటికే దృష్టిపెట్టారు.

# పంచాయతీలో వృద్ధుడిపై జగ్గయ్య పేట పోలీసుల వేధింపులు

## వారి కళ్లెదుటనే అపార్ట్‌మెంట్ నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఓ వృద్ధుడు సివిల్ పంచాయతీలో పోలీసుల జోక్యం చేసుకుని అత్యంత అసభ్య అశ్లీల పదాలతో దూషించారు.దాంతో తీవ్రంగా మనస్తాపం చేందిన ఆ వృదుడ్డు వారి ఎదుటనే అపార్ట్‌మెంట్‌నుంచి దూకి దుర్మర్ణం పాలయ్యారు. పోలీసుల వేధింపులు తాళలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యాకు పాల్పడిన ఈ సంఘటన పట్ల దళిత.బహుజన సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి.ఆత్మహత్య చేసుకున్న వృద్దుడు దున్నా వెంకటేశ్వరరావు కుమారుడు చలనచిత్ర రంగంలో పనిచేస్తున్నట్లు సమాచారం.అతనితో కొందరికి లావాదేవిలు ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో వెంకటేశ్వరరావు కుమారునితో ఆర్ధిక పేచీలు ఉన్న వ్యక్తి జగ్గయ్యపేటలో రాజకీయ పలుకుబడిని వినియోగించి అతన్ని పోలీసు స్టేషన్ పిలిపించారు. సివిల్ సెటిల్ మెంట్ లో తలదూర్చారు.తీవ్రంగా బెదిరించారు.దాంతో అతను మనస్తాపానికి గురయి తండ్రికి విషయం చెప్పాడు.ఈ విషయంపై దున్నా వెంకటేశ్వరరావు పోలీసులను సంప్రదించాడు.సివిల్ పంచాయతీలో వారి జోక్యాన్ని ప్రశ్నించారు.ఈ క్రమంలో అతన్ని నీ అంతు చూస్తామంటూ పోలీసులు బెదిరించంతో పాటు నందిగామలో వృద్ధుడి ఇంటికి వెళ్ళి జగ్గయ్యపేట పీఎస్ కు చెందిన భాను అనే కానిస్టేబుల్ బెదిరింపులకు పాల్పడ్డారు.అంతేకాకుండా తీవ్ర దూషణలు చేసారు. కానిస్టేబుల్ బెదిరింపులతో భయాందోలనకు గురైన వృద్ధుడు వేగంగా పరుగులు తీస్తూ . ఇంటి పై నుండి దూకాడు. తీవ్రగాయాలతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి అతన్ని కుటుంబ సభ్యులు తరలించారు. చికిత్స పొందుతూ వెంకట రావు మృతి పోలీసుల తీరుపై కుటుంబ సభ్యులఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరిగిన కానిస్టేబులు డబ్బులు ఏగవేసి.ఆత్మహత్య చేసుకుంటే అతనిపైనే కేసు నమోదు చేస్తారని.తనకు ఏమీ కాదని తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాడని సమాచారం!

# దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షల విరమణకు ఏర్పాట్లు :ఇఒ వికె శీనా నాయక్

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే భవానీ దీక్ష విరమణ మహోత్సవాలను పకడ్బంధీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. ఏర్పాట్లపై ఇఒ తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రధాన నిర్ణయాలను, ఏర్పాట్లను వివరిస్తూ దీక్ష విరమణలు జరిగే ఐదు రోజుల్లో 7లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అగ్నిప్రతిష్ఠాపన, శతచండీయాగం, గిరి ప్రదక్షణలు తదితర క్రతువులు, 3 హోమగుండాల ఏర్పాటు చేసి ప్రధాన క్రతువులు నిర్వహిస్తామనా న్నరు. ప్రత్యేక క్యూలయిన్లు, వెయిటింగ్ హాల్స్, పార్కింగ్, ప్రసాదం, అన్నదానం పంపిణీలకు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల భద్రతకు 3వేల మంది పోలీసులతో పటిష్ట ఏర్పాట్లుంటాయన్నారు. ఈ ఐదు రోజులపాటు ఆర్జిత సేవలన్నీ రద్దు చేశామన్నారు. డిసెంబర్4న కలశజ్యోతి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. 30 లక్షల ప్రసాదాలు సిద్దం చేస్తామన్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్లలో కలిపి 19 ప్రసాదం విక్రయ కేంద్రాలుంటాయన్నారు. కేశఖండన కోసం 950 మంది క్షురకులను నియమించామని దీబీఘాట్ అదనంగా ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురుభవానీలు/ భవానీలకు ప్రత్యేక నమోదు చేస్తామన్నారు. విధుల్లో వుండే సిబ్బందికి, ఇతర శాఖల వారికి ఐడికార్డులు జారీ చేస్తామన్నారు. 9 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గంలో మార్గదర్శన బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. దీక్షలు ప్రారంభానికి ముందుగానే అన్నదానం మెను బోర్డు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ పనులన్నీ వారం ముందుగా పూర్తి చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్ధం భవానీ దీక్ష 2025 యాప్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు.





# సిఎం సభకు నల్లమాడు ప్రజావేదిక సిద్ధం

**పర్యటన ఏర్పాట్లు ఆదివారం సాయంత్రానికి పూర్తి - గోపీనాథ పట్నంలో పెన్షన్లు పంపిణీ**

**ఏలూరుప్రభాతవార్త** ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను శనివారం సాయత్రం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, సంబంధిత అధికారులుతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేడరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలను, తదితర ప్రాంతాలను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిసెంబరు 01వ తేదీన (సోమవారం) ఉంగుటూరు మండలం పర్యటన ఖరారు అయిన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లును ఆదివారం సాయంత్రానికి పూర్తిచేస్తామని అన్నారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేడర్ సమావేశ సభాస్థలి, గోపినాథ పట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల పంపిణీ మరియు లబ్ధిదారులు గృహాలు, తదితర ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. ఏక్కడ ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల అధికారులు కేటాయించిన పనులు పూర్తి చెయ్యుటలో నిమగ్నమై ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదివారం సాయంత్రానికి పూర్తి చెయ్యాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అసాధారణ భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ గృహాలు, ప్రజావేదిక, తదితర ప్రాంతాలు, ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి జల్లెడ పట్టామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లును కట్టుదిట్టం చేశామని అన్నారు. పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతరం భద్రతా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఏఎస్పీలు నక్కా పూర్ణచంద్రరావు, ఆర్.సుస్మిత, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీ లు, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారుముఖ్యమంత్రి నారా చంద్రబాబుని ాయుడు డిసెంబర్, 1వ తేదీన ఏలూరు జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్, 1 వ తేదీ ఉదయం 10 . 30 ని.లకు తాడేపల్లి మండలం ఉండవల్లి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి, 10. 55 ని.లకు ఉంగుటూరు మండలం గొల్లగూడెం చేరుకొని, ప్రజాప్రనిధులు, అధికారులను కలుసుతారు. 11. 10 ని.లకు గొల్లగూడెం నుండి బయలుదేరి ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం చేరుకొని,

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసి, ఆయా కుటుంబాలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసు కుంటారు. 11. 40 ని.లకు గోపీనాథపట్నం నుండి బయలుదేరి, నల్లమాడ చెరుకుని ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

# నిద్రిస్తున్న యువకుడి దారుణ హత్య

## పాత కక్షల నేపథ్యంలో ఘాతుకం - తణుకు మండలం పైడిపర్రులో దారుణం - పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

**తణుకు, ప్రభాత వార్త:** ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ చివరికి హత్యకు దారి తీసింది. పాత కక్షలు నేపథ్యంలో జరిగిన ఈ ఘాతుకంలో తణుకు మండలం పైడిపర్రు డ్రైవర్స్ కాలనీకు చెందిన శిరాళం ప్రభాకర్ (28) మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. తణుకు రూరల్ పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం... తణుకు మండలం పైడిపర్రు డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న శిరాళం ప్రభాకర్, కందుల శ్రీను స్నేహితులు కాగా వీరిద్దరు ఇరుగుపొరుగు ఇంట్లో నివాసం ఉంటున్నారు. ప్రభాకర్ డ్రైవర్‌గా పని చేస్తుండగా శ్రీను ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. శ్రీను సమీప బంధువువైన మహిళతో ప్రభాకర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని భావించి ఇటీవల అతన్ని హెచ్చరించాడు. ఈ క్రమంలో మూడ్రోజుల క్రితం శ్రీను తలపై ప్రభాకర్ బలంగా కొట్టడంతో గాయమైంది. దీన్ని అవమానంగా భావించిన కందుల శ్రీను తన స్నేహితుడైన పైడిపర్రుకు చెందిన కాపకాయల గణేష్‌తో కలిసి ప్రభాకర్‌పై దాడి చేయాలని ప్రణాళిక చేశారు. దీంతో శుక్రవారం రాత్రి వీరిద్దరూ మద్యం తాగి శుక్రవారం అర్థరాత్రి దాటాక ఇంట్లో నిద్రిస్తున్న శిరాళం ప్రభాకర్‌పై దాడికి పాల్పడ్డారు. తనతో తెచ్చుకున్న చాకుతో ప్రభాకర్‌పై విచక్షణా రహితంగా దాడి చేశారు. కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో శ్రీను అక్కడి నుంచి పారిపోయాడు.

గణేష్‌ను స్థానికులు పట్టుకున్నారు. తీవ్రంగా గాయపడిన ప్రభాకర్‌ను చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న తణుకు రూరల్ సీఐ బి.కృష్ణకుమార్, ఎస్సై కె.చంద్రశేఖర్‌లు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. విజయవాడ నుంచి ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. మృతుడి తల్లి శిరాళం చిన్నారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

# నెప్పల్లి వద్ద రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర సమీపంలో కంకిపాడు మండలంలోని నెప్పల్లి వద్ద శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కొమటిగుంటలాకు కు చెందిన సందోలు నరశింహులు, ఉయ్యూరు కు చెందిన పచ్చిగళ్ళ దానియేలు కలిసి బైక్ పై కంకిపాడు వైపుకు వస్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే ఇద్దరు యువకులు మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని సీఐ మురళీ కృష్ణ, ఎస్ఐ సందీప్, అదనపు ఎస్ఐ తాతా చార్యులు పరిశీలించారు. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంధ్ర, కర్ణాటకలను కలిపేలా తుంగభద్ర పై వంతెన, బ్యారేజి నిర్మించేందుకు సహకరించండి

## - మంత్రి నిమ్మలతో కర్ణాటక మంత్రి బోసురాజు భేటీ

**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్,కర్ణాటకలను కలిపేలా తుంగభద్ర పై వంతెన,బ్యారేజి నిర్మించేందుకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కర్ణాటక కోరింది. ఈ మేరకు తుంగభద్రపై వంతెన,బ్యారేజి నిర్మాణం విషయమై బోసురాజు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.ఈ క్రమంలో ఆయన విజయవాడకు వచ్చి తనను కలిసినట్లు జలవనరుల శాఖ మం త్రి నిమ్మల రామానాయుడి తెలిపారు. ఆ రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ మంత్రి ఎస్ఎస్ బోసురాజు విజయవాడలో నిన్నజలవనరుల శాఖ మం త్రి నిమ్మల రామానాయుడితో భేటీ అయ్యామన్నారు. దీనిపై విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపైనే అమరావతికి వచ్చారు. కర్ణాటక లోని రాయచూర్ జిల్లా మాని ్వ తాలూకా చిక్కలపర్వి గ్రామం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం కుంబళనూరు వద్ద కలిసేలా ఈ కొత్త బ్యారేజి,వంతెన నిర్మిస్తామని, అనుమతించాలని ఆయన కోరారు. ఇక్కడ నీటి నిల్వ కూడా 0.35 టీఎంసీలు మాత్రమేనని,దాని వల్ల ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు ఎలాంటి అంతరాయం కల్గదని,రెండు రాష్ట్రాల మధ్య రవాణా మెరుగుపడుతుందని బోసురాజు వివరించారు. దీని నిర్మాణ వ్యయాన్ని తామే భరిస్తామని, అవసరమైతే ఆ బ్యారేజి నిర్వహణ కూడా ఆంధ్రప్రదేశ్‌కు అప్పగిస్తామని చెప్పారు. ఈ విషయంపై తాము ఇంకా అధ్యయనం చేయాల్సి ఉందని మంత్రి నిమ మ్మల రామానాయుడు పేర్కొన్నారు. కర్ణాటక ప్రతిపాదనను పరిశీలించి,వివరాలివ్వాలని అక్కడే జలవరనుల శాఖ అధికారులకు సూచించారు. అధికారుల అధ్యయనం తర్వాత స్థానిక ప్రజాప్రతినిథులు,అధికారులతో మాట్లాడి తదుపరి అభిప్రాయం తెలియచేస్తామని మంత్రి రామానాయుడు బోసురాజుకు చెప్పారు.



# ఎమ్మిగనూరు రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం

## - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందివ్వాలని అధికారులకు ఆదేశం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాత ్వార్తప్రతినిధి** :కర్నూలు జిల్లా,ఎమ్మిగ నూరు మండలం కోటేకల్ రెండు కార్లు ఢీకొని జరిగిన ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారరం వ్యక్తం చేశారు. హృదయ విదారక ఘటనపై స్పందించిన సిఎం చంద్రబాబు మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసరమైన వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు,జిల్లా ఎస్పీ,రేంజి ఐజీలు హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్ళారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటక లోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు అధికారులు సిఎంకు తెలియచేశారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు),నవంబరు29ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో ళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



### మన్యంలో మహిళపై అనుచితంగా ప్రవర్తించిన కేసులో గిరిజనశాఖ మంత్రి కుమారుడిని విచారించాలి : ఐద్వా

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్వతీపురం మన్యంలో ఒంటరి మహిళపై గిరిజనశాఖ మంత్రి పిఎ అనుచితంగా వ్యవహరించడం, దాడి చేయడం, లైంగికంగా వేధించడంపై ఆమె ఫిర్యాదు చేశారని, దీనిలో మంత్రి కుమారుడు పృథ్వీని కూడా విచారించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీదేవి, వి సావిత్రి, అఖిల భారత నాయకులు డి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి పిఎపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌పి ప్రకటించారని, దీనిలో పృథ్వీని విచారించాలని కోరారు. పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి సంబంధించిన మంత్రి, పార్టీ నాయకులు పలుకుబడి కలిగిన నిందితులు ఈ కేసును ప్రభావితం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. బాధిత మహిళతో చేసిన వాట్సాప్ చాటింగ్‌లో ఆమెను లంగదీసుకోవడానికి ప్రయత్నించినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ఒత్తిడి చేసి బెదిరించి కేసును రాజీపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల బాధిత మహిళపై అనుచిత ఒత్తిడి రాకుండా రక్షణ కల్పించాలని, ప్రధాన నిందితుడిగా ఉన్న పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సినీనటుడు శుభలేఖ సుధాకర్ భేటీ

## ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రముఖ సినీనటుడు శుభలేఖ సుధాకర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వచ్చే నెల 15న రవీంద్రభారతి ఆవరణలో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. రవీంద్రభారతి ఆవ ష్కరణలో విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు ఎస్పీ బాలు కుటుంబం తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసిద్ధ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ తదితర భాషల్లో సుమారు 40 వేలకుపైగా పాటలు పాడి శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అంతేకాకుండా పలు తెలుగు, తమిళ చిత్రాల్లో నటించి మెప్పించారు. సినిమాల్లోనే కాకుండా టీవీరంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది వంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీగాయకులను వెలుగులోకి తెచ్చారు. ఆయన 2020 సెప్టెంబరు 25న కన్నుమూశారు.

# నిబంధనలు పాటించని స్లీపర్‌కోచ్ బస్సులను పక్కన పెట్టండి

## రాష్ట్రాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేకచోట్ల స్లీపర్ కోచ్ బస్సులు ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రైవేటు బ స్సుల్లో భద్రతపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) అన్ని రాష్ట్రాలకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధం గా వున్న స్లీపర్ కోచ్ బస్సులను పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి శనివారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో వెంటనే చర్యలు చేబట్టాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశించింది. దూర ప్రాంతాలకు వెళ్లే అనేక మంది కొన్నేళ్లుగా రాత్రి వేళల్లో నిద్రపోయేందుకు వీలుగా స్లీపర్ బస్సుల్లో ప్రయాణిస్తుండడం తెలిసిందే. అయితే వీటిలో చాలా వరకు బస్సులు నిబంధనలకు విరుద్ధంగా వుండడం, కాంట్రాక్ట్ క్యారేజి బస్సులుగా అనుమతులు పొంది స్లీపర్ కోచ్‌లుగా మారుతుం డడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నపుడు మృతుల సంఖ్య భారీగా వుంటోంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళుతున్న వారు రాత్రి వేళల్లో గాఢ నిద్రలో వున్న సమయంలో ప్ర మాదాలు జరుగుతున్న వేళ తప్పించుకునేందుకు వీలులేకుండా మృత్యువాత పడుతున్నారు. దేశ వ్యాప్తంగా స్లీపర్ కోచ్ బస్సులు అనేకం ప్రమాదాలకు గురై పదుల సంఖ్యలో ప్రయాణీకులు దుర్మరణం చెందారు. గత అక్టోబర్ 24వ తేదీన కర్నూలు జిల్లాలో జరి గిన ఇలాంటి ప్రమాదంలో 19 మంది మరణించడం సంచలనం రేపింది. స్లీపర్ కోచ్ బస్సుల్లో ప్రమాదాలు జరగడానికి గల కారణాలపై నిపుణులు అనేకసార్లు నివేదికలు ఇచ్చారు. చాలా వరకు బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించక పోవడం, తనిఖీలు చేబట్టక పోవడం, అత్యవసర ద్వారాలను మూసి వేసి, వాటి దగ్గర సీట్లను ఏర్పాటు చేయడం వల్ల అగ్ని ప్రమాదం సంభవిస్తే మృతుల సంఖ్య భారీగా వుంటుందని నిపుణులు వెల్లడించిన అ ంశాలలో మొదటిది. దీంతో పాటు అగ్ని ప్రమాదాలను నియంత్రించే పరికరాలు చాలా బస్సుల్లో లేకపోవడం, ఇష్టానుసారం బస్సులను మార్పులు చేర్పులు చేస్తుండడం వంటివి అనేకం వున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో స్లీపర్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకుల్లో భయా ందోళన నెలకొంది. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలపై కొన్ని రోజులుగా రవాణా, పోలీసు విభాగాలు కఠిన చర్యలు తీసుకోసాగాయి. ఇదే విషయమై అందిన ఫిర్యాదులపై జాతీయ మానవ హక్కుల సంఘం విచారించి అన్ని రాష్ట్రాలకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.

### స్లీపర్ బస్సుల్లో ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయంటే..?

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తిరుగుతున్న బస్సుల్లో 50 శాతం పైగా స్లీపర్ ఏసీ బస్సులే వున్నాయి. వీటి లోపలి భాగం అంతా ఇరుకుగా వుంటోం ది. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు బస్సులో వున్న ప్రయాణీకులు బయటకు వచ్చే అవకాశం తక్కువగా వుంటోంది. ప్రతీ బస్సులో కచ్చితంగా అగ్ని ప్రమాదాలను నివారించే రక్షణ వ్యవస్థ వుండాలి. ఇప్పుడు నడుస్తున్న బస్సుల్లో మెజారిటి వాటిలో ఈ వ్యవస్థ లేదు. ఇక ముందు ఇలా వుండడానికి వీల్లేదు. స్లీపర్ కోచ్ బస్సులు నడిపే ట్రావెల్స్ సంస్థలు బస్సుల కండీషన్‌పై ఇకముందు నిరంతరం తనిఖీలు చేబట్టాలి. అత్యవసర ద్వారం వున్నచోట్ల సీ ట్లను ఏర్పాటు చేయరాదు. అదనపు సీట్ల కోసం అత్యవసర ద్వారం వద్ద ఎలాంటి ఏర్పాటు చేయరాదు. ప్రమాదాలు జరిగినపుడు ఇవి ఆటంకంగా మారుతున్నాయి.

స్లీపర్ కోచ్ బస్సుల అడుగు భాగంలో సరకు రవాణాకు ఏర్పాట్లు వుంటాయి. ఇందులో చాలా సం దర్భాలలో మండే స్వభావం కలిగిన వస్తువుల తో పాటు సెల్‌ఫోన్లు వంటివి వుంటున్నాయి. ఏదైనా అనుకోనం ప్రమాదం జరిగితే దీని ప్రభావం బస్సులోని ప్రయాణీకులపై తీవ్రంగా చూపుతు న్నాయి, కర్నూలులో ఇదే తరహాలో బస్సు కింది భాగంలో సెల్‌ఫోన్లు భారీగా వుండడంతో మంటలకు అవన్నీ పేలిపోయి బస్సును మంటలు ఆవ హించాయి. కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మరణించడానికి ఇది ఒక కారణంగా తేలింది.కాగా ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశాలను రాష్ట్రాలు ఏ మేరకు పాటిస్తాయనేది చూడాల్సి వుంది.

# 3.1 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), నవంబరు 29, ప్రభాతవార్త:** గంజాయి చాక్లెట్లను తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను ఎస్‌టీఎఫ్‌సీ టీమ్ చాకచక్యంగా పట్టుకున్నారు. ఒరిస్సా నుంచి తెలంగాణకు తరలించి భెల్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో స్థానికంగా అమ్మకాలు సాగిస్తున్న వారిపై ఎస్టీఎఫ్‌సీ టీమ్ దాడులు నిర్వహించారు.సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా ప్రాంతం నుంచి బిహెచ్ఈఎల్ ,చందానగర్‌కు వెళ్లే రహదారిలో ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయం గేటు వద్ద ఒక వ్యక్తి గంజాయి,గంజాయి చాక్లెట్లు అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్‌సీ టీమ్ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి దాడులు జరిపారు. ఈ దాడుల్లో దాదాపు 3.1కేజీల గంజాయి చాక్లెట్లు, 850గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో భాగంగా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న నరేంద్రకుమార్ పశెట్టిని పట్టుకున్నారు. కాగా నరేంద్రకుమార్ ఒరిస్సాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఒరిస్సా నుంచి గంజాయి చాక్లెట్లను తీసుకువచ్చి బిహెచ్ఈఎల్, చందానగర్ పరిసర ప్రాంతాలల్లో అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్‌సీ అధికారులు తెలిపారు. నిందితుడి నుంచి బైక్, సెల్‌ఫోన్, గంజాయి చాక్లెట్లను స్వాదీనం చేసుకుని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# టెట్‌కు 70,851 మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల దరఖాస్తులు

## శనివారం సాయంత్రం వరకు 2,26,956 దరఖాస్తులు

## డిసెంబరు 1 వరకు ఎడిట్ సౌకర్యం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కి సంబంధించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి సైతం టెట్ తప్పనిసరి చేస్తూ సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టెట్-2026కి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయల నుంచి 70,851 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య డైరక్టర్, టెట్-2026 ఛైర్‌పర్సన్ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారంతో టెట్ దరఖాస్తు గడువు ముగిసింది. శనివారం రాత్రి 12 గంటల లోపు కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకు 2,26,956 దరఖాస్తులు వచ్చినట్టు డైరక్టర్ తెలిపారు. అందులో పేపర్-1కి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 26,788 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 55,133 దరఖాస్తులు కలిపి మొత్తం పేపర్-1కి 81,921 దరఖాస్తులు వచ్చాయి. పేపర్-2కి సంబంధించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 44,063 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 1,00,972 దరఖా స్తులతో కలిపి మొత్తంగా పేపర్-2కి 1,45,035 దరఖాస్తులు వచ్చాయి. పేపర్-1, 2కి కలిపి 2,26,956 దరఖాస్తులు వచ్చాయి. టెట్-2026కి దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులో తప్పులు ఉంటే ఎడిట్ చేసుకోవడానికి డిసెంబర్ 1 వరకు ఎడిట్ సౌకర్యానికి అవకాశం కల్పించారు.

టెట్-2026 నోటిఫికేషన్ వెలువడిన మొదటి రోజు(నవంబర్14) నుంచే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. టెట్- 2026 పరీక్షలను జనవరి 3 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. టెట్-2026 ఫలితాలను ఫిబ్రవరి 10 నుంచి 16 మధ్యలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలతోపాటు ఇతర ఏవైనా సందేహాలు, సమస్యల నివారణ కోసం అభ్యర్థులు 7093708883/ 7093708884/ 7093958881 / 7093468882/ 7032901383/ 9000756178 హెల్ప్‌లైన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.



మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మిక సంఘాల నేతలు

# 4 లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దు

## మంత్రి వివేక్‌కు కార్మిక సంఘాల నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాతవార్త:** రా ష్ట్రంలో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను అమలు చేయరాదని కోరుతూ పలు కార్మిక సంఘాల నేతలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మంత్రిని కార్మిక సంఘాల నేతలు నాగన్నగౌడ్, ఎం.డి. యూసఫ్, రెబ్బా రామారావు, పాలడుగు భాస్కర్, జె.వెంకటేశ్, కె.సూర్యం, అనురాధ, భరత్ తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 29 చట్టాల స్థానంలో 4 కార్మిక వ్యతిరేక కోడ్‌లను తీసుకువచ్చి ఈ నెల 21వ తేదీ నుంచి అమలు చేస్తున్నామని ప్రకటించిందన్నారు. ఈ కోడ్‌లను కేంద్రం 2019, 2020 సంవత్సరాల్లోనే తెచ్చినప్పటికి దేశంలో కార్మికులు నిర్వహిస్తున్న పోరాటాలకు భయపడి అమలుచేయకుండా ఆపడం జరిగిందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాష్ట్రంలో ఈ 4 కోడ్‌లను అమలు చేయరాదని మంత్రిని వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డితో, కార్మిక సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి తగు నిర్ణయిం తీసు కుంటామని వారికి హామీ ఇచ్చారు.

# 4 నుంచి హైదరాబాద్‌లో అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశాలు

## ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బిఎస్ మూర్తి వెల్లడి

**హైదరాబాదర్ (నాంపల్లి), నవంబరు 29, ప్రభాతవార్త:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ (మెటలర్జీ మెటీరియల్స్ ఇంజనీరింగ్) ఐఐఎం, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ ఐఐటి, హైదరాబాద్, విశాఖపట్నం, పలోంచ, నాగపూర్‌లలోని ఐఐఎం చాప్టర్లు, మెటీరియల్స్ సైన్స్, మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగం ఐఐటి హైదరాబాద్ సహకారంతో ఐఐటి హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బి.ఎస్.మూర్తి తెలిపారు. ఈమేరకు శనివారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంస్థ ఉపాధ్యక్షుడు డా. ఎస్.వి.ఎస్.నారాయణమూర్తి, డా. సంజయ్ కుమార్ ఝా, వి.విజయకుమార్ తదితర నిర్వాహక సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 4నుండి 6వ తేదీవరకు మూడురోజులపాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ 79వ సాంకేతిక సమావేశం (ఐఐఎం ఎటిఎం-2025), శక్తి పరివర్తన కోసం అధునాతన పదార్థాలు, క్లిష్టమైన ఖనిజాలపై అంతర్జాతీయ సమావేశం జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందానంగా, దేశం పూర్తి స్వాలంబన దిశగా మన పరిశోధనలు ముందుకు సాగేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని మిధాని ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సంస్థ ఉపాధ్యక్షుడు డా.



అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నారాయణమూర్తి, సంజయ్‌కుమార్, విజయకుమార్, బి.ఎస్.మూర్తి తదితరులు

సమావేశంలో దేశవిదేశాల నుండి 1400 మంది ప్రతినిధులు హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ సాంకేతిక సమావేశంలో లోహశాస్త్రంలోని వివిధ విభాగాల గురించి కూలం కశంగా చర్చిస్తారని, ఆధునాతన లోహాలు, క్లిష్టమైన ఖనిజాల గురించి పరిశోధనారంగం ప్రముఖులు, శాస్త్ర వేత్తలు, విద్యాసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు ఆత్మనిర్భర్ భారత్‌కు అను నారాయణమూర్తి వివరించారు. ఐఐఎం హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్ సంజయ్‌కుమార్ ఝా హైదరాబాద్ నగరంలో లోహశాస్త్ర పరిశ్రమలకు, పరిశోధన సంస్థలకు పుట్టినిల్లుగా అభివర్ణించారు. ఈ మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో లోహశాస్త్ర రంగంలో విశేషమైన కృషిచేసిన శాస్త్రవేత్తలకు ప్రతిష్టాకరమైన పురస్కారాలను అందజేస్తామని కన్వీనర్ ఆచార్య భానుశంకరరావు తెలిపారు.

# ట్రేడింగ్ ఫ్రాడ్ వ్యవహారం.. ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక మందిని పెట్టుబడుల పేరిట మోస ం చేసి కోట్లాది రూపాయలను దండుకుని జ ల్సా చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై దేశంలోని పలు ప్రాంతాలలో 12 కేసులుండగా తెలంగాణలో రెండు కేసులున్నాయి. ముంబాయిలోని నవీ ముంబాయికి చెందిన రవి కుమార్ (38) ఓ రియల్టర్. ఇతని స్వస్థలం ఢిల్లీ. కొంతకాలంగా నవీ ముంబాయిలో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నాడు. ఇతని స్నేహితుడు నవీ ముంబాయికే చెందిన శివేంద్ర అశోక్ సింగ్ (32) కూడా సైబర్ నేరాలలో ఆరితేరాడు. మొదటి నేరగాడు నేరాలలో ఘనాపాటిగా వుంటే రెండవ వాడు మ్యూల్ ఖాతాలను సమకూర్చుకోవడంలో పేరొందాడు. అ మాయకులను అత్యాశపరులను ఒక పథకం ప్రకారం ఏమా రుస్తూ వారికి మాయమాటలు చెప్పి లక్షలాది రూపాయలను దండుకోవడం వీరి ప్రత్యేక త. ఇందు కోసం పెట్టుబడుల పేరిట వంచిస్తుంటారు. డబుల్, ట్రిబుల్ లాభాలు వస్తాయని నమ్మిస్తారు. ఈ క్రమంలో బాధితుల వర్చువల్ ఖాతా లలో లాభాలు కనిపించేలా చేస్తారు. ఇందులో కొంత మొత్తం విత్ డ్రా చేసుకునే అవకాశం ఇచ్చి మరింత లాగేస్తారు. హైదరాబాద్‌లో 53 ఏళ్ల ఓ వ్యక్తిని వీరిద్దరు ఇదే విధంగా బోల్తా కొట్టించి గత ఆగస్టు నెలలో 12.30 లక్షల రూపాయలను కాజేశారు. దీనిపై బాధితుడి నుంచి అందిన ఫిర్యా దుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేసింది. వీరి వద్ద నుంచి నాలుగు ఫోన్లు, మూడు చెక్ బుక్కులను జప్తు చేశారు. ఈ తరహా మోసాలపై అందరు జాగ్రత్తగా వుండాలని సైబర్ క్రైం డిసిపి అరవింద్ బాబు కోరారు.



# తెలంగాణ విజన్ డాక్యుమెంట్

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047 కసరత్తు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. తెలంగాణ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా 2047 అగ్రిచాప్టర్ నివేదిక ఉండాలన్నారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో వ్యవసాయరంగం సరిసమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. రైతు కేంద్రీకృత ప్రణాళికలు, రైతు ఆదాయం పెంపు, ఉత్పాదకతలో నాణ్యతా ప్రాముఖ్యత, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలను ప్రధానంగా చేర్చాలని సూచించారు. తెలంగాణలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ కార్యకలాపాలకు అపార అవకాశాలున్నాయని, వాటిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. పంటల ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యకరణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ప్రణాళిక, నీటి వినియోగ సామర్థ్య పెంపు, ఆధునిక పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే రైతులు పండించే ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, విలువ జోడించే అగ్రి-ప్రాసెసింగ్ వ్యవస్థలను విస్తృతంగా అభివృద్ధి చేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. తెలంగాణను ప్రపంచస్థాయి విత్తనోత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గ్లోబల్ సీడ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, నాణ్యమైన విత్తన ఉత్పత్తులు, సర్టిఫికేషన్ వ్యవస్థలు, ఎగుమతి ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే హార్టికల్చర్ మెగా క్లస్టర్లు ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను పెంచేందుకు ప్రత్యేక ట్రేడింగ్ వింగ్‌ల ఏర్పాటు, డిజిటల్ వాటర్ ఇంటెలిజెన్స్ డేటా బేస్‌లు, బయో-ఇన్ఫర్మేటిక్స్ సెంటర్లు వంటి ఆధునిక మౌలిక సదు పాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆయన వివరించారు.

# బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా ఐఇఎల్‌టిఎస్‌కు ఉచిత శిక్షణ

## డిసెంబరు 1 నుంచి 21 వరకు దరఖాస్తుకు అవకాశం

## స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ బిసి స్టడీ సర్కిల్స్‌లో ఐఇఎల్‌టిఎస్‌కి ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్‌లోనూ ఉచిత శిక్షణా తరగతులను అందించనున్నట్టు తెలంగాణ బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెయినింగ్ సెంటర్ డైరక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్య నభ్యసించే వారికి అంతర్జాతీయ స్కాలర్‌షిప్‌లు పొందేలా బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణను ఇవ్వనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని బీసీ, ఇతర విద్యార్థులకు విదేశాలలోని అత్యున్నత విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను, విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిం చేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్‌షిప్స్ పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, శిక్షణా కార్యక్రమాలను తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ వారు ప్రారంభించడం జరుగుతుందని డైరెక్టర్ పకటనలో తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్ నందు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలను, ఐఈఎల్‌టిఎస్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగు తుందని వెల్లడించారు. ఐఈఎల్‌టిఎస్ శిక్షణ తరగతులకు హాజరు కావడానికి ఆసక్తి వున్న గ్రాడ్యుయేషన్ (ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్) ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు డిసెంబర్ 1 నుంచి 21 వరకు టిజిబిసిస్టడీ సర్కిల్ వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 040-24071178 ఫోన్‌నంబర్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చుని బీసీ స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలో స్పష్టం చేశారు.

# మరో రూ.6 వేల కోట్లకు బాండ్ల వేలం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో 6 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. ఈ నెల 25నే 5 వేల కోట్ల రూపాయలను బాండ్ల విక్రయం ద్వారా సేకరించిగా, తాజాగా మరో 6 వేల కోట్ల రూపాయలకు ఇండెంట్ పెట్టింది. గతంలో అధిక వడ్డీలకు తీసున్న రుణాలకు సంబంధించి కిస్తీలను చెల్లించడం భారంగా తయారయిన నేపథ్యంలో వాటిని తీర్చడానికి తక్కువవడ్డీలకు మళ్లీ రుణాలను తీసుకోవాల్సి వస్తోందని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

# హైదరాబాద్ పోలీసు విభాగంలో సిఐటి పేరిట మరో దర్యాప్తు సంస్థ?

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో మరో దర్యాప్తు సంస్థ ఏర్పాటుకు సిటీ కొత్వాల్ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్న ట్లు తెలిసింది. కీలక కేసులను విచారించడం తో పాటు ఇందులో దోషులుగా వున్న వారిపై వెంటనే ఛార్జిషీట్లు దాఖలు చేసి, త్వరితగతిన కోర్టుల్లో శిక్షలు పడేలా చేసేందుకు సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిఐటి)ను ఏర్పాటు చేసేందుకు సజ్జన్నార్ సంకల్పించినట్లు సమాచారం. సిటీ పోలీసు విభాగ ంలో ఇప్పటికే పోలీసు స్టేషన్లలో వుండే విచారణ విభాగాలతో పాటు సెంట్రల్ క్రైం స్టేషన్ (సిసిఎస్) సైబర్ నేరాలపై విచారించేందుకు ప్రత్యేకంగా సైబర్ విభాగం వుంది. దీంతో పాటు సిసిఎస్‌కు అనుబంధంగా గతంలో వున్న నార్కోటిక్ విభాగం పేరుమార్చి నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోగా కొత్తగా ఏర్పాటు చేశారు. ముఖ్యమైన కేసుల్లో శాంతి భద్రతల పోలీసులతో పాటు సిసిఎస్, సైబర్ క్రైం పోలీసులకు సహకరించేందుకు టాస్క్ ఫోర్స్ విభాగం కూడా వుంది. అయితే టాస్క్‌ఫోర్స్ విభాగానికి నేరగాళ్ల పట్టివేత, ప్రాథమిక విచారణ వరకే అధికారం వుంది. కేసుల నమోదు అం తా శాంతి భద్రతల పోలీసులతో పాటు సిసిఎస్, సైబర్ క్రైం పోలీసులకు మాత్రమే వుంది. అయితే అనేక సంచలన కేసులు ఏళ్ల తరబడి విచారణ లో వుండడంతో ఈ పరిస్థితిని నివారించేందుకు సిఐటి ఏర్పాటుకు సజ్జన్నార్ సంకల్పించినట్లు తెలిసింది. దేశంలో ఈ తరహా వ్యవస్థ ఇదే తొలిసా రిగా చెబుతున్నారు. త్వరలోనే సిఐటి ఏర్పాటుకానుందని, దీనికి డిసిపి స్థాయి అధికారి పర్యవేక్షకుడుగా వుంటారని సమాచారం.

## 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు కోసం

# యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

## ధర్నాలో పలువురు వక్తల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 29, ప్రభాతవార్త:** 42శాతం బీసీ రిజర్వేషన్ల హామీ అమలుకై తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జస్టిస్ చంద్రకుమార్, బీసీ జేఏసీ నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జకృష్ణలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సర్పంచ్ ఎన్నికలు ఆపి 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తమ స్వవర్గ ప్రయోజనాల పరిరక్షణకై రెండు సంవత్సరాలుగా రిజర్వేషన్లపై ఊరించి, నేడు కేంద్రం మీదకు, కోర్టుల మీదకు తోసి బీసీ వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఇండియా కూటమికి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ సమావేశాలలో లేవనెత్తే వారని, బీహార్ ఎన్నికలపై ఉన్న ఆసక్తి బీసీ రిజర్వేషన్లపై వారికి లేదని, అందుకే పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వే షన్ల ఊసే ఎత్తలేదని ఆరోపించారు. రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్లు అమలవుతాయని, దీనికై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీ వెళ్లి పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రంపై వత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలయ్యేవరకు తెలంగాణ ఉద్యమ తరహాలో కులాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ యాదవ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్‌కుమార్, సీనియర్ నేత ఏ.సంతోష్‌గౌడ్, బి.వై.శ్రీకాంత్, వేముల రామకృష్ణ, సర్దార్ పుట్టం పురుషోత్తం, నాగుల నగేష్, పద్మారావు, సత్య నారాయణ పటేల్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో అభివాదం చేస్తున్న బిసి నేతలు

## బిసి కమిషన్ సిఫార్సుల ప్రకారం

# స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్‌ల అమలులో అక్రమాలు, అవకతవకలు జరిగాయని బిసి కమిషన్ చేసిన సిఫార్సుల ప్రకారం ఎన్నికలను వాయిదా వేయాలని, జిఒ నం. 9 ప్రకా రం రిజర్వేషన్‌లు 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బిసి నాయకులు, విద్యార్థులు శనివారం బషీర్‌బాగ్‌లో పెద్దఎత్తున బిసిల తిరుగుబాటు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన రాష్ట్ర బిసి జాక్ కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ప్రారంభమై బాబూజగ్జీవన్‌రామ్ విగ్ర హం వరకు కొనసాగింది. రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సాక్షాత్తు రాష్ట్ర బిసి కమిషన్ తప్పు పట్టినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళ్లడం నియం తృత్వ పోకడ, ఫ్యూడల్ భావజాలానికి నిదర్శనమని ఆరోపించారు. అలా కాకుండా మొండి వైఖరితో ఎన్నికలు నిర్వహించాలని చూస్తే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ రుషి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజలకు మేలు చేయాల్సిందిపోయి రహస్య ఏజెండాలతో కిడుచేసే పనులు చేపడుతున్నదని ఆరోపించారు.



### ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో
# బ్లూ కోల్ట్స్‌కు తొలి ఓటమి
### లెబనాన్ 2-0 తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో లెబనాన్ భారత్‌ను 2-0 తేడాతో ఓడించి బ్లూ కోల్ట్స్‌కు తొలి ఓటమిని ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని నిరీతి అరీనాలో జరిగిన గ్రూప్ డి మ్యాచ్‌లో లెబనాన్ చేతిలో ఓటమి చెందిన భారత్ ఎఎఫ్‌సి అండర్ 17 ఆసియా కప్ సౌదీ అరేబియా 2026 క్వాలిఫయర్స్‌లో తొలి ఓటమిని చవిచూసింది. ఆంటోయిన్ అస్సాఫ్ (26వ నిముషం) మరియు పాల్ మాకరోన్ (38) గోల్స్ చేయడంతో లెబనాన్ జట్టుకు అర్హత సాధించిన విజయం లభించింది. ఈ మ్యాచ్‌లో భారత్ ప్రత్యర్థిపై పరాజయం ఉన్నప్పటికీ అర్హత రేసులో సజీవంగా ఉంది. మూడు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో, బ్లూ కోల్ట్స్ ఆదివారం తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉన్న ఐఆర్ ఇరాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా పాలస్తీనాను 3-1 తేడాతో ఓడించిన ఇరాన్ ఏడు పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉంది. నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్న లెబనాన్ పోటీ నుండి నిష్క్రమించింది. పాలస్తీనా, చైనీస్ తైపీ రెండూ నిష్క్రమించాయి. చైనీస్ తైపీపై 3-1 తేడాతో విజయం సాధించిన భారత్ ఉత్సాహంగా పోటీలోకి ప్రవేశించింది. కానీ లెబనాన్ ప్రారంభం నుండే నిరంతర ఒత్తిడిని ప్రయోగించింది 26వ నిమిషంలో ఆంథోనీ చాహిన్ బంతిని బాక్స్‌లోకి స్క్వేర్ చేయడంతో ఓపెనర్ వచ్చాడు. గున్లీబా వాంగ్ఖెరక్పామ్ ద్వారా భారత్ కొద్దిసేపు ప్రయత్నించినా లెబనీస్ గోల్ కీపర్ జాసన్ ఫినియానోస్ అడ్డుకోవడంతో ముగిసింది.



### మోడీ ఇంటర్నేషనల్ ఫైనల్లోకి
# ట్రీసా-గాయత్రి జోడీ
### ఉన్నతి, తన్వి ఓటమి

**న్యూఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ ఫైనల్లోకి ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ ప్రవేశించారు. మహిళల డబుల్స్ విభాగంలో భారత జంట మలేషియాకు చెందిన ఓంగ్ జిన్ యీ-కార్మెన్ టింగ్ లపై వరుస గేమ్‌లలో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం లక్నోలో జరిగిన సూపర్ 300 టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్స్ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జంట వరుసగా టైటిళ్ల కోసం ముందుకు సాగడానికి 21-11, 21-15 తేడాతో విజయం సాధించింది. ట్రీసా-గాయత్రి క్రమశిక్షణా ర్యాలీలు మరియు పదునైన ప్లేస్‌మెంట్‌తో ప్రారంభ ఆటను నియంత్రించారు. 8-7 నుండి 11-7తో ప్రవేశించింది. మలేషియన్లు వరుస అనవసర తప్పిదాలతో తడబడ్డారు. రెండవ ఆట మరింత పోటీగా సాగింది. ఆట మధ్య విరామంలో భారత జట్టు 11-10తో ఆధిక్యంలో ఉంది. తరువాత 17-14తో నిర్ణయాత్మక ఆధిపత్యాన్ని సంపాదించింది. మలేషియా తప్పిదం తర్వాత ఐదు మ్యాచ్ పాయింట్లు వచ్చాయి. ఇక భారత సింగిల్స్ సెమీఫైనల్లో ముగిసింది. ఉన్నతి హుడా టర్కీకి చెందిన నెస్లిహాన్ అరిన్ చేతిలో 15-21, 10-21 తేడాతో ఓడిపోగా, మాజీ ప్రపంచ ఛాంపియన్ నోజోమి ఒకుహారాకు షాకిచ్చిన తన్వి శర్మ జపాన్‌కు చెందిన హినా అకేచి చేతిలో 17-21, 16-21 తేడాతో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో హరిహరన్ అంశకరుణన్, ట్రీసా జోడీ 17-21, 19-21తో ఇండోనేషియాకు చెందిన డెజాన్ ఫెర్డినన్స్యాబెర్నాడిన్ అనింద్య వర్దనా చేతిలో ఓడి నిష్క్రమించారు.

### ప్రపంచ ఛాంపియన్..
# ఆర్చర్ అదితికి టైటిల్



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్ ఆర్చర్ అదితి స్వామి టైటిల్ గెలుచుకుంది. అలాగే ఈతగాడు శ్రీహరి నటరాజ్ తొమ్మిది స్వర్ణాలతో ముగించాడు. ప్రపంచ ఛాంపియన్ ఆర్చర్ అదితి గోపీచంద్ స్వామి, ఈతగాడు శ్రీహరి నటరాజ్ అందరి దృష్టిని ఆకర్షించారు, యువ ఆర్చర్ పోటీలో తన మొదటి స్వర్ణాన్ని సాధించగా, శ్రీహరి ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ రాజస్థాన్ 2025 పోటీల ఐదవ రోజు తన తొమ్మిదో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక ఆర్చరీ రేంజ్‌లో జరిగిన కాంపౌండ్ మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో శివాజీ విశ్వవిద్యాలయ ఆర్చర్ స్వర్ణం సాధించడంతో, ఖేలో ఇండియా పోటీలలో అదితి తన అజేయ పరుగును కొనసాగించింది. తాను పాల్గొన్న అన్ని ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లోనూ బంగారు పతకాలు సాధించిన 19 ఏళ్ల అదితి, మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో స్వర్ణం సాధిం చడం ద్వారా ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో అద్భుతమైన అరంగేట్రం చేసింది. వ్యక్తిగత ఫైనల్‌లో, అదితి 147-143 తేడాతో లవ్లీప్రొఫెషనల్ వర్సిటీకిచెందిన తనిపర్తి చికితను ఓడించి పోడియంను అగ్రస్థానంలో నిలిపింది. ఎస్ ఎంఎస్ స్విమ్మింగ్ పూల్‌లో చివరి రోజు ఒలింపియన్ శ్రీహరి స్టార్‌గా నిలిచాడు, 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో 52.30 సెకన్లు మరియు 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ (26.53 సెకన్లు) తో స్వర్ణం గెలుచుకున్నాడు, తరువాత 400 మీటర్ల మెడ్లీ మిక్స్‌డ్ రిలేలో తన సహచరులతో కలిసి తొమ్మిది స్వర్ణాలు, 2 రజత పతకాలతో క్రీడలను ముగించాడు.






# నేడు సౌతాఫ్రికాతో భారత్ వన్డే
### ప్రతీకారం తీర్చుకునేనా?

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్ ఓటమి తర్వాత, ఈ నెల 30 నుండి నుండి ప్రారంభమయ్యేవన్డే (ఒడిఐ) సిరీస్‌లో ప్రతీకారం తీర్చుకోవడానికి టీం ఇండియా ఇప్పుడు సిద్ధమైంది. పాతిక సంవత్సరాల తర్వాత భారత్‌లోటెస్ట్ సిరీస్‌ను గెలుచుకున్న దక్షిణాఫ్రికా ఈ వన్డే లో కూడా తన ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఎదురుచూస్తోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా దారుణమైన ఓటమిని చవిచూసింది. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా భారత జట్టును 30 పరుగుల తేడాతో ఓడించింది. ఇప్పుడు గౌహతిలో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌ను కూడా దక్షిణాఫ్రికా గెలుచుకుంది. దీంతో భారత గడ్డపై టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా జట్టు ఇప్పుడువన్డే సిరీస్‌పై దృష్టిసారించింది. ఇదిలా ఉండగా, స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన టీంఇండియా వన్డే సిరీస్‌ను గెలుచుకుని టెస్ట్ సిరీస్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. ఈ జట్టుకు కెఎల్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు, రిషబ్ పంత్ వికెట్‌కీపర్‌గా చేరతాడు. సీనియర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, తిలక్ వర్మలతో కలిసి తిరిగి జట్టులోకి వస్తున్నారు. ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా కూడా ఉన్నారు, కుల్దీప్ యాదవ్ స్పిన్ దాడికి నాయకత్వం వహిస్తాడు. ఫాస్ట్ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా పేస్ బౌలర్లను జోడించగా, ధ్రువ్ జురెల్ బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఉన్నారు. ఇక ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివరకు భారత్, దక్షిణాఫ్రికా మధ్య 94 వన్డేలు జరిగాయి. వీటిలో టీం ఇండియా 40 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, దక్షిణాఫ్రికా 51 వన్డేల్లో విజయం సాధించింది. మిగిలిన మూడు మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. ఇక తాజాగా సౌతాఫ్రికా, భారత్ మధ్య జరిగే మొదటి వన్డే ఈ నె 30న రాంచీ లోనూ, రెండవ వన్డే డిసెంబరు 3న రాయ్‌పూర్ లోనూ, మూడో వన్డే డిసెంబరు 6న విశాఖపట్నంలో జరగనున్నాయి.

### సుల్తాన్ అజ్లాన్ షా కప్..
# ఫైనల్‌కు భారత్
### 14-3తో కెనడా చిత్తు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్ ఫైనల్‌కు చేరుకుని కెనడాను 14-3 తేడాతో భారత్ ఓడించింది. కెనడాపై ఆధిపత్య దూకుడు ప్రదర్శన ఇచ్చిన భారత్‌పూల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శనివారం ఇపోలో కెనడాపై ఘన విజయం సాధించి భారత పురుషుల హాకీ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఈ ఫలితంతో భారత్ పూల్ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఆట ప్రారంభం నుంచి 4 నిమిషంలోనే నీలకంఠ శర్మ ద్వారా భారత్ గోల్ చేయగా, 6 నిమిషాల తర్వాత రాజిందర్ సింగ్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. 11వ నిమిషంలో బ్రెండన్ గురాలియుక్ పెనాల్టీ కార్నర్ ద్వారా కెనడా గోల్ చేసింది. భారత్ జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్ వరుసగా గోల్స్ చేసి మొదటి క్వార్టర్‌ను 4-1 ఆధిక్యంతో ముగించారు. 24వ నిమిషంలో రాజిందర్ తన రెండవ గోల్‌ను జోడించాడు. ఆ తర్వాత దిల్‌ప్రీత్ సింగ్, జుగ్‌రాజ్ గోల్స్ చేశారు. వారు హాఫ్ టైం ముందు ఆధిక్యాన్ని 7-1కి పెంచారు. కెనడా వ్యూహాత్మక సర్దుబాట్లు చేసుకుని (35) పెనాల్టీ స్ట్రోక్‌ను అందుకుంది. దానిని మాథ్యూ సర్మెంటో గోల్‌గా మార్చాడు. జుగ్‌రాజ్ (39) తన హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు. సెల్వం కార్తీ నాలుగు నిమిషాల తర్వాత మరో గోల్ జోడించి ఆధిక్యాన్ని 9-2కి పెంచాడు. చివరి క్వార్టర్‌లో వరుసగా గోల్స్ వచ్చాయి. 46వనిమిషంలో రోహిదాస్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చగా, ఆ తర్వాత జుగ్‌రాజ్ తన నాలుగో స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. భారతదేశం మ్యా చ్‌ను అద్భుతంగా ముగించింది. 56వ నిమిషంలో సంజయ్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చగా, చివరి క్షణాల్లో అభిషేక్ రెండు గోల్స్ చేసి సమగ్ర విజయాన్ని నమోదు చేశాడు.

# నింగిని తాకుతున్న పసిడి వెండి ధరలు



**ముంబయి, నవంబరు 29:** బంగారం, వెండి ధరలు పగ్గాలు లేకుండా పెరిగిపోతున్నాయి. ఈరోజు పసిడి, వెండి ధరలు ఊహించని రీతిలో పెరిగిపోయి ఆల్‌టైమ్ గరిష్ఠాలకు చేరువయ్యాయి. ఈ ధరల పెరుగుదలతో సామాన్యులకు బంగారం, వెండి మరింత భారంగా మారనుంది. అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లు సవరిస్తుందన్న అంచనాలు పెరగడంతో ఆ ప్రభావం పసిడి, వెండి మార్కెట్లపై భారీ స్థాయిలో చూపించింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఈ ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,360 పెరిగింది. దీంతో దాని ధర రూ.1,29,820కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1,250 పెరిగి, దాని తుది ధర రూ.1,19,000గా నమోదైంది. బంగారం ధరలను మించి వెండి ధర కొనుగోలుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో కిలో వెండిపై ఒక్కరోజే ఏకంగా రూ.9,000 పెరిగింది. ఈ భారీ పెరుగుదలతో కిలో వెండి ధర రూ.1.92 లక్షలకు చేరింది. ప్రస్తుత ధరల సరళిని బట్టి చూస్తే, త్వరలోనే కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును కూడా దాటే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పండుగలు, శుభకార్యాలకు కొనుగోళ్లు చేయాలనుకునే మధ్యతరగతి వర్గాల్లో ఈ పరిణామం ఆందోళన కలిగిస్తోంది. గడిచిన వారం రోజుల్లో 24 క్యారట్స్ 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1324 పెరిగింది. దాంతో శనివారం 10 గ్రాముల 24 క్యారట్ బంగారం రేటు రూ.1,30లక్షలకి చేరింది. సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,25,342 గా ఉన్న బంగారం ధర, శనివారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,26,666కి పెరిగింది. ది ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోషియేషన్ నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే నెల జరిగే సమావేశంలో వడ్డీ రేట్లలో కోత విధించనుందనే అంచనాల నేపథ్యంలో బంగారం ధరలు బాగా పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. డిసెంబర్ ద్రవ్యపరపతి సమీక్షలో అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో 350 నుంచి 375 బేసిస్ పాయింట్ల కోత విధించనున్నట్లు తెలిపింది.




### కమ్యూనికేషన్‌యాప్స్‌కు ఇక సిమ్‌బైండింగ్
# తప్పనిసరి!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** వాట్సాప్; టెలిగ్రామ్, అరట్టై వంటి కమ్యూనికేషన్‌యాప్‌లు వినియోగించాలంటే ఆఫోన్‌లో ఉన్న సిమ్ తప్పనిసరి అని కేంద్రం కీలక ఆదేశాలు జారీచేసింది. సిమ్ బైండింగ్ తప్పనిసరి అని వెల్లడించింది. డాట్ సూచనల ప్రకారం టెలికమ్యూనికేషన్ సైబర్‌సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగాయాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలు అందించే యాప్ సర్వీసులు తాజాగా విడుదలచేసిన డాట్ ఆదేశాలు పాటించాలనిసూచించింది. 90 రోజుల్లోపు ఈ నిబంధనలు అమలుచేయాలని వెల్లడించింది. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలికమ్యూనికేషన్ ఐడెంటిఫైయర్ యూజర్ ఎంటిటీస్ (టిఐయుఇఎస్)గా చెపుతుంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే ఖాతా రిజిస్టరుచేసారో, ఆ సిమ్ మాత్రమే ఆఫోన్‌లో ఉంటేనే యాప్‌పనిచేస్తుంది. సిమ్ తీసేసినత లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమేటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళయూజర్ వెబ్‌బ్రౌజర్‌లో ఈ సేవలు ఉపయోగిస్తే ఈ ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరుగంటలకు లాగౌట్ కావాలి. మళ్లీసేవలు పొందాలంటేక్యూఆర్ కోడ్‌ద్వారా లాగిన్ కావాలిస ఉంటుంది. కమ్యూనికేషన్స్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్‌కార్డుతో అనుసంధానం అయ్యేలా అమలుచేయడమే ఈ నిబంధన లక్ష్యమని డాట్ వెల్లడించింది. ఇప్పటివరకూ యాప్ ఇన్‌స్టలేషన్‌లోనే సిమ్‌కార్డు ధృవీకరిస్తున్నారు. ఆ డివైజ్‌నుంచి సిమ్‌కార్డు తీసివేసినా, డీయాక్టివేట్‌చేసినా సేవలు కొనసాగుతున్నాయి. ఇతరదేశాల్లో ఉండే సైబర్‌నేరగాళ్లు ఈ యాప్స్ వినియోగించడం సాధ్యం అవుతోంది. సిమ్‌బైండింగ్ నబంధనలవల్ల మోసపూరిత లావాదేవీలు తగ్గుతాయని సైబర్ నిపుణులు చెపుతున్నారు. వీటిని వాట్సాప్, టెలిగ్రామ్‌వ ంటిసంస్థలు ఎలా అమలుచేస్తాయో చూడాలి.

### ఒకటోతేదీ నుంచి అమలులోకి వస్తున్న
# కొత్త నిబంధనలు..




**న్యూఢిల్లీ, నవంబరు 29:** ప్రతినెలా ముగుస్తుందనేసరికి ప్రభుత్వపరంగా వచ్చేమార్పులు దర్శనమిస్తాయి. నవంబరు నెలాఖరుతో అనేక ముఖ్యమైన పనులకు గడువులు కూడా సమీపిస్తున్నాయి. 30వ తేదీ లోపే వాటినిపూర్తి చేయడం చాలా ముఖ్యం. కొత్త నెల ప్రారంభం కాగానే నియమ నిబంధనలు మారుతూ ఉంటాయి. డిసెంబర్ 1 నుంచి అమలులోకి వచ్చే ఆర్థిక నిబంధనల ప్రధాన మార్పులు కూడా ఉన్నాయి. నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్)లోకి మారేందుకు గడువు ఆదివారంతోముగియనుంది. ఈ గడువును మొదట సెప్టెంబర్ 30గా నిర్ణయించారు. కానీ తరువాత నవంబర్ 30 వరకు పొడిగించారు. గడువు తేదీలోపే ఏ స్కీమ్‌లో చేరాలనుకుంటున్నామో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇంకో ఒక రోజే గడువు ఉంది. జాతీయ పెన్షన్ వ్యవస్థ నుండి మారాలనుకునే వారు సీఆర్ఏ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేయాలి. లేదా గడువుకు ముందే సంబంధిత నోడల్ అధికారులకు అవసరమైన పత్రాలను సమర్పించాలి. పెన్షనర్లందరూ ఈనెల 30వ తేదీలోపు తమ వార్షిక లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి. పెన్షనర్ బతికే ఉన్నారో లేదో ప్రభుత్వం ధృవీకరించుకునేందుకు ఈ సర్టిఫికేట్ వీలు కల్పిస్తుంది. చాలా మంది ఇప్పుడు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ఉపయోగిస్తున్నారు. దీనిని బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా కూడా సమర్పించవచ్చు. సకాలంలో ధృవీకరణ పత్రం సమర్పించకపోతే మళ్ళీ సర్టిఫికేట్ సమర్పించే వరకు పెన్షన్ నిలిచిపోతుంది. నవంబర్ 30 తేదీ నాటికి పన్ను చెల్లింపుదారులు టీడీఎస్ వివరాలను దాఖలు చేయాలి. ఇందులో అక్టోబర్‌లో చేసినఐటిఆర్ స్టేట్‌మెంట్‌లు, సెక్షన్ 194ఐఎ, సెక్షన్ 194ఐబి, సెక్షన్ 194ఎం, సెక్షన్ 194ఎస్‌వంటివి ఇందులో ఉన్నాయి. సెక్షన్ 92ఇ కింద ట్రాన్స్‌ఫర్ ధరల రిపోర్టులను దాఖలు చేయాల్సిన కంపెనీలు కూడా నవంబర్ 30వ తేదీ నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. నవంబర్ 30వ తేదీ నాటికి ఫారమ్ 3దినితితిను సమర్పించాలి. ఈ గడువులను దాటితే ఆదాయపు పన్ను శాఖ నుండి జరిమానాలు లేదానోటీసులు రావచ్చు. ఇక వచ్చేనెలలో చమురు కంపెనీలు కొత్త ఎల్పీజీ సిలిండర్ ధరలను విడుదల చేస్తాయి. ఇంటర్నేషనల్ మార్కెట్ డాలర్ రేట్ల ఆధారంగా ధరలు నెలవారీగా సవరిస్తారు. గత ఏడాదిలో కమర్షియల్ సిలిండర్ ధరలు కొద్దిగా తగ్గాయి. డిసెంబర్ 1న దేశీయ గ్యాస్ చౌకగా మారుతుందా లేదా ఖరీదైనదిగా మారుతుందా అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రతి నెలా మొదటి తేదీన ఎటిఎఫ్ (ఏవియేషన్ టర్బైన్ ఇంధనం) ధర కూడా సవరిస్తుంటుంది. అలానే వచ్చే నెలలో కూడా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు మారుతాయి. ఈ ఇంధన ధరల పెంపు లేదా తగ్గింపు విమానయాన సంస్థల ఖర్చులపై ప్రభావితం చేస్తుంది. దాంతో విమాన ఛార్జీలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. ఇది చౌకగా మారితే ప్రయాణికులకు కొంత ఉపశమనం లభించవచ్చు.




# మీషో సహా మార్కెట్లకు వస్తున్న 11 ఐపిఒలు!

**న్యూఢిల్లీ,నవంబరు 29:** ప్రైమరీ మార్కెట్‌లో డిసెంబరు తొలి వారంలోనే భారీ సంఖ్యలో ఐపిఒలు సందడిచేయనున్నాయి. మీషో, ఎక్వాస్, విద్యావైర్స్ వంటి మూడు మెయిన్‌బోర్డు ఊపిఒలుతోపాటు మొత్తం 11 కంపెనీలు ఇష్యూకు వస్తున్నాయి. వీటిలో మీషో అత్యధికంగా రూ.5421 కోట్లు సమీకరించనున్నది. ఇవికాకుండా ఎస్ఎంఇ కేటగిరీలో ఆరుసంస్థలు లిస్టింగ్‌కు రానున్నాయి. మీషో ఐపిఒ ప్రముఖ ఈకామర్స్‌సంస్థ మీషో పబ్లిక్ ఇష్యూ వచ్చేనెల 3న ప్రారంభం అయి ఐదున ముగిస్తారు. 12న షేర్లు లిస్ట్ అవుతాయి. ధరలను రూ.105 నుంచి 111 గా నిర్ణయించింది. ఒక్కోలాట్‌సైజ్ 135 షేర్లు. ఐపిఒలో భాగంగా రూ.4250 కోట్లు విలువైన షేర్లు కంపెనీ తాజా ఇష్యూతో జారీచేస్తుంటే రూ.1171 కోట్లు విలువైన 10.55 కోట్లషేర్లు ఆఫర్‌ఫర్‌సేల్‌లో విక్రయిస్తారు. ఏక్వస్ ఐపిఒలో తొలి ఆఫర్ మూడున ప్రారంభించి ఐదున ముగుస్తుంది. ఐపిఒలో రూ.670 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్‌ఫర్‌సేల్‌లో 2.03 కోట్లషేర్లను విక్రయిస్తుంది. ధరల శ్రేణి రూ.118 నుంచి రూ.124వరకూ ప్రకటించింది. విద్యావైర్స్ సంస్థ రూ.300 కోట్లు సమీకరిస్తోంది. వచ్చేనెల మూడునుంచి ప్రారంభం అయి ఐదుతో ముగుస్తుంద.ఇ ధరలు రూ.48నుంచి 52గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లకు లాట్‌సైజు 288గా నిర్ణయించారు. ఇక ఎస్ఎంఇ కేటగిరీలో ఆస్ట్రాన్ మల్టీగ్రెయిన్, ఇన్‌విక్టా డయోగ్నోస్టిక్స్, స్పెబ్ అడ్హెసివ్; క్లియర్ సెక్యూర్డ్ సర్వీసెస్; రావెల్‌కేర్, హెల్లోజీ హాలిడేస్, నియోకెమ్ బయో సొల్యూషన్స్, లగ్జరీ టైమ్స్‌సంస్థలు ఐపిఒలతో మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ఐపిఒల్లో కొనుగోళ్లు ఒకటిన ప్రారంభించి మూడున ముగించనున్నారు. ఇదే కేటగిరీలో ఎస్ఎస్ఎండి ఆగ్రోటెక్ రెండోతేదీ, మదర్ న్యూట్రిఫుడ్స్, కెకెసిల్క్ మిల్స్ మూడోతేదీ, ఎగ్జాటో టెక్నాలజీస్, లాజిసియల్‌సొల్యూషన్స్, పర్పుల్‌వేవ్ ఇన్ఫోకామ్ వచ్చేనెల ఐదు తేదీల్లో పబ్లిక్ ఇష్యూలు వస్తున్నాయి. బిఎస్ఇ, ఎస్ఎంఇ ఎక్ఛేంజిలో వచ్చేవారి లిస్ట్ అవుతాయి.




# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై ఆర్బీఐ రూ.91 లక్షల జరిమానా

**ముంబయి, నవంబరు 29:** దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తీవ్రస్థాయిలో చర్యలు తీసుకుంది. ఏకంగా రూ. 91 లక్షల జరిమానా విధించింది. బ్యాంకులో అనేక నియంత్రణ, చట్టబద్ధమైన నియమాల ఉల్లంఘన కారణంగా ఆర్బీఐ ఈ జరిమానా విధించింది. నో యువర్ కస్టమర్ (కెవైసి), అడ్వాన్సులపై వడ్డీ రేటు, అవుట్‌సోర్సింగ్ మార్గదర్శకాల వంటి ముఖ్యమైన ప్రక్రియలలో లోపాలు గుర్తించినట్లు ఆర్బీఐ చెబుతోంది. వడ్డీ రేటు మార్గదర్శకాలను పాటించడంలో బ్యాంక్ విఫలమైనందుకు, ఆర్థిక సేవల అవుట్‌సోర్సింగ్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్ నియమాలు, కెవైసి సమ్మతి కోసం ఈ జరిమానా విధించినట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ జరిమానా తన కస్టమర్ సేవలపై ప్రభావం చూపదని బ్యాంక్ పేర్కొంది. ఆర్బీఐ ప్రకారం, చాలా సందర్భాలలో బ్యాంకులో కెవైసి పనిని అవుట్‌సోర్స్ చేశారు. నిబంధనల ప్రకారం కెవైసివంటి సున్నితమైన, కీలకమైన పనులకు బ్యాంకు అంతిమ బాధ్యతను కలిగి ఉంటుంది. కానీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దానిని బయటి ఏజెంట్లకు అవుట్‌సోర్స్ చేసింది. ఆర్బీఐ చట్టబద్ధమైన పర్యవేక్షణ మూల్యాంకన తనిఖీ తర్వాత తీసుంది. అంతేకాకుండా, ఆర్బీఐ దర్యాప్తులో బ్యాంక్ ఒకే రుణ వర్గంలో బహుళ ప్రమాణాలను వర్తింపజేసిందని, ఇది నియంత్రణ మార్గదర్శకాలను ఉల్లంఘించిందని వెల్లడైంది. వారాంతంలో హెచ్‌డిఎఫ్‌షి బ్యాంక్ షేర్లు 0.28శాతం తగ్గి 1,006.70 వద్ద ముగిశాయి. గత సంవత్సరంలో, ఈ స్టాక్ 12.28శాతం లాభపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 30, నవంబర్ 2025



## పర్యాటక ప్రాంతాల్లో ప్రవేశాలకు
# ఇంటిగ్రేటెడ్ కార్డ్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

వీఎంఆర్డీఎకు చెందిన పలు పర్యాటక ప్రాంతాల ను సందర్శకులకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా ఇంటిగ్రేటెడ్ కార్డ్ ను ప్రవేశపెడుతున్నట్లు వీఎంఆర్డీఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం వీఎంఆర్డీఎ సమావేశమందిరంలో చైర్మన్ ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన అథారిటీ సమావేశంలో వీరిద్దరూ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్, ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వితేజ్, తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కు స్వాగతం పలికిన 'సుందరపు'



(ప్రభాతవార్త - విశాఖపట్నం)

విశాఖ పర్యటనలో భాగంగా శనివారం విశాఖ ఎయిర్ పోర్ట్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి స్వాగతం ఎలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, వంశీ కృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సముద్రిక ఆడిటోరియంలో
# అద్భుతంగా బ్యాండ్ కచేరీ 'సర్గం'




తిలకించిన డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

నేవీ డే 2025 వేడుకల్లో భాగంగా, తూర్పు నావల్ కమాండ్ బ్యాండ్ శనివారం సాయంత్రం విశాఖ లోని సముద్రిక ఆడిటోరియంలో అద్భుతమైన సింఫోనిక్ బ్యాండ్ కచేరీ 'సర్గం'ను ప్రదర్శించింది. డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తూర్పు నావల్ కమాండ్ చీఫ్‌లో ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ తూర్పుకు చెందిన వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ఆతిథ్యం ఇచ్చారు. కమాండర్ సతీష్ ఛాంపియన్ నేతృత్వంలో, ఈ ఎన్ సీ బ్యాండ్ సమకాలీన కూర్పులతో కలకాలం సైనిక శ్రావ్యాలను మిళితం చేసే అద్భుతమైన సంగీత అనుభవంతో ప్రేక్షకులను ఆకర్షించింది. సామరస్యం, నావికా సంప్రదాయం నిజమైన వేడుక. ఈ కచేరీకి పౌర ప్రముఖులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, కోస్ట్ గార్డ్ నుండి సేవలందిస్తున్న 10వ పేజీలో

## కేజీహెచ్ కార్డియాలజీ విభాగంను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే భవిష్యత్‌లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు


10లో

## వచ్చే నెల 5న మెగా పేరెంట్ టీచర్ మీట్

పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పండగ వాతావరణం నిర్వహించేందుకు ఏర్పాట్లు -రూ.202.19 కోట్లతో కాఫీ ప్రాజెక్ట్ మంజూరు -కాఫీ ఉత్పత్తులపై కార్యాచరణ ప్రణాళిక: జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్


10లో

## వ్యాపార అభివృద్ధికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు

వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధ్ర ప్రసాద్ పిలుపు


10లో

## జనవరిలో పలు రైళ్లు తాత్కాలిక రద్దు




## మాతృ మరణాలు జరగకుండా చూడవలసిన బాధ్యత
# వైద్య ఆరోగ్య శాఖ అధికారులదే



విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త:

గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో మాతృ మరణాలు జరగకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ 10వ పేజీలో



## కేజిహెచ్ కార్డియాలజీలో
# అగ్ని ప్రమాదం

కార్డియాలజీ విభాగంలో షార్ట్‌సర్క్యూట్ -దట్టమైన పొగలతో రోగులు భయాందోళన -పరుగులు తీసిన రోగుల బంధువులు, సురక్ష ప్రాంతానికి రోగులను తరలించిన సిబ్బంది -దగ్ధమైన కంప్యూటర్లు, టేబుళ్లు -సుమారు 45 మందికి తప్పిన ప్రమాదం

విశాఖపట్నం , నవంబర్ 29 ప్రభాతవార్త

కేజిహెచ్ కార్డియాలజీ విభాగం క్రిందఅంతస్తులో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. తక్షణమే అధికారులు రోగులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొని ఏసీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 10వ పేజీలో

## మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌వన్నీ
# అసత్య ఆరోపణలే..

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విషం చిమ్ముతున్నారు -బినామీల భూములు పోతున్నాయనే ఈ ఆరాటం -ఆధారాలతో మాజీ ఎమ్మెల్యే బండారం బయటపెట్టిన సెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు


10లో

## నిడమర్రు గ్రామంలో
# కెనరా బ్యాంక్ కొత్త శాఖ ప్రారంభం



10లో

## గూగుల్‌తో ఐటీలో కొత్త శకం

మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా


10లో

## గీతం వేదికగా "లాసా" 13వ అంతర్జాతీయ సమావేశాలు



విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా డిసెంబర్ 19 నుంచి 20వ తేదీ వరకు లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్ వెల్లడిరచారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన తెలియజేశారు. లాసా ఉపాధ్యక్షుడు డా.జె.మహేష్‌కుమార్, కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.శక్తి దేవన్, సమావేశాల కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహాసిన్, కన్వీనంల్‌లు డాక్టర్ నేమాని హరిశంకర్, డా.నితిన్ యాదవ్ సమక్షంలో అంతర్జాతీయ సమావేశాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔషధ పరిశోధనలలో భాగంగా శాస్త్రవేత్తలు జంతువులపై జరిపే పరిశోధనలకు సంబంధించి దేశంలో లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) క్రియాశీల పాత్రపోషిస్తోందని, ప్రస్తుతం దేశంలో దాదాపు 1300 మంది శాస్త్రవేత్తలు లాసాలో జీవిత సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లాసా వార్షిక సదస్సులను, సమావేశాలను నిర్వహిస్తోందని, ఇందులో వివిధ దేశాల నుంచి శాస్త్రవేత్తలు పాల్గొని నూతనంగా వస్తున్న శాస్త్ర, సాంకేతిక అంశాల పై చర్చలు జరుపుతారని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 19-20 తేదీలలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీతో సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సమావేశాలకు దేశ విదేశాల నుంచి ముఖ్యంగా అమెరికా, యుకె, సింగపూర్, ఇటలీ, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి జంతు శాస్త్రవేత్తలు, ఔషధరంగ నిపుణులు, వెటర్నరీ సైన్స్ పరిశోధకలు మరియు దేశంలోని కేంద్ర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు మొత్తం 600 మందికి పైగా ప్రతినిధులు, 100 వలంటీర్లు పాల్గొనున్నారని వారు తెలిపారు. ఈ ఏడాది జరిగే అంతర్జాతీయ సదస్సు యొక్క థీమ్ "డ్రగ్ డిస్కవరీ మరియు ట్రాన్స్‌లేషనల్ రీసెర్చిలో జంతు అధ్యయనాల నుండి ఫర్ క్లీనికల్ అంతర్దృష్టులు అని తెలిపారు. ఈ సమావేశాల ద్వారా ఔషధ పరిశోధనలలో ఉపయోగించే జంతువుల ఆరోగ్యం, సంక్షేమం, నైతికత మరియు నియంత్రణ అంశాలు వంటి ముఖ్య విషయాలను ప్రయోగాత్మక లాబొరేటరీ ఎనిమల్ సైన్స్‌లో తాజా మరియు ఆధునిక అభివృద్ధులను చర్చించనున్నారు. అదేవిధంగా ముందస్తుగా డిసెంబర్ 18న మూడు కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు నిర్వహిస్తామన్నారు. ప్రీక్లినికల్, రెగ్యులేటరీ మరియు ట్రాన్స్‌లేషనల్ రీసెర్చి రంగాలలో పని చేస్తున్న లాసా సభ్యులు, ప్రముఖ నిపుణులు, పరిశోధకులకు తమ ఆవిష్కరణాత్మక అన్వేషించేందుకు మరియు డ్రగ్ డిస్కవరీ, డెవలప్‌మెంట్ కీలకమైన, అర్థవంతమైన చర్చలు జరపడానికి, పరిశోధిక విద్యార్థులు, పి.జి.విద్యార్థులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ సమావేశాలు వేదికగా ఉపయోగపడతాయన్నారు.

### జంతువుల రవాణాలో ఇబ్బందులు తొలగించాలి

ఔషధ ప్రయోగాలకు ఉపయోగించే జంతువుల రవాణాలో ముఖ్యంగా విమానాల ద్వారా జంతువులను రవాణా చేయడంలో కొత్త నిబంధనలు అవరోధంగా ఉన్నాయని, రహదారి మార్గ పై ఆధారం పడటంతో ప్రయోగశాలలకు చేరేలోగా జంతువులు మరణిస్తున్నాయని ప్రభుత్వం చొరవ చూపి గతంలో మాదిరి విమానాల ద్వారా జంతువుల రవాణాను పునరుద్ధరించాలని లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.



## కేజీబీవిలో ఫుడ్ ఫెస్టివల్

ఆనందపురం, నవంబర్ 29, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని నేలతేరులో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఆయిల్ లేకుండా, సాల్టు షుగరు తక్కువగా వాడి పుష్కలంగా విటమిన్స్, మినరల్స్ ఇతర న్యూట్రీషియన్స్ ఉండేటట్లు ఫుడ్ ని ఏ విధంగా తయారు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, ఆనందపురం మండల విద్యాశాఖాధికారులు జోగేంద్రనాథ్, గంగరాజు హాజరై విద్యార్థులకు పోషక విలువలు యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఇన్ ఛార్జి ప్రిన్సిపల్ బగ్గం నాగమణి, స్కూల్ కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ, వైస్ చైర్మన్ మంగ అప్పన్న పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఆనందపురం, నవంబర్ 29, ప్రభాతవార్త:



ఆనందపురంలో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో శనివారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు అతిథులుగా పాఠశాల వైస్ చైర్మన్ ప్రొఫెసర్ రేవంత్ విశ్వనాథ, కరస్పాండెంట్ సుమ రేవంత్ ముఖ్య అతిథులుగా ఎన్ ఎస్ టి ఎల్ సంచాలకులు భుజంగరావు హాజరయ్యారు. వీరికి పాఠశాల డిప్యూటీ అకాడమిక్ హెడ్ జయరాజ్, పాఠశాల హెచ్ఎం చిరంజీవిలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల తయారుచేసిన అన్ని విభాగాల ప్రదర్శనలను తిలకించారు. సైన్స్, సోషల్, గణితం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాల నుండి పలు ఎగ్జిబిట్స్ ను విద్యార్థులు ప్రదర్శించారు. వీటన్నింటిని చూసిన వక్తలు వారిని బాల శాస్త్రవేత్తలుగా అభివర్ణించారు. ఇటువంటి సృజనాత్మకత వలన జ్ఞాన సంపద, ఆత్మస్థైర్యం మెరుగుపడుతుందన్నారు. ఇవన్నీ వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులను వక్తలు అభినందించారు.

## పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు



గోపాలపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త:

ప్రకాష్ రావు పేట జీవీఎంసీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయ మాలిని ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బి.శైలజ, రాథో, గౌస్య బేగం, హామీ, మురళి, నిర్మల, రాంబాబు బృందంగా ఏర్పడి, విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పదో తరగతి పరీక్షలకు ఏమేరకు చదువుతున్నారు. వారికి కావాల్సిన మెటీరియల్ సూచనలు, సలహాలు అందించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విజయమాలిని మాట్లాడుతూ పిల్లలు ని తల్లిదండ్రులు ఇంటి వద్ద దగ్గర ఉండి చదివించాలన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్‌కు రివార్డు

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్ కు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రివార్డును అందజేశారు.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటుగా పలు కేసులలో నిందితులను చాకచక్యంగా అరెస్టు చేయడంలో ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ ప్రతిభ కనబరిచారు.. అలాగే ఎప్పటినుండో పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్న పేరుమోసిన నేరస్తులను సైతం సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో శనివారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన క్రైమ్ మీటింగ్ లో నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ కు సీపీ శంఖబ్రత బాగ్చి రివార్డు మంజూరు ఆర్డరును అందజేశారు. సిపి తన ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు ను అందజేయడం పట్ల విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని సిఐ దివాకర్ యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## పెద్ద అకిరెడ్డిపాలెం చెరువు వాకర్స్ పార్క్‌లో మోడల్ లైటింగ్

గాజువాక,నవంబర్ 29,ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డ్ పెద్ద అకిరెడ్డిపాలెం చెరువు వాకర్స్ పార్క్‌లో మోడల్ లైటింగ్ ఏర్పాటు చేసారు. దింతో పార్క్ మొత్తం విద్యుత్ కాంతులతో దర్శనమివ్వడం తో వాకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ గూడివాడ అనుష మాట్లాడుతూ మోడలింగ్ లైట్స్ ఏర్పాటు వలన వాకర్స్ కు ఎంతో ఉపయోగమన్నారు. వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని,68వ వార్డ్ ను ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దడమే తమ లక్ష్యం అని గుడివాడ అనూష లతీష్ అన్నారు.

## జస్టిస్ సూర్యకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ బార్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఎస్. కృష్ణ మోహన్




(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ సూర్యకాంత్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఎస్. కృష్ణ మోహన్ మర్యాద పూర్వకంగా కలిసారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు.మృతుడు పీ.ఎం.పాలెం,ఆర్.హెచ్ కాలనీ కి చెందిన గొంప.జస్వంత్ (20)గా పోలీసులు గుర్తించారు.శనివారం తెల్లవారుజాము సుమారు 12:30 గంటల సమయంలో జస్వంత్ విశాఖ నుంచి పీ.ఎం.పాలెం వైపు ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఈక్రమంలో ఎండాడ దాటి, మహిళా పోలీస్ స్టేషన్ ఎదురుగా వచ్చేటప్పటికి,వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ అతడిని బలంగా ఢీకొట్టింది.?ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,అపస్మారక స్థితిలో ఉన్న జస్వంత్‌ను స్థానికులు హుటాహుటిన కేజీహెచ్ కు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ అతడు మరణించాడు. ?మృతుని తండ్రి దేవుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు,పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ జి. బాలకృష్ణ నేతృత్వంలో ఏఎస్ఐ జె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గూగుల్‌తో ఐటీలో కొత్త శకం

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీ ఐటీలో కొత్త శకం మొదలు కాబోతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ గూగుల్.. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు.. రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్లు కాబోతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతోందని చెప్పారు. గతంలో పెట్టుబడులంటే గుజరాత్, మహారాష్ట్ర, బెంగళూరు, తమిళనాడు, తెలంగాణ వైపు దిగ్గజ కంపెనీలు చూసేవని, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ కారణంగా ఇప్పుడు ఆ రాష్ట్రాలను పక్కన పెట్టి ఆంధ్రా ఎంచుకుంటున్నాయని వివరించారు. సినీ నటులు శ్రీకాంత్, అశోక్ కుమార్ కూడా గంటాతో పాటు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌వన్నీ

మాకవరపాలెం,నవంబర్ 29, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని, స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గణేష్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలనే సదుద్దేశంతో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎంఎస్ఎంఈ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దీనికోసం అధికారులు భూ సేకరణ చేపట్టినప్పుడు, రైతులందరూ స్పీకర్‌పై నమ్మకంతో స్వచ్ఛందంగా తమ భూములను ఇవ్వడానికి ముందుకు వచ్చారని అల్లు నాయుడు స్పష్టం చేశారు. సుమారు ఐదు నెలలుగా ఈ ప్రక్రియ జరుగుతుంటే, రెండు నెలల క్రితం లిస్టులు కూడా ప్రచురించారని, అప్పుడు మాట్లాడని గణేష్ ఇప్పుడు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. భూ సేకరణకు సంబంధించిన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయని, అక్కడ సర్వే సక్రమంగా జరిగిందని స్వయంగా జడ్పీటీసీ భర్త, వైసీపీ నాయకులే మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా అల్లు నాయుడు మీడియాకు చూపించారు. రైతులు సంతోషంగా భూములు ఇస్తుంటే, గణేష్ మాత్రం లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ రైతుల కోసం కాకుండా తన బినామీల కోసమే మాట్లాడుతున్నారని అల్లు నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. భూ సేకరణ పరిధిలో గణేష్‌కు సంబంధించిన బినామీల పేరున సుమారు 38 ఎకరాల భూమి ఉందని, వారికోసమే ఆయన ఈ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా పలువురు బినామీల పేర్లు, వారి సర్వే నెంబర్లతో సహా వివరాలను ఆయన మీడియా ముందు బయటపెట్టారు. గతంలో సర్వే నంబర్ 73లో, మెడికల్ కాలేజీ పక్కన భూముల విషయంలో గణేష్ చేసిన సెటిల్మెంట్లు, అవినీతి ప్రజలకు తెలుసన్నారు. ప్రజలు ఛీకొట్టినా గణేష్‌కు బుద్ధి రాలేదని, ఇంకోసారి స్పీకర్ పై గానీ, అభివృద్ధి పనులపై గానీ నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మాకవరపాలెం మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, సర్పంచ్ నందకిషోర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిడమర్రు గ్రామంలో..

9వ పేజీ తరువాయి ..

మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో కెనరా బ్యాంక్ కొత్త శాఖను ప్రారంభించారు. నిడమర్రు గ్రామప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడానికి దగ్గరలో బ్యాంక్ ఓపెన్ చేయడం జరిగిందదని బ్యాంకు అధికారులు వివరించారు. నిడమర్రు ప్రజలు మన కెనరా బ్యాంక్ లో జీరో బాలన్స్ అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు. హౌసింగ్ లోన్, వెహికల్ లోను అన్ని బ్యాంకులతో పోల్చుకుంటే మన కెనరా బ్యాంకులో అతి తక్కువ వడ్డీ రేటుకే లభిస్తుంది. ప్రజలందరూ కెనరా బ్యాంక్ సేవలను వినియోగించవలసిందిగా బ్యాంకు మేనేజర్ కే ప్రశాంత్ తెలిపారు. రాజధాని కి దగ్గరలో మంగళగిరి మండలం లో కెనరా బ్యాంకు ఓపెన్ చేసినందుకు రాజధాని రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. నిడమర్రు గ్రామంలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరూ కెనరా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుచున్నామని జనరల్ మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమానికి గుంటూరు కెనరా బ్యాంకు ఏజీఎం డి.రాజకుమార్. పలువురు డిఎం లు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సముద్రిక ఆడిటోరియంలో ..

9వ పేజీ తరువాయి ..

రిటైర్డ్ సిబ్బంది హాజరయ్యారు. బ్యాండ్ కచేరి వారి అసాధారణ ప్రదర్శనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్‌తో పాటు కుమారుడు అకీరా కూడా పాల్గొన్నారు.

## జనవరిలో పలు రైళ్లు తాత్కాలిక రద్దు

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త:

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో గోదావరి-రాజమండ్రి, రాజమండ్రి-కడియం సెక్షన్లలో ఆధునీకీకరణ నిర్మాణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జనవరిలో పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని వాల్తేరు సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. జనవరి 27న తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్ (17480), 28న పూరి-తిరుపతి (17479), తిరుపతి-విశాఖ డబుల్ డెక్కర్ (22708)బీ 28, 29 తేదీల్లో విశాఖ-లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12805), మచిలిపట్నం-విశాఖ ఎక్స్‌ప్రెస్ (17219)బీ 29న విశాఖ-తిరుపతి డబుల్ డెక్కర్ (22707), 29, 30 తేదీల్లో లింగంపల్లి-విశాఖ జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12806), విశాఖ-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (17220), 28, 30 తేదీల్లో గుంటూరు-విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17239), 29, 31 తేదీల్లో విజయవాడ-విశాఖపట్నం రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12718), విశాఖపట్నం-విజయవాడ రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12717), విశాఖ-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17240), రాజమండ్రి-విశాఖ మెము పాసింజర్ (67285), విశాఖ-రాజమండ్రి మెము పాసింజర్ (67286), జనవరి 31న గుంటూరు-విశాఖ డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22876), విశాఖ-గుంటూరు డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22575) రద్దు కానున్నట్టు పేర్కొన్నారు.

## క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా నిఘా పటిష్టం చేయండి

**అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించండి -విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలి -రౌడీ షీటర్ల కార్యకలాపాలపై దృష్టి సారించండి -పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి -క్రైమ్ రివ్యూ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీసు కమీషనర్ డా.శంఖ బ్రత బాగ్చి కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన అక్టోబర్ నెల రివ్యూ మీటింగ్‌లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు.నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్డీపిఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఎటువంటి ఎన్డిపిఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు.ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీపీ బాగ్చి పూర్తిగా సమీక్షించారు. పోలీస్ స్టేషన్లో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు.ఆయన ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి బాగ్చి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్ ను పూర్తిగా లా అండ్ ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు.సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు.ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు,పొక్సో కేసుల పైన ఆరా తీశారు. కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు.నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు.ఈ సమావేశంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) లతా మాధురి, నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు, ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీహెచ్ కార్డియాలజీ విభాగంను ..

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త



కెజిహెచ్ కార్డియాలజీ విభాగంలో షార్ట్ సర్క్యూట్ జరిగే నేపథ్యంలో.. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. స్థానిక అధికారులతో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఏదైనా ప్రమాదంలో లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత వైద్యాధికారి వాణి కి తెలిపారు. వైద్యులు కానీ, సిబ్బంది కానీ నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వైద్య రంగానికి అనేక విధాలుగా కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తున్నప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలియజేశారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక నియోజకవర్గ నేతలు శివ ప్రసాద్ రెడ్డి, జీకే, వార్డు అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, ఏఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యాంగారు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చే నెల 5న మెగా పేరెంట్ టీచర్ మీట్

పాడేరు, నవంబర్ 29,ప్రభాతవార్త:

2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో అన్ని ప్రభుత్వ సంబంధిత ప్రైమరీ పాఠశాలు, సెకండరీ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5న మెగా పేరెంట్ టీచర్ మీట్ (ఏం.పిటిఎం)ను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ వెల్లడించారు. పాఠశాలలు, జూనియర్ కళాశా లల్లో పండగ వాతావరణం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన వివరించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి గాను జరిగిన ఫార్మేటివ్ అసె స్మెంట్, సమ్మేటివ్ అసెస్మెంట్ లా పరీక్షల ఫలితాలు, పురోగతిపై తల్లిదండ్రులకు వివరించి వారిలో అవ గాహన కల్పించనున్నామన్నారు. ప్రతి విద్యార్థుల ప్రతిభ, అనుమానాల నివృతిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి క్లాస్ రూమ్ లో సమీక్షిస్తారని అయన తెలిపారు. సెకండరీ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి, మెంటల్ హెల్త్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అంటూ అంశాలపై తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.

### 202.19 కోట్లతో కాఫీ ప్రాజెక్ట్ మంజూరు..

ఏజెన్సీ ప్రాంతాల్లో పండిన అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని, దానికి తగినట్లుగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. రాబోయే సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు కాఫీ ఉత్పత్తులపై కార్యాచరణ ప్రణాళికతో ప్రభుత్వం జీవో రూపంగా విడుదల చేసిం దని కలెక్టర్ తెలిపారు. అల్లూరి జిల్లా గాను కాఫీ ప్రాజెక్ట్ నిమిత్తం 202.19 కోట్ల మంజూరు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్ ఏజెన్సీ 11 మండలాల్లో లక్ష ఎకరాలు అదనపు కాఫీ తోటలు పెంపకం, అలాగే 75 వేల ఎకరాలలో 30 సంవత్సరాలు దాటిన కాఫీ మొక్కలను తొలగించి, గ్యాప్ ఫీలింగ్ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమని శ్రీ పూజ, జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీరావు,సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, జిల్లా హార్టికల్చర్ అధికారి పాల్గొన్నారు.

## వ్యాపార అభివృద్ధికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన వ్యాపార అభివృద్ధి సహాయక స్కీంలను పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఏపీ చాంబర్స్ నిర్వహించిన ఎంఎస్ఎంఈ టీం (ట్రేడ్ ఎనేబుల్‌మెంట్ అండ్ మార్కెటింగ్ ఇనిషియేటివ్) వర్క్‌షాప్‌లో మాట్లాడిన ఆయన, అనేక సంస్థలు మంచి ఉత్పత్తులు తయారు చేస్తున్నప్పటికీ మార్కెటింగ్ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వ్యాపార ప్రగతికి పెద్ద అవకాశాలవైపు నడిపిస్తాయని, పారిశ్రామిక వేత్తగా ఎదగాలంటే రిస్క్, స్పష్టత, నిరంతర కృషి అవసరమని సూచించారు. సిరిపురంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను మెంటార్‌షిప్, ఇన్క్యుబేషన్ కోసం వినియోగించి కొత్త ఆలోచనలను సాధ్యమైన వ్యాపారాలుగా తీర్చిదిద్దుకోవాలని ఆవిష్కర్తలకు ఆయన సూచించారు. ఈ వర్క్‌షాప్ ను ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎస్ఐసీ) సంయుక్తంగా నిర్వహించాయి. ఎంఎస్ఎంఈలకు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఒఎన్‌డీసీ)ను పరిచయం చేసి వారి డిజిటల్ ప్రాధాన్యతను పెంపొందించడం దీని లక్ష్యం. ఎన్ఎస్ఐసీ హైదరాబాద్ జోనల్ జనరల్ మేనేజర్ ఐ.వి.సురేష్‌బాబు కీలక సహాయక పథకాలను వివరించారు. సాంకేతిక నిపుణులు ఒఎన్‌డీసీ ఆన్‌బోర్డింగ్ విధానం, ఆపరేషనల్ మార్గదర్శకాలు, ఆన్‌లైన్ విక్రయ విధానాలను వివరించారు. తక్కువ ఛార్జీలు, పారదర్శక ధరకల్పన, పేటీ ఎం, స్నాపీడీల్, మీషో, టాటా నియు వంటి ప్లాట్‌ఫారమ్‌లతో ఇంటిగ్రేషన్ వంటి ఓఎన్‌డీసీ ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ నెట్‌వర్క్ చిన్న వ్యాపారాలకు విస్తృత మార్కెట్ అవకాశాలను అందిస్తుందని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన సుమారు 400 మంది పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేజిహెచ్‌లో..

9వ పేజీ తరువాయి ..

ఈ ప్రమాదం జరిగి ఉంటుందని వారు ప్రాథమిక అంచనాకి వచ్చారు. ఉదయం సుమారు 9.30 గంటల ప్రాంతంలో కార్డియాలజీ డిపార్టుమెంట్‌లో డేటా ఎంట్రీ గది నందు మంటలు వచ్చాయి. అక్కడ ఉన్న సిబ్బంది అగ్ని మాపక అధికారులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ ఘటనలో ఒక ఏసీ రెండు కంప్యూటర్లు పూర్తిగా దగ్ధమైయ్యాయి. ఈ తరుణంలో అక్కడ చికిత్స పొందుతున్న 43 మంది రోగులను వేరే వార్డులలోకి తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. కేజీహెచ్ లో చోటు చేసుకుంటున్న వరుస సంఘటనలపై రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కార్డియాలజీలో అగ్ని ప్రమాదం జరగడంతో రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అక్కడకి చేరుకొని పరిస్థితిని సమీక్షించి రోగులకు ధ్యైర్యం చెప్పారు.

## మాతృ మరణాలు జరగకుండా చూడవలసిన బాధ్యత

9వ పేజీ తరువాయి ..

అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన మాతృ మరణాలపై డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలేన్స్, రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత సెప్టెంబర్ నెలలో జరిగిన రెండు మాతృ మరణాలు, కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలో ఒక మాతృ మరణం, నక్కవానిపాలెం పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో ఒక మాతృ మరణంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇకపై మాతృ మరణాలు సంభవిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొంటామన్నారు. హైరిస్క్ గర్భిణీలు ప్రసవానికి వస్తే కాలయాపన చేయకుండా వెంటనే వైద్య సహాయం అందించాలని, అవసరమైతే కేజీహెచ్‌కి కాని వీజీహెచ్‌కి కాని రిఫర్ చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జగదీశ్వరరావు మాట్లాడుతూ, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఆడపిల్లలకు కౌమారదశ నుంచి జరిగే మార్పులపై అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు గర్భాధారణ నుంచి అవగాహన కల్పించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి టీకాలు, పోషకాహారం మొ" ఆరోగ్య సేవలను అందేటట్లు చూడాలని తెలియచేశారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు బర్త్ ప్లానింగ్ సక్రమంగా చేయాలని, ఆయా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. డా.శంకర్ ప్రసాద్, డీసీహెచ్ఎస్, ఏపీవీవీపీ, డా.ఉషాప్రసాద్, సూపరింటెండెంట్, వీజీ హెచ్, డా.సౌమిని, గైనకాలజిస్ట్, హెచ్ఓడీ, కేజీహెచ్, డా.ఎన్.వి.సమత, విమెన్ హెల్త్ ఆఫీసర్, డా.రాదాకృష్ణ, జనరల్ మెడిసిన్, కేజీహెచ్, డా.బి.శ్రీనివాసరావు, అనస్తీసియా, డా.షర్మిల, గైనకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.టివిఎస్ నాయుడు, బ్లడ్ బ్యాంకు, కేజీహెచ్, డా.టి.అప్పారావు, ఎన్టీఆర్ వైద్య సేవ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్, ఎం.సత్యవతి, డిపిహెచ్ఎన్ఓ, ప్రాథమిక, సామజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు.. కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు: ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త:

దక్షిణ నియో జకవర్గంలో అర్హు లైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు శనివారం జీవీఎంసీ జోన్ - 4 కార్యాలయంలో క్షేత్రస్థాయిలోని అధికారులు , బ్యాంక్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులతో సమావేశం జరిగింది. ఇళ్ల లబ్ధిదారులు బ్యాంక్ అధికారులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. బ్యాంక్ అధికారులు లబ్ధిదారులకు సహకరించి ఋణాలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపిడి పద్మావతి, కూటమి స్థానిక నేతలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో 11 మంది ఉద్యోగుల ఉద్యోగ విరమణ

**ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి -జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూరి**

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త:



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొం దుతున్న ప్రతి ఒక్కరి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హెూదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ ,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు తో కలిసి సన్మానించారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న జోనల్ కమిషనర్ కె.కనక మహాలక్ష్మి, మజ్దూర్ బి.పైడిరాజు, పి.హెచ్ వర్కరు బి.అప్పారావు, 8 మంది పొరుగు సేవ పీహెచ్ వర్కర్లు తో కలిపి మొత్తం 11 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. జీవీఎంసీ అదనపు కమిషనర్లు చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.12 లక్షల 87 వేల రూపాయలను అందించి పూలమాలలతో సత్కరించి, నూతన వస్త్రాలను, జ్ఞాపికలతో అభినందించి సన్మానించారు.




## పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తాం:చోడవరం ఎమ్మెల్యే

**రావికోడవరం,నవంబర్ 29, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేద ప్రజలకు ఇల్లు స్థలాలు, ఇల్లును నిర్మించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. శనివారం బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో కూటమి నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మాణం కోసం బేస్మెంట్ ,లెంటల్ లెవెల్, వరకు నిర్మించిన, నిర్మించి కాకపోయిన ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పక్కా ప్రణాళికతో వడ్డాదిలో గృహ నిర్మాణాన్ని చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉప ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, శ్రీరామ్ మూర్తి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడాపోటీలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు శనివారం మండలస్థాయిలో పురుష ఉపాధ్యాయులకు గొడిచర్ల హైస్కూల్ కేంద్రంగా ఖోఖో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ప్రతిపాఠశాల నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు ఈ క్రీడాపోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.మొత్తం మండలస్థాయిలో 35 మంది ఉపాధ్యాయులు పోటీలలో పాల్గొన్నగా క్రీడా మైదానమంతా చప్పట్లు,కేరింతలతో మారుమ్రోగింది .వీరిలో గెలుపొందిన ఉపాధ్యాయులు డిసెంబరు నెల 9 వ తారీఖున డివిజనల్ స్థాయిలో తమ సత్తాను నిరూపించుకోనున్నారు.ఈ పోటీలు ఉపాధ్యాయులలో మరింత జోష్ నింపుతుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు .డివిజనల్ స్థాయిలో నిర్వహించనున్న పోటీలకు కెప్టెన్ టీం లీడర్ గా గొడిచర్ల హైస్కూల్ హెచ్.ఎమ్ సత్యకుమార్,వైస్ కెప్టెన్ గా దొర వ్యవహరించనున్నారు.ఈ పోటీలలో మండల అదనపు విద్యాశాఖాధికారిరుత్తల నాగన్నదొర, దేవవరం హెచ్.ఎమ్. వేమగిరి నూకరాజు, హెచ్.ఎమ్ సత్యకుమార్ పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన సూర్యచంద్ర

**నర్సీపట్నం,నవంబర్ 29,(ప్రభాతవార్త**



జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఐఎన్ఎస్ సముద్రికలో తూర్పు నౌకాదళ ఏర్పాటు చేసే కార్యక్రమానికి హాజరయ్యేందుకు శనివారం మధ్యాహ్నం విశాఖ ఎయిర్ పోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాది హరినాద్ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి .!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లా పలాస కు చెందిన షేక్ తాజువుద్దీన్ (36) బైక్ పై వేంపాడు గ్రామం నుంచి జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా అదుపుతప్పిన లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తాజువుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సన్నిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్ని వర్గాలకి న్యాయం చేయండి.. లేకపోతే పనులను అడ్డుకుంటాం.!

### - రాష్ట్ర వైకాపా కార్యదర్శి వీసం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ లో అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో అంగీకారానికి వస్తే ఈనాడు ముందుకొచ్చిన అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, ఈ విధంగా చేస్తే పనులను అడ్డుకుంటామని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఉదయం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మూడు నెలల క్రితం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ లో భూములు ఇచ్చిన రైతులకు మిగతా వర్గాల వారికి న్యాయం చేస్తామని చెప్పారని, కానీ ఈనాడు అక్కడ జరుగుతున్న పనుల్లో ఆయా గ్రామాలు ప్రజలకు ఎటువంటి అవకాశం కల్పించకుండా వివరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని రామకృష్ణ అన్నారు. రైతులతో పాటు యాదవులకు నష్టపరిహారం ఇవ్వాలని, మత్స్యకారులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ,వృత్తిదారులను ఆదుకోవాలని, ఆనాడు చెప్పడం జరిగిందని ,ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్, స్టీల్ ప్లాంట్ నిర్వాహకులు హామీ ఇచ్చారని, కానీ ఆ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. దానికి నిదర్శనం మూడు నెలలు గడుస్తున్నా ఈ ప్రాంతంలో పనులు విషయం లో ఎవరిని భాగస్వాములు చెయ్యకపోవడమేనని ఇది దారుణమని అన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్వాహకులు హైదరాబాదులో ఉండి టెండర్లు పిలుసుకొని పనులు చేపట్టడం దారుణమని, ఈ ప్రాంత ప్రజలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నచ్చిన వాళ్ళకి పనులు కల్పిస్తే చూస్తూ ఊరుకునేది లేదని రామకృష్ణ హెచ్చరించారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలగా ఈశ్వరరావు, పొడగట్ల పాపారావు, సురకాసుల గోవిందు, తల్ల భార్గవ్ ,గంటా తిరుపతిరావు,పిక్కి తాతీలు, నున్న సత్తికొండ తదితరులు ఉన్నారు.

## శ్రీరాంపురంలో పౌర హక్కుల అవగాహన సదస్సు

**పాయకరావుపేట,నవంబర్ 29, ప్రభాతవార్త**



ఆధునిక సమాజంలో అసలు కుల వివక్ష అనేది కనపడకుండా చూడాలని స్థానిక తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరరావు పిలుపునిచ్చారు.ప్రతీ నెలా ఆఖరు పని దినం నాడు నిర్వహించే పౌర హక్కుల సమీక్షా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో గల ఎస్సీ కాలనీలోని సామాజిక భవనంలో నిర్వహించిన పౌర హక్కుల (సివిల్ రైట్స్) సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయన గ్రామంలో అగ్రవర్ణాల నుంచి ఎక్కడైనా కుల వివక్ష సహా రెండు గ్లాసుల విధానం తదితర కుల నిర్మూలన సమస్య తలెత్తుతుందా అని కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై స్పందించిన కాలనీవాసులు అటువంటి అసాంఘిక, కుసంస్క ృతి సమస్యలు గ్రామంలో ఎక్కడ తలెత్తలేదని సమాధానం ఇవ్వడంతో ఆయన తన సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు పౌరహక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు.కుల వివక్ష, నిర్మూలనలో భాగంగా హరిజన బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సివిల్ రైట్స్ అవగాహన సదస్సులను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఇందులో భాగంగా ఆ గ్రామంలోని దళిత వాడలో ఉన్న డ్రైనేజీ సమస్య సహా వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు తాహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఆయ నపంచాయతీ అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహసిల్దార్ మహేశ్వరరావు కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ త్రినాధరావు, సాంఘిక సంక్షేమ వసతి గృహం అధికారి కె.నాగార్జున, వీఆర్వో నూకరాజు సహా ప్రజా ప్రతినిధులు,కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

# కస్తూరిబాయి పాఠశాలలో అర్ధరాత్రి భోజనాలు..ఉలిక్కిపడ్డ..యంత్రాంగం

**- అధికార పార్టీ నాయకులు పాఠశాలలో వేరువేరుగా విచారణ... వెలుగు చూసిన నియంతృత్వం**

**గొలుగొండ నవంబర్ 29, ప్రభాతవార్త**





అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో ఉన్న కస్తూరిబాయి పాఠశాలలో విద్యార్థులకు అర్ధరాత్రి భోజనాలుపై అధికార యంత్రాంగం తో పాటు.. అధికార పార్టీ నాయకులు ఉలిక్కిపడ్డారు. శుక్రవారం రాత్రి విద్యార్థులకు 7 గంటలకు భోజనం వడ్డించాల్సి ఉండగా రాత్రి 11 గంటలకు దాటాక భోజనం పెట్టారు. విషయం తెలుసుకుని వివరాలను మీడియా గ్రూపులో వెల్లడించారు. ఈ విషయంతో జిల్లా యంత్రాంగం, రాష్ట్ర స్థాయి అధికారులు అసలేం జరిగిందో అని ఆందోళన చెందారు. అధికార పార్టీ నాయకులు ఈ విషయాన్ని తెలుసుకొని శనివారం సాయంత్రం సందర్శించారు. అప్పటికే మండల విద్యాశాఖ అధికారి వన్ సత్యనారాయణ పాఠశాలలో విచారణ చేపట్టారు. మండల ఇన్చార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తో కలిసి మండల పార్టీ అధ్యక్షులు చిటికెల తారక వేణుగోపాల్, మాజీ అధ్యక్షుడు అడిగారు అప్పలనాయుడు, చోద్యం సర్పంచ్ ఆధపరెడ్డి గోపాలకృష్ణ, గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్,జోగుంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, విద్యా కమిటీ చైర్మన్ పట్టాలుతో కలిసి పాఠశాలల సందర్శించి జరిగిన సంఘటనపై ప్రత్యేక అధికారి గుడ్ల సుధారాణి, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్ధరాత్రి భోజనం వడ్డించడంపై పలు రకాలుగా ఒకరిపై ఒకరు అప్పటి ఇన్చార్జిగా వ్యవహరించిన సిబ్బంది, వంట సిబ్బందిపై ఒకరిపై ఒకరు నెట్టుకునే ప్రయత్నం అక్కడ జరిగిన సంభాషణ బట్టి అర్థమయింది. వంట సిబ్బంది గత కొన్ని నెలలుగా సుమారు ఏడాది పాటుగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వాళ్ళు మార్లు విద్యా కమిటీ దృష్టికి తీసుకువచ్చిన పని విధానంలో మార్పు రాలేదని స్పష్టమైంది. పాఠశాలలో ఏం జరుగుతుందో ఈ ఒక్క విషయంతో అన్ని వివరాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కస్తూర్బా ఈ పాఠశాలలో 275 మంది వివిధ తరగతులు పిల్లలు ఉండగా వారికి మెనూ అమలు జరగలేదని ఈ అర్ధరాత్రి భోజనాలతో వెలుగులోకి వచ్చింది. ప్రత్యేక అధికారి నియంత్రణ పోకడలతో సిబ్బంది పూర్తిగా బంధన దండనలతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని స్పష్టమైనది. ఇక విద్యార్థుల పరిస్థితి చెప్పనక్కరలేదు. శనివారం ఉదయం జరిగిన విచారణలో విద్యాశాఖ అధికారులు నామాత్రంగా విచారం చేపట్టి ప్రత్యేక అధికారి తప్పిదం లేనట్టుగా చూపించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిసింది. ఒక అధికారి నియంత్రణలో లేకుండా సహాయ సిబ్బంది ఉండరు కదా ఈ అధికారి చెబుతున్న మాటలకు అక్కడ జరుగుతున్న అంశాలు పూర్తిగా నియంతృతంగా ఉన్నాయని విషయంలో వెల్లడైందని నాయకులు తెలిపారు. ఈ విషయాలన్నీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కొరుప్రోలు నివాసరావు వీరితో పాటు కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఓర్వలేక అయ్యన్నపై విమర్శలా...

**మాకవరపాలెం నవంబర్ 29 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలంలో పారిశ్రామిక అభివృద్ధిని చూసి ఓర్వలేక అయ్యన్నపాత్రుడుపై మాజీ ఎమ్మెల్యే విషం చిమ్ముతున్నారని మాకవరపాలెం శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ మేరకు తామరం టిడిపి నాయకులు ప్రభాకర్ రాజు నివాసం వద్ద మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు అధ్యక్షతన మండల ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. రాచపల్లి రెవెన్యూ పరిధిలోని 737 సర్వేనెంబర్ లో ఇటీవల ప్రభుత్వ సర్వే చేసి ఆకమిత రైతుల జాబితాను సిద్ధం చేసిన విషయం తెలిసిందే. దీనిపై అక్రమ రైతులతో కలిసి రాచపల్లిలో నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పారిశ్రామిక అభివృద్ధికి అయ్యన్న ఆదేశాలతో 406 ఎకరాల కొండాపోరంబోకు భూమిలో 486మంది రైతులు సాగులో ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. సాగు రైతులను గుర్తించిన జాబితాను రాచపల్లి గ్రామసభలో రైతుల సమక్షంలో జాబితాను ఆమోదించారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం పత్రికా సమావేశం నిర్వహించి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో అనుచరులు బినామీ పేర్లతో రైతు జాబితాలో చేర్చారని ఆరోపణ చేయడంలో వాస్తవం లేదన్నారు. శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ తమ అనుచరుల పేరున బినామీ పేరు సృష్టించారంటూ మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. రెండు పంచాయతీల చెందిన సర్పంచులు బినామీ పేర్లతో కోట్లాది రూపాయల కాజేసేందుకు కుట్ర జరిగిందని విమర్శించడం పట్ల మండల టిడిపి తీవ్ర స్థాయిలో స్పందించింది. దీనిపై శనివారం మండల టిడిపి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పై తీవ్రస్థాయిలో రామునాయుడు విరుచు కుపడ్డారు. మాకవరపాలెం మండలం రాచపల్లి ఏరియాలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి చూసి ఓర్వలేక పెట్ల గణేష్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారంటూ నాయుడు దుయ్యపట్టారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో మాకవరపాలెం పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతుందన్న విషయం తీర్ణించుకోలేని స్థితిలో మాజీ ఎమ్మెల్యే ఉన్నారని, ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. 73 సర్వే నెంబర్లు మెడికల్ కళాశాల సమీపంలో భూములు సెటిల్మెంట్లు,చేసి అవినీతికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే ను ప్రజలు బుద్ధి చెప్పి పక్కన పెట్టిన విషయం మరిచిపోరాదన్నారు. గ్రామసభలో వైసిపి నాయకులు జడ్పిటిసి భర్త పెట్ల భద్రాచలం భూసేకనికి అనుకూలంగా రైతుల తరఫున మాట్లాడిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు పై విమర్శలు తగ్గించుకొని నాయకుడిగా గౌరవం నిలబెట్టుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో భీమబోయిన పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ టిడిపి నాయకులు రుత్తల వెంకటేశ్వరరావు (జమిందార్)అడిగర్ల శ్రీనివాసరావు, ఏక రాము, రామన్నపాలెం,రాచపల్లి, ఎంకయ్యపాలెం, జి,వెంకటాపురం తదితర గ్రామాల్లో చెందిన రైతులు పాల్గొన్నారు.

## బినామీ పేర్లతో భూదోపిడికి సిద్ధం

### - మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం,నవంబర్ 29,ప్రభాతవార్త**



వంద కోట్లు రూపాయలు విలువ చేసే 400 ఎకరాల ప్రభుత్వ భూమిని భూదోపిడి చేసేందుకు టీడీపీ సర్పంచ్లు తెర లేపారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. నర్సీపట్నం వైసీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.మాకవరపాలెం మండలం రాచపల్లి రెవెన్యూ పరిధిలోని పరిశ్రమలు వస్తుండడంతో ఇదే అదుసుగా కూటమి నాయకులు బినామీ పేర్లతో భూదోపిడికి పాల్పడుతుంటే ఈ భూదోపిడీకి రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలు అందించి అవినీతి చర్యకు పాల్పడుతున్నారని తెలిపారు. తూతూ మంత్రంగా గ్రామసభ నిర్వహించి, పరిశ్రమల పేరుతో అధికార యంత్రాంగం అండదండలతో భారీ భూదోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. పరిశ్రమల కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరహారం పూర్తిగా చెల్లించడం లేదని మార్కెట్ ధర కంటే సగం ధర చెల్లించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం జగన్ ప్రభుత్వం చెల్లించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సర్వేశ్వరరావు, మాకవరపాలెం పార్టీ అధ్యక్షులు చిటికెల వెంకటరమణ, మాజీ ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, మాజీ పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బొడ్డు గోవిందు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం.. ఎమ్మెల్యే

**ఎలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త**





నియోజవర్గం అచ్చుతాపురం మండలం పూడిమడక గ్రామంలో పీఎంఎంఎస్ వి పథకం లో భాగంగా మత్స్యకారులకు ఓ బి ఎం ఇంజన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా ఇంజన్ల పంపిణీ చేస్తున్నామని అన్నారు. మత్స్యకారులను ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తుందన్నారు. త్వరలోనే పూడిమడకలో జెట్టి నిర్మాణం పూర్తవుతుందన్నారు. మత్స్యకారుల కు వారి జీవన విధానమైన వేటకు సంబంధించిన వస్తువులపై రాయితీలతో ఇస్తున్నామన్నారు. నేడు రాయితీపై ఓబిఎమ్ ఇంజన్లు అందజేయడానికి సమకూర్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొన్నిదల పవన్ కళ్యాణ్ కు మత్స్యకారుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వ్యాపారం చేసే మహిళలు రిజిస్ట్రేషన్ జాబితాలో ఉండాలి- ఏపీఎం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం లో బ్యాంకు ద్వారా రుణాలు పొంది వివిధ వ్యాపారాలు చేస్తున్న మహిళలు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ నివేదికలో నమోదు చేయించుకోవాలని ఏపీఎం శ్రీనివాసరావు సూచించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు శనివారం మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పథకాలు బ్యాంకు రుణాలపై పూర్తిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ హా ర్ధర్యక్, నాగరాజు లు ఉన్నారు.

## ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి..

**ఎలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లోనే కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా బెజవాడ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిందని దీనిలో భాగంగా నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి ఇందులో ఎలమంచిలి నాలుగు మండలాలను కలపడం వ్యతిరేకిస్తూ ఎలమంచిలిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అందరి ఆమోద్యంతో టేబుల్ ఎజెండాలో చేర్చి ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి కలెక్టర్కు వినతిపత్రం సమర్పిద్దామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎప్పటిలాగే తూతూ మంత్రంగా ముగిసిన మున్సిపల్ సమావేశం

**ఎలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త**



పట్టణంలోనే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలు తీర్మానాలను అధికారులు సభ్యులు ముందు ఉంచారు. మున్సిపల్ సమావేశం తూతూ మంత్రము గానే సాగుతుందని చర్చ పట్టణంలో జరుగుతుంది. మున్సిపల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఒకరిద్దరు తప్ప ఇప్పుడికి వచ్చి ఎవరు తమ గొంతును వినిపించలేదు. ఇంకొక రెండు మూడు నెలల్లో మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల తమ పదవి కాలం కూడా పూర్తి అవుతుంది. అసలు ఎలమంచిలి పట్టణంలో ఏమి అభివృద్ధి చేశారు కనీసం చర్చించకుండానే తీర్మానాలను చదివి ఆమోదించామని సమావేశాలను ముగిస్తున్నారు. గత సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కౌన్సిల్ సభ్యులకు వారు ఉన్న వార్డుల్లోని సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకుని అధికారుల వద్దకు మున్సిపల్ సమావేశంలో వాటిని ప్రస్తావించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మునిసిపాలిటీలోని ఇప్పటికీ పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం విశేషం. పట్టణములోనే చాలా వార్డుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీ లేదు. దీనిపై ఒక్కసారి కూడా కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ సమావేశంలో అధికారులు దృష్టికి తీసుకువెళ్లలేదు ప్రశ్నించలేదు. ఏది ఏమైనా రానున్న సమావేశాల్లోనైనా కౌన్సిల్ సభ్యులు తమ వార్డుల్లో ఉన్న సమస్యలపై సమావేశంలో గొంతు వినిపిస్తారని ఆశతో మున్సిపాలిటీ ప్రజల ఆశిస్తున్నారు.

## ఎండోమెంట్ స్థలానికి మున్సిపాలిటీ నిధులతో వైరుతో ఫెన్సింగ్ అవసరమా... మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా...

**ఎలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. మీ సమావేశంలోని అధికారులు సభ్యులు ఆమోదించే తీర్మానాలను చదివి వినిపించారు. దీనిలో భాగంగా పట్టణంలోని వార్డు నెంబర్ ఐదు లో ఉన్నటువంటి రాళ్లచెరువుకు వెళ్తున్న మార్గమునకు రెండు వైపులా వైరుతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయుటకు సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడానికి తీర్మానం చేపట్టారు. దీనిపై మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త అభ్యంతరం తెలుపుతూ ఎండోమెంట్ సంబంధించిన స్థలానికి మున్సిపల్ నిధులు వెచ్చించడమేమిటంటే ప్రశ్నించారు. పట్టణంలోని సన్యాసమ్మ చెరువు వద్ద కొబ్బరి చెట్లు నాటి అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి గేట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది కానీ రాళ్లచెరువు వద్ద బెల్టు షాపు అనధికారిక కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని అక్కడ ఎందుకు ఇంత మున్సిపల్ దానం వెచ్చించడం వల్ల ఏమిటి ప్రయోజనం అని ప్రశ్నించారు. అధికారులు పనులు చేపట్టేటప్పుడు అక్కడ ఉన్న కౌన్సిలర్లు వైస్ చైర్మన్ తో సంప్రదించాలని కానీ ఈ సంప్రదాయం మున్సిపాలిటీలో జరగటం లేదంటూ అన్నారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి స్పందిస్తూ కొబ్బరి చెట్లు నాటిన దగ్గర వాటిని జాగ్రత్త కోసం ఫెన్సింగ్ గేట్ ఏర్పాటు చేయవలసి వస్తుందని అన్నారు.

## ఎలమంచిలి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి... నానాజీ

**ఎలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త**



ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా గొర్లె నానాజీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా మూడు రెవెన్యూ డివిజన్లు గా అనకాపల్లి నర్సీపట్నం నక్కపల్లి రెవెన్యూ డివిజన్ గా చేయుటకు నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసింది. కొత్తగా నక్కపల్లి అని రెవెన్యూ డివిజన్ గా చేస్తూ ఎలమంచిలి మండలం ,మునగపాక మండలం, అచ్చుతాపురం మండలం, రాంబిల్లి మండలం ,ఎస్ రాయవరం మండలం ,నక్కపల్లి మండలం, పాయకరావుపేట మండలం ,ఎనిమిది మండలాలతో కలిపి నక్కపల్లి రెవెన్యూ డివిజన్ గా చేయుటకు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే ఈ ఎనిమిది మండలాలకు ఎలమంచిలి దగ్గరగా ఉంటుంది అంతేకాకుండా ఇక్కడ రెవెన్యూ డివిజన్ కావాల్సిన అన్ని సదుపాయాలు ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్నాయి. ఇక్కడ రైల్వే స్టేషన్, సబ్ కోర్ట్, సబ్ జైల్, ప్రభుత్వ కాలేజీలు ప్రభుత్వ ఆసుపత్రులు అన్నీ కూడా అన్ని మండలాలకు దగ్గరగా ఉన్నవి ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయమని ప్రజా ప్రతినిధులను ప్రజలు కోరుతున్నారు. ఎటువంటి దూర ప్రయాణం లేకుండా ప్రభుత్వ సేవలు అన్ని సునాయసంగా అందుతాయి కావున ఎలమంచిలి రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గ్రామస్థాయిలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి క్యాడర్ విధిగా కృషి చేయాలి

### - ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి సుశాంత్ మిశ్రా

**పాయకరావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**



గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ క్యాడర్ విధిగా కృషి చేయాలని ఏఐసిసి సంయుక్త కార్యదర్శి సుశాంత్ మిశ్రా పిలుపు నిచ్చారు.అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకానికి సంబంధించి పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపే టనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలో పట్టణంలో గల లింగాల కాలనీలోని ఆయన స్వగృహం వద్ద శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఐసిసి సంయుక్త కార్యదర్శి సుశాంత్ మిశ్రా మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత,ఎంపీ రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పాయకరావుపే టనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి మేడా సురేష్, కాంగ్రెస్‌నాయకులు మీసాల సుబ్బన్న, ఉమ్మడి గోవిందు, ఎన్ఎస్ వి సత్యనారాయణ, పోలవరపు అప్పలరాజు,బొంతు రమణ, భాను మూర్తి యాదవ్, మోర్త సింహాచలం,ప్రగడ చక్రధర్,నడిమిల్లి నూకరాజు, కక్కల నూకరాజు, జగన్నాథం కార్యకర్తలు పాల్గొన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/29/2025 11:22 PM Page 1






## అల్లూరి జిల్లా ప్రజల అభిప్రాయ, సూచనలు స్వీకరణ: కలెక్టర్

**పాడేరు,నవంబర్ 29, ప్రభాతవార్త**

పోలవరం జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రాథమిక ప్రకటన జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ప్రిలిమినరీ (అర్ సి నంబర్ 412/2025 అడ్మిన్ 36 27.11.2025 నోటిఫికేషన్) విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ (ల్యాండ్స్ 4) శాఖ ద్వారా జారీ చేసి నజి ఓ అర్ టి నంబర్ .1492, తేది 27.11.2025 ప్రకారం, అల్లూరి సీతారామ రాజు జిల్లాలోగల రంపచోడవరం (8 మండలాలు) మరియు చింతూరు( 4 మండలాలు) రెవెన్యూ డివిజన్ లను కలిసి కొత్తగా "పోలవరం జిల్లా" ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిపాదిత పోలవరం జిల్లా ప్రధాన అంశాలు జిల్లా ప్రధాన కార్యాలయం రంపచోడవరంగా, జిల్లా పరిధిలో ప్రతిపాదించిన రెవెన్యూ డివిజన్లు మరియు మండలాలు రంపచోడవరం రెవెన్యూ డివిజన్ 8 మండలాలు (రంపచోడవరం, దేవిపట్నం, వై.రామవరం, గూర్తేడు. అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి), చింతూరు రెవెన్యూ డివిజన్ 4 మండలాలు (ఎటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం) ఉంటుందని అన్నారు. ఇందు నిమిత్తం ప్రస్తుత నోటిఫికేషన్కు సంబందించి జిల్లాలో నివసించే ప్రజల నుండి అభ్యంతరాలు మరియు సూచనలు ఆహ్వానించబడుతున్నాయిని తెలియజేసారు. వీటిని ఇంగ్లీషు లేదా తెలుగు భాషలో జిల్లా కలెక్టర్ వారికి రాతపూర్వకంగా పంపవచ్చని అన్నారు . ఈ నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుండి 30 రోజులలోపు అభ్యంతరాలు అందచేయాలనీ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.

## మండల టీచర్స్ క్రీడాపోటీలను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖాధికారి

**పాడేరు,నవంబర్29, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా శని,ఆదివారాల్లో జరుగుతున్న టీచర్స్ క్రీడా పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు బ్యాట్ పట్టి బ్యాటింగ్ చేయగా మండల విద్యాశాఖాధికారి ఎం జాన్ బౌలింగ్ చేస్తూ, పాడేరులో ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను ఎస్జిఎస్ సెక్రెటరీ సాధ్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు మాట్లాడుతూ ఈ క్రీడలు పట్ల,, మానసిక ఆరోగ్యం, మనోవికాసం కలుగుతుందని, యూనిటీ,అలవడుతుంది అని ఇది ఒక రిక్రియేషన్ కు ఒక ప్లాట్ ఫామ్ అని వివరిస్తూ అందరు కలసి మెలసి ఆడుతూ,,, మన పాడేరు మండలం నుండి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో కూడా రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలని కోరారు

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు,నవంబర్ 29, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల రూమ్ లో భద్రపరిచి ఉన్న ఈవీఎం గోదాములను వివిధ ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ. ఎస్ .దినేష్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శనివారం ఉదయం ఈవీఎం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్, ఏం వి ఎస్ లోకేశ్వరరావు, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, టిడిపి ప్రతినిధి కె. రాజేష్, బిజెపి ప్రతినిధి కె ఆర్ రావు, వైఎస్ఆర్ సి పి ప్రతినిధి జి.వేణుబాబు స్థానిక రెవెన్యూఅధికారులు, ఎలక్షన్ సూపరిండెండెంట్ లక్ష్మణరావు, ఎలక్షన్ సెల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మావోయిస్టులు బంద్... నిలిచిపోయే బస్సు సర్వీసులు

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త**



ఆదివారం మావోయిస్టులు బంద్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఐదు ఆర్టీసీ డిపోలు పరిధిలో నిలిపివేసే బస్సు సర్వీసులను మేనేజర్లు వెల్లడించారు. ఏలేశ్వరం, నర్సీపట్నం, పాడేరు, రాజమండ్రి, గోకవరం డిపోల నుండి ఏజెన్సీ వైపు బస్సు సర్వీసులు నిలుపుదల చేస్తున్నట్లు డిపో మేనేజర్లు శనివారం తెలిపారు. రాజమండ్రి.. భద్రాచలం, గోకవరం నుండి భద్రాచలం, గోకవరం.. కోట, గోకవరం.. పాతకోట బస్సు సర్వీసులు ఉండవన్నారు. పాడేరు.. రంపచోడవరం, పాడేరు.. భద్రాచలం సర్వీసులు ఉండవని పాడేరు డి.యం తెలిపారు.ఏలేశ్వరం నుండి నర్సీపట్నం, రేవళ్ళ, తాళ్లపాలెం, రాజవొమ్మంగి ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలుపుదల జరుగుతుందని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. మావో యిస్టులు బంద్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో బస్సు తిరగవున్నారు. సోమవారం మాత్రం యధావిధిగా తిరుగుతాయని మేనేజర్ వివరించారు. నర్సీపట్నం.. మారేడుమిల్లి బస్సు సర్వీసులు నిలుపుదల చేసినట్లు డిపో మేనేజర్ అన్నారు.

## టీడీపీ బలోపేత వ్యూహం పరిశీలకులతో కీలక సమావేశం నిర్వహించిన కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,నవంబర్ 29, ప్రభాతవార్త**



అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న పాలకొండ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ ఆర్గనైజేషన్ బలోపేతంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ సాయి బాబా దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత పాలకొండ పరిశీలకులు, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణతో సమావేశమై నియోజకవర్గ టీడీపీ కమిటీల పునర్వ్యవస్థీకరణ, గ్రామ–మండల స్థాయి నాయకత్వ బలోపేతం, బూత్ కమిటీల పటిష్టీకరణపై విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అప్పల నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సుమంత్ నాయుడు, సీనియర్ నాయకులు కొండబాబు తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: జిసిసి డైరెక్టర్ బొర్రా

**పాడేరు,నవంబర్29, ప్రభాతవార్త**



రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తుందని దానిలో భాగంగానే రైతన్న మీకోసం కార్యక్రమం తీసుకొచ్చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు అన్నారు. పాడేరు మండలం తుంపాడ పంచాయతీ గడ్డం పుట్టు గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు హాజరై మాట్లాడారు.గత వైసిపి ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి అప్పులు అధికంగా ఉన్నా సరే వాటిని అధిగమించి రైతుల కోసం చంద్రన్న అన్నదాత సుఖీభవ పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. రైతు వ్యవసాయ పెట్టుబడికి పెట్టుబడి సాయంగా సంవత్సరానికి 20వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సాయంతో కలిపి అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా మొదట రెండు విడతలు ఇవ్వడం జరిగిందన్నారు. మొదట విడతలో పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కలిపి ఏడు వేల రూపాయలు రెండో విడతలో మరో రూ. ఏడువేల రూపాయలు ఇచ్చామని బొర్రా నాగరాజు అన్నారు. కార్యక్రమంలో ఏం.ఎ.ఓ శ్రీనివాసు,తుంపాడ సర్పంచ్ అడపా ఝాన్సీ, కుజ్జెలి సర్పంచ్ గబ్బాడ చిట్టిబాబు,మాజీ సర్పంచ్ ముడవ వెంకటేశ్వర్లు, ఎ ఈ ఓ లు సి హెచ్ పార్వతి,ఏం.సూర్యనారాయణ నాయుడు, విఏఏ వి.రామా జ్యోతి,గిరిజన రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభించిన కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

**అరకులోయ, నవంబర్ 29: ప్రభాతవార్త**

దుంబ్రిగూడ మండలం కిలోగూడ గ్రామంలో ఎన్జీవో సంజీవని చే నిర్వహిస్తున్న చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ సెంటర్‌ని శనివారం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచివని, చాలా ఉపయోగాలు ఉన్నాయని, చిరుధాన్యాలతో అనేక రకాల ఆహారాలు తయారుచేసి వాటిని ప్రజల్లోకి తీసుకురావాలని తెలియజేశారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు బీపీ, షుగర్ లాంటి వ్యాధులతో బాధపడుతున్నారని, బయట లభ్యమయ్యే ఆహార అలవాట్లకు బానిసలు కాకుండా చిరుధాన్యాలచే తయారు చేస్తున్న వంటకాలు అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పర్యాటకులకు సాధారణ ఆహారం కాకుండా ఏజెన్సీ వంటకాలు రుచి చూపించాలని పేర్కొన్నారు. చిరుధాన్యాలచే తయారు చేస్తున్న పలహారశాలను కూడా ప్రారంభించారు. అనంతరం కిలోగూడ గ్రామంలో మంజూరైన హోమ్ స్టేస్ నీ పరిశీలించారు. అక్కడ నుంచి బల్లు గూడ గ్రామంలో విడివికే సెంటర్ విస్తరాకుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి లబ్ధిదారులకు, నిర్వకులకు అభివృద్ధి పరంగా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్‌విఎస్ నంద్,సంజీవని ఎన్జీవో సీఈవో దేవుళ్ళు, వాసన్ ఎన్జీవో సన్యాసిరావు, డిపిఎం ఏపీ సిఎన్ఎఫ్ భాస్కర్ రావు, దుంబ్రిగూడ ఎంపీడీవో, దుంబ్రిగూడ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ దృష్టికి బూదరాళ్ల పంచాయితీ సమస్యలు

**కొయ్యూరు, నవంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ పరిధిలో వివిధ గ్రామాల్లోని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి గ్రీవెన్స్ లో తీసుకెళ్లినట్టు సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సాగిన సంజీవ్, వివిధ గ్రామాల గిరిజనులు తెలిపారు. శుక్రవారం పాడేరులో జరిగిన మీ కోసం కార్యక్రమంలో ఐదు గ్రామాల గిరిజనులతో కలిసి వినతులు అందించామని వార్డు మెంబర్ సంజీవ్ వివరించారు. పంచాయితీ పరిధిలో శిథిలావస్థలో ఉన్న వివిధ పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు చేయాలనీ, అలాగే రోడ్లు లేని గ్రామాలకు తారురోడ్లు మంజూరు చేయాలనీ వివరించడం జరిగింది. నల్లబెల్లి, బి. కొత్తవీధి, బి. సింగవరం, చీడిపల్లి, సూదులపాడు తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి జేకేసిటి చైర్మన్ వితరణ

**చింతూరు నవంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలోని నర్సంగపేట గ్రామానికి చెందిన మడకం దూలయ్య ఇల్లు శుక్రవారం అగ్ని ప్రమాదానికి గురై సర్వం కాలి బూడిద ఐయింది. బాధిత కుటుంబాన్ని జెకేసెట్టి చైర్మన్ జమాల్కర్ పరామర్శించారు ఆ కుటుంబానికి అండద నిలబడ్డారు. ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు, ఇనుప పైపులు మరియు ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశాసి మానవత్వం చాటుకున్నారు. అదే గ్రామానికి చెందిన సోడి శ్రీను తల్లి ఇటీవల మృతి చెందింది. ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5000 రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రములో సల్మాన్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ టీచింగ్.. కాసేపు బ్యాటింగ్...!

**కొయ్యూరు నవంబర్ 29 ప్రభాతవార్త**



ఏపి ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ మరియు స్పోర్ట్స్ నేతృత్వంలో శనివారం మండల కేంద్రంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల1 వేదికగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. మండల ఎంఈఓలు రాంబాబు, ప్రసాద్ అలాగే ఏ టి డబ్ల్యూ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలలో మండలంలో ఉన్న ఆరు క్లస్టర్లలో పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. మండలంలో జరిగినటువంటి క్రికెట్ పోటీలలో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులు డివిజనల్ లెవెల్ లో జరుగు క్రికెట్ పోటీలో పాల్గొంటారని ఎంఈఓ లు రాంబాబు, ప్రసాద్, ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ తెలిపారు.

## రాజవొమ్మంగిలో ఉపాధ్యాయులు క్రీడలు

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన ఉపాధ్యాయ క్రీడలను సర్పంచ్ గొల్లపూడి రమణి ప్రారంబించారు. మండలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని క్రికెట్, త్రోబాల్ ను ఆడటం జరిగింది. మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణ దొర క్రికెట్ ఆట ను ప్రారంభించి ఉత్తేజాన్ని నింపారు. డివిజన్ స్థాయి టీమ్ ఎంపిక కావడం జరిగింది. 13, 14 తేదీల్లో డివిజన్ పోటీలు జరుగుతాయని యం. ఇ. ఓ 2 సూరయ్యరెడ్డి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం, ఆరోగ్యానికి దోహదపడతాయని ఎంపిపి గోము వెంకటలక్ష్మీ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, ఎంపిటిసి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, హెచ్. యం ఆదిలక్ష్మి, విద్యాకమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, పి. డి లు సుజనదొర, పాల్ బాబు, రేష్మ, లక్ష్మణ్, వినోద్, హైమా, అంజలి, రాజ్యలక్ష్మీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో మెనూతీరుపై ఎంపీపీ ఫైర్..

### నాటుసారా నిర్మూలనకు ఎస్సైల విన్నపం.. సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**కొయ్యూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**



ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు రూ.కోట్లు వెచ్చించినా ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూ తీరు సక్రమంగా లేదని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఫైర్ అయ్యారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంఈఓ లు విధిగా ఆశ్రమ పాఠశాలలో పర్యటించి తనిఖీలు నిర్వహించాలని, మెనూ సక్రమంగా అమలు చేసేలా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశానికి ముందుగా దివంగత జడ్పీటిసి, వైసిపి సీనియర్ నాయకుడు వారా నూకరాజు మృతి పట్ల సభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పలువురు అధికార్లు ఆయనకు శ్రద్ధాంజలీ ఘటించి, ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత జడ్పిటిసి వారా నూకరాజు మృతి పట్ల ఆ కుటుంబానికి సభలో పాల్గొన్న వారంతా సంతాపం ప్రకటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని మారుమూల గ్రామాలలో సైతం వీధి, వీధికీ మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా నిర్వహించి అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని, వీటిని తక్షణమే రద్దు చేయించాలంటూ డిమాండ్ చేశారు. ఆయన పిర్యాదు పై స్థానిక ఎస్ ఐ లు స్పందిస్తూ బెల్ట్ షాపులు అక్రమ నిర్వహణ పై సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామాల్లో పెరిగిపోతున్న నాటు సారా తయారీ, విక్రయాలపై స్థానిక ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందించి వాటిని నివారించేందుకు తోడ్పడాలని కొయ్యూరు, మంప ఎస్ ఐ లు కిషోర్ వర్మ, శంకరరావులు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జీవిడి ప్రసాద్ రావు, ఏవో బాలమురళీకృష్ణ, ఏంఈఓలు రాంబాబు, ప్రసాద్, ఏటిడబ్యూఓ క్రాంతికుమార్, డిటి కుమారస్వామి, సిడిపిఓ దేవమణి, ఇంజనీరింగ్ జెయి రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏయి సాయి కృష్ణ, శ్రీవిద్య, విద్యుత్ ఏఈ నాగేశ్వరావు, హౌసింగ్ ఏయి గోవింద్, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల బంధు... అప్రమత్తమైన ఏజెన్సీ ప్రాంతం

**గూడెం కొత్త వీధి, నవంబర్ 29, ప్రభాతవార్త**

మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్కౌంటర్కు నిరసనగా పిలుపునిచ్చిన బందు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వాహన తనిఖీలు నిర్వహించారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతము నుండి మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మావోయిస్టు కార్యకలాపాలు అధికంగా ఆంధ్ర ,ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో ఉన్నందువలన అటువంటి ప్రాంతం నుండి వచ్చే వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని, అలాగే అనుమానితులు ఎవరైనా ఉంటే వారిపై పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు. అలాగే గూడెం కొత్త వీధి మండల పరిసరాల్లో అనుమానితంగా ఎవరైనా సంచరిస్తే సకాలంలో సమాచారం అందించాలని ఆయన కోరారు.

## నాటు పడవ బోల్తా ముగ్గురు గల్లంతు - ఒకరి మృతదేహం లభ్యం

**అనంతగిరి నవంబరు 23, ప్రభాతవార్త**

మండలంలో గల జీనబాడు పంచాయతీ లో గల రాయివాడ జలాశయంలో ఆదివారం నాటు పడవ బోల్తా పడి ముగ్గురు యువకులు గల్లంతు కాగా ఒకరిని స్థానికులు రక్షించారు. వివరాల్లోకెళ్తే అనంతగిరి మండలం, జీనపాడు పంచాయతీ జీనపాడు గ్రామానికి చెందిన ఫారెస్ట్ వాచర్ గా పనిచేస్తున్న గాలి అప్పలరాజు 25, కలప అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం అందడంతో తన స్నేహితులైన జాలాడ ప్రసాదు 25, గంజి జీవన్ 21, దబర రమేష్ 19 లను తోడుగా తీసుకొని నాటు పడవలో రైవాడ జలాశయంలో అవతల ఒడ్డులో గల ఫారెస్ట్ కొండ వద్దకు వెళ్లారు. తన విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో జీనబాడు గ్రామానికి వస్తుండగా ఒడ్డుకు సమీపంలోనే నాటు పడవ బోల్తా పడింది. బోల్తా పడిన వెంటనే జాలాడ ప్రసాదును స్థానికులు రక్షించగా ఫారెస్ట్ వాచర్ గాలి అప్పలరాజు, గంజాయి జీవన్ కుమార్, దబర రమేష్ లు గల్లంతయ్యారు. వీరిలో కొద్దిసేపటికి గంజి జీవన్ కుమార్ మృతదేహం లభ్యం అయింది. మిగతా ఇద్దరు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న అనంతగిరి పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .గల్లంతైన యువకుల కోసం ముహమ్మదంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## మండలంలో జిల్లా మలేరియా అధికారి తనిఖీ

**అనంతగిరి నవంబర్ 29, ప్రభాత వార్త**



మండలంలో జిల్లా మలేరియా అధికారి తులసి శనివారం ఆకస్మాత్తుగా భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మండలంలో వ్యాపిస్తున్న మలేరియా కేసులు పై మలేరియా నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు.మలేరియా పరీక్షలు గూర్చి ల్యాబ్ టెక్నిక్స్ ని అడిగి తెలుసుకున్నారు మలేరియా జ్వర పీడితులకు అందుతున్న సేవలు తీసుకున్న జాగ్రత్తలపై వివరాలు అడిగారు. మలేరియా నిర్మూలనకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని ఆమె ప్రశ్నించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో ఉన్న గొట్లపాడు గ్రామాన్ని ఆమె సందర్శించారు. అక్కడ ఉన్న స్థానిక గిరిజనులతో ఆమె మాట్లాడుతూ మలేరియా నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాళ్లకు వివరించారు. గ్రామంలో ఒక్కరికి మలేరియా పాజిటివ్ వచ్చిన గ్రామంలో అందరూ రక్త పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ నీరు నిలవండకుండా చూసుకోవడం దోమతెరలు విధిగా వాడడం వల్ల మలేరియా కేసులు తగ్గుతాయని ఆమె అవగాహన కల్పించారు. అనంతరం భీంపోలు ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించారు. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆశ్రమ పాఠశాల సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల వల్ల ఏ ఏ వ్యాధులు వస్తాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వార్డును ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందికి తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉషారాణి, ఎన్ యు బి డి సి పి కరస్పాండెంట్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ దొర, టెక్నికల్ సూపర్వైజర్ రామ్ చంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## టిష్యూ కల్చర్, అరటి సాగుపై అవగాహన సదస్సు

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాత వార్త**



గంగవరం మండలం, రాజంపాలెం గ్రామంలో అఖిలభారత పండ్ల తోటల సమన్వయ పథకం, ట్రైబల్ సబ్ ప్లాన్ పథకం ద్వారా టిష్యూకల్చర్, అరటి సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం కొవ్వూరు పరిశోధన సహసంచాలకులు డా. డి వెంకటస్వామి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత పండ్ల తోటల సమన్వయ పథక అవకాశాన్ని వినియోగించుకొని రైతులు వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రంపచోడవరం ప్రాజెక్ట్ హార్టీ కల్చర్ ఆఫీసర్ దేవదానం మాట్లాడుతూ రైతులు ఒకే పంట కాకుండా వివిధ రకాల పంటలను సాగు చేసి లాభాలు పొందాలని అన్నారు. తదుపరి ఎంపిక చేయబడిన రైతులకు ఎకరానికి 1,250 టిష్యూ కల్చర్ అరటి మొక్కలను ఎరువులను జీవ రసాయనాలను, ఆర్క బనానా స్పెషల్, ప్లాస్టిక్ క్రేట్లను పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా అరటి మొక్కలను తీసుకొని సాగు చేసి అధిక లాభాలను పొందిన ఇద్దరు రైతులు గంగవరం మండలానికి చెందిన రైతు బాబ్జి, రాజవొమ్మంగి మండలం కింద్ర కాలనీకి చెందిన గంపా నాగరాజు వారి యొక్క అనుభవాలను ఈ అవగాహన కార్యక్రమంలో మిగిలిన రైతులకు వివరించారు. ఆ ఇద్దరి రైతులను ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం కొవ్వూరు వారిచే జ్ఞాపికలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం కొవ్వూరు నుండి డా. ఏ స్నేహలత రాణి, సీనియర్ శాస్త్రవేత్త (తెగుళ్ల విభాగం) డా. వి శివకుమార్, ఉద్యాన విభాగం మల్లు దొర, ఏ ఈ ఓ దామోదర్, స్వర్ణలత, ఎంపీఈవో, ఐటీడీఏ, విహెచ్ఎ వి ఏ ఏ, 100 మంది రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు ప్రాముఖ్యత

**కొయ్యూరు నవంబర్ 29 ప్రభాతవార్త**



భవన నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలకే అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు ఇంజనీరింగ్ శాఖ జెయి రామకృష్ణ తెలిపారు. రూ. 32 లక్షల నిధులతో నిర్మాణం అవుతున్న మండలంలోని కినపర్తి పంచాయతీ భవన నిర్మాణాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ఉమాశంకర్ తదితరులకు నిర్మాణంలో న్యాణ్యత ప్రమాణాలపై తగు సూచనలు సలహాలు అందించారు. ఇదిలా ఉండగా పంచాయతీ సర్పంచ్ రీమెల శ్రీనివాస్ మాట్లాడుతూ తన హయాంలో పంచాయతీకి అవసరమైన పంచాయతీ భవనం, కమ్యూనిటీ భవనం, అంగన్వాడి భవనాలను సంబంధిత అధికారుల, అలాగే ప్రజా ప్రతినిధుల సహకారంతో మంజూరు చేయించుకోగలిగామని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

## ఏటపాక లో మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడలు..

**ఎటపాక: నవంబర్ 29, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలో నల్లకుంట ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ఉపాధ్యాయులకు క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రాజులు పత్రిక ప్రకటన లో తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు క్రికెట్ (పురుషులకు), త్రో బాల్ (మహిళలకు) క్రీడల్లో పోటీలు జరిగినాయి మండలం నుంచి 16 మంది పురుషులు 12 మంది మహిళలను ఎంపిక చేసి వచ్చే నెల 13 నుండి 14 వరకు రంపచోడవరం డివిజన్ స్థాయి క్రీడలకు పంపనున్నట్లు తెలియజేశారు. ఈ క్రీడలకు నల్లకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల శంకరయ్య వ్యాయామ ఉపాధ్యాయులు నాగిరెడ్డి, రమేష్, కన్నా రావు,లక్ష్మణరావు, క్రిష్ణ వేణి, రాజేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30-11-8exHMNWJQE.qxd:30-11-8exHMNWJQE.qxd 1/1/02 7:59 AM Page 1





## కృష్ణా నదిలో లాహిరి, లాహిరిలో..

### నాగార్జునసాగర్-శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం

### సాయంత్రానికి శ్రీశైలం చేరుకోనున్న లాంచీ..

### దర్శనం అనంతరం మర్నాడు తిరిగి సాగర్‌కు చేరిక

**నాగార్జునసాగర్, నవంబరు 29, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణం ప్రారంభమైంది. శనివారం ఉదయం తెలంగాణ పర్యాటక శాఖ జీఎం మాన్వి, లాంచీ స్టేషన్ మేనేజర్ హరి జెండా ఊపి పడవ ప్రయా ణాన్ని ప్రారంభించారు కృష్ణా నదిలో జల విహారానికి తెలంగాణ పర్యాటక శాఖ సిద్ధమైంది. ఈ మేరకు ప్రయాణికుల కోసం టూర్ ప్యాకేజీలను అందు బాటులోకి తెచ్చారు. శనివారం నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభమైంది. సాయంత్రానికి లాంచ్ శ్రీశైలం చేరుకోనుంది. దర్శనం అనంతరం రేపు మళ్లీ లాంచ్ తిరిగి సాగర్ కు చేరుకొనుంది. టూరిస్టులతో పల్లుణ లాంచ్ బయలు దేరింది. కృష్ణమ్మ పరవళ్లు.. మరోవైపు చుట్టూ కొండలు.. ఇంకొంచెం ముందుకు వెళితే నలమల్ల అడవి అందాలు.. ఒకటి కాదు ఎన్నో ప్రకృతి అందాలు. అదే సమయంలో, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ చేయవచ్చు. ఇందుకోసం తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు టూర్ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. కృష్ణానదిలో లాంచీ ప్రయాణానికి తెలంగాణ టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి 'నాగార్జునసాగర్ టు శ్రీశైలం' లాంచీ ప్రయాణం ప్రారంభం అయింది. కృష్ణానది ఒడిలో.. నల్లమల్ల కొండల పచ్చని ప్రకృతి మధ్యన సాగే 'నాగార్జునసాగర్ టు శ్రీశైలం' లాంచీ ప్రయాణం కోసం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసింది. నాగార్జునసాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు.. ఒకవైపు వెళ్లేవారికి పెద్దలకు 2,000 రూపాయలు.. పిల్లలకు 1,600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. శ్రీశైలం వరకూ....అలాగే సాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3,250 రూపాయలు, పిల్లలకు 2,600 రూపాయలుగా టికెట్లను కేటాయించారు. లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యం లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని పర్యాటక రంగ సంస్థ అధికారులు తెలిపారు. కృష్ణా నదిలో ప్రయాణం ఆహ్లాదకరంగా సాగుతుందని తెలిపారు. ఆసక్తి గల ఉన్న వారు ముందుగా పర్యాటక రంగ సంస్థ వెబ్‌సైట్ ద్వారా కానీ, నేరుగా అక్కడకు వచ్చి బుక్ చేసుకోవచ్చని తెలిపారు.



## ప్రాథమిక హక్కులకు కేంద్ర బిందువు భారత రాజ్యాంగం

### పాట్నా హైకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్‌ను కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (కేఎంఈఎస్) అధ్యక్షులు, పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి శనివారం సందర్శించారు. ఆయనతో పాటు సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరం ఎట్ 150.. సమాచార ప్యానెల్‌లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులకు రాజ్యాంగ ఇతివృత్తాలను ఆకర్షణీయంగా, సమాచారం అందించే విధంగా ప్రదర్శించడానికి చేసిన ప్రయత్నాలను జస్టిస్ నరసింహారెడ్డి అభినందించారు. కేశవ్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ లా (కేఎంసీఎల్) విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ..... భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ చేసిన అద్భుత కృషి ఫలితం భారత రాజ్యాంగమన్నారు. ప్రాథమిక హక్కులను భారత ప్రజాస్వామ్యానికి కేంద్ర బిందువుగా అభివర్ణించారు. పౌరులు తమ ప్రాథమిక విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ఈ హక్కులు అర్థవంతంగా ఉంటాయన్నారు. ఇండియా ఇప్పుడు దాని శాస్త్రీయ, ఆర్థిక విజయాల కోసం మాత్రమే కాకుండా సహనం, బలమైన కుటుంబ వ్యవస్థలు, యోగా వంటి సామాజిక విలువల కోసం కూడా ప్రపంచ గౌరవాన్ని పొందుతోందన్నారు. ప్రతి పౌరుడినీ సమానంగా చూడాలనీ, సోదర భావంతో పనిచేయాలని జస్టిస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కేఎంఈఎస్ కార్యదర్శి ఎ.వి. సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి బి. శ్రీధర్ రెడ్డి, కేఎంసీఎల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి అక్కపెద్ది పాల్గొన్నారు.




రౌడీల బైండోవర్ కోసం నిర్వహించిన కోర్టులో మాట్లాడుతున్న కొత్వాల్ సజ్జనార్

## రౌడీలపై సిటీకొత్వాల్ సజ్జనార్ కొరడా

### 86 మంది బైండోవర్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న రౌడీలపై సిటీ కొత్వాల్ సజ్జన్నార్ మరోమారు కొరడా ఝుళిపించారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో అర్ధరాత్రి వేళ ఆకస్మింగా పర్యటించి రౌడీల ఇళ్లకు వెళ్లి మరీ వారిని మంద లించిన సజ్జన్నార్ శనివారం నాడు కమాండ్ కంట్రోల్‌లోని తన ఛాంబర్‌లో అదనపు మెజిస్ట్రేట్ హోదాలో ప్రత్యేకంగా కోర్టును నిర్వహించి 86 మం ది రౌడీలను కఠినంగా హెచ్చరించి వారిని బైండోవర్ చేశారు. వీరంతా నగరం లోని దక్షిణ మండలం, పశ్చిమ మండలం, దక్షిణ తూర్పు, దక్షిణ పశ్చిమ మండలాలకు చెందిన పది ముఠాల సభ్యులు. యేడాదిపాటు బుద్ధిగా ఉంటామని బైండోవర్ చేయబడ్డ నేరగాళ్లు సెక్యూరిటీ బాండ్లు రాసి ఇచ్చారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 126 కింద వీరిని బైండోవర్ చేశారు. బాండ్లు రాసిఇచ్చిన వారు తోకజాడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. ఈ విచారణలో స్పెషల్ బ్రాంచి డిసిపి అపూర్వరావు సంబంధిత ఇన్‌స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన రామగుండం-మణుగూరు రైల్వేలైన్

### రూ. 4,000 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

### ఫలించిన పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ అవిశ్రాంత పోరాటం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ఉత్తర ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామగుండం-మణుగూరు కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి రైల్వే శాఖ నుండి అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇన్‌ప్రిన్సిపల్ అప్రూవల్' (సూత్రప్రాయ ఆమోదం) లభించింది. పదేళ్లకుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంతో, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో నూతన అధ్యాయం మొదలైనట్ల యింది. ఈ చారిత్రక విజయానికి ప్రధానకారణం పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ చేసిన అలుపెరగని పోరాటమేనని జిల్లా ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి ప్రాంతానికి ఈ రైల్వేలైన్ ప్రాముఖ్యత దృష్ట్యా ఎంపి వంశీకృష్ణ కొంతకాలంగా రైల్వే శాఖపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు. రైల్వే మంత్రులను, అధికారులను అనేకసార్లు కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని, సామాజిక ఆర్థిక ప్రాముఖ్యతను వివరించారు. ఆయన పోరాట ఫలితంగానే రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నా యని, ఈ లైన్ మంజూరు ఆయన కృషికి నిదర్శనమని పెద్దపల్లి ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇప్పటికే పూర్తిస్థాయిలో సిద్ధమైందని ఎంపి వంశీకృష్ణ వెల్లడించారు. రూ.4,000 కోట్ల భారీవ్యయంతో ఈ కొత్త రైల్వేమార్గాన్ని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిం చేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం ఒక చారిత్రక పరిణామమని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో అభివృద్ధికి దూరమైన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి పట్టాలెక్కించాలనే లక్ష యంలో భాగంగానే ఈ ప్రాజెక్ట్‌పై మొదటి



నుండి దృష్టి పెట్టాననీ, ఈ ప్రాంత అభివృద్ధిలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తాయని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ఈ రామగుండం-మణుగూరు లైన్ కేవలం ప్రయాణికుల కోసమే కాకుండా, ఈ ప్రాంతంలోని పారిశ్రామిక, ఆధ్యాత్మిక రంగానికి జీవనాడిగా మారనుంది.

**సింగరేణికి బొగ్గు రవాణా**

సింగరేణి కాలరీస్ సంస్థకు ఈ లైన్ అత్యంత కీలకమైనది. బొగ్గు గనులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతం నుండి దేశంలోని ఇతర ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి ప్రస్తుతం ఉన్న మార్గాలపై భారం తగ్గుతుంది. ఈ కొత్త లైన్ వల్ల బొగ్గు రవాణా సామర్థ్యం మెరుగుపడి, రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఇది సింగరేణి ఆర్థిక స్థిరత్వానికి, తద్వారా రాష్ట్ర ఆదాయానికి ఊతం ఇస్తుంది. సింగరేణి కార్మికులకు, ఈ ప్రాంతంలోని వేలాది మంది ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి. సమీపంలోని పట్టణాలకు, కేంద్రాలకు వేగంగా చేరుకునే అవకాశం లభిస్తుంది.

**ఆధ్యాత్మిక కనెక్టివిటీకి అద్భుతం**

సమ్మక్క సారక్క భక్తులకు వరం. దేశంలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన సమ్మక్క సారక్క జాతరకు ప్రతి రెండేళ్లకు ఒకసారి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ రైల్వే లైన్ మంజూరు ఆ వేలాదిమంది ప్రయా ణికులకు గొప్ప అవకాశంగా నిలవనుంది.

## నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం

### నలుగురు మెడికల్ విద్యార్థుల సస్పెన్షన్

### గత ర్యాగింగ్ బాధితుడే నేడు నిందితుడు..

### ఆలస్యంగా వెలుగుచూసిన ర్యాగింగ్ ఘటన




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 29, ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మరో మారు ర్యాగింగ్ కలకలం రేగింది. ఆలస్యం గా వెలుగు చూసిన ఈ వ్యవహారం వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు ర్యాగిం గ్‌కు పాల్పడ్డారు. జూనియర్లు ఈ వ్యవహారాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురాగా యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి నలుగురు విద్యార్థులపై సస్పెన్షన్ వేటు వేసినట్లు ఆలస్యంగా తెలిసింది. ఇదిలా ఉండగా గతంలో ర్యాగింగ్ బాధితుడు ఈ కేసులో నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. ర్యాగింగ్‌కు కారణమైన నలుగురు వైద్య విద్యార్థు లను 2 నెలల పాటు అకాడమిక్ ఆక్టివిటీస్ నుంచి సస్పెండ్ చేయ డమే కాకుండా ఏడాది పాటు హాస్టల్లో అనుమ తులు ఇవ్వకుండా చర్యలు తీసుకున్నట్లు తెలి సింది. ర్యాగింగ్ నిరోధించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఉన్న ఇలాంటి ఘటనలు జరగడం అనేక విమర్శలకు తావిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఐ బొమ్మ రవి చంచల్‌గూడ జైలుకు తరలింపు

### ముగిసిన రెండో దఫా కస్టడీ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక భాషల సినిమాలు, ఓటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన పైరసీ నేరగాడు ఐ బొమ్మ యజమాని ఇమ్మంది రవి రెండవ దఫా పోలీసు కస్టడీ శనివారం నాడు ముగిసింది. మొదటి దఫాలో ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు రెండవ దఫాగా మూడు రోజుల పాటు విచారించారు. ఈ విచా రణ బషీర్‌బాగ్‌లోని సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో జరిగింది. రెండవ దఫాలో మూడు రోజుల పాటు 18 గంటలు రవిని విచారించిన పోలీసులు అ తని నుంచి సినిమాల పైరసీకి సంబంధించి అనేక విషయాలనే రాబట్టారు. రవి నుంచి వివరాలు రాబట్టేందుకు సైబర్ నిపుణులు ఈ విచారణలో పాల్గొన్నారు. మూడు రోజుల విచారణలో రవి తన నేరాన్ని అంగీకరించడంతో పాటు భవిష్యత్తులో తాను ఇలాంటి నేరాలకు పాల్పడనని వెల్లడిం చాడని తెలిసింది. ఓటిటిల్లో వచ్చే అన్ని సినిమాలను తాను పైరసీ చేసినట్లు, వీటి క్వాలిటీ పెంచేందుకు కరేబియన్ దీవుల్లో ప్రత్యేకంగా కొందరు సి బ్బం దిని నియమించుకున్నట్లు రవి చెప్పాడని తెలిసింది. పైరసీ కోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజిని తాను ఎలా వాడుతున్నదీ కూడా రవి వివరిం చాడని సమాచారం.

ఐ బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మగా అతను తెలిపాడు. బప్పం టివి అసలు పేరు బలపంగా అనుకున్నానని, సాంకేతిక సమ స్యల కారణంగా బప్పంగా మార్చినట్లు రవి వెల్లడించాడని తెలిసింది. తాను పుట్టి పెరిగిన వైజాగ్‌లో సినిమాలను బొమ్మగా పిలుస్తారని, అందుకే ఐ బొమ్మ పేరును వెబ్‌సైట్‌కు ఎంపిక చేసినట్లు అతను చెప్పినట్లు తెలిసింది. కాగా రవి ఈ మెయిల్స్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన పోలీసులు ఐ బొమ్మ, బప్పం వెబ్‌సైట్‌లలో వున్న 21 వేల సినిమాలను పోలీసులు జప్తు చేశారు. పైరసీ వెబ్‌సైట్ల నుంచి సినిమాలను రికార్డింగ్ చేసినట్లు పోలీసులు తేల్చారు.

విదేశాల్లో ఆర్థికలావాదేవీల వ్యవహారాన్ని కూడా పోలీసులు రట్టు చేశారు. అతని బ్యాంకు అకౌంట్లలో వున్న కొంతమేర నగదును జప్తు చేశారు. రెండవ దఫా కస్టడీ విచారణ ముగియడంతో రవిని సైబర్ క్రైం పోలీసులు మొదట ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి, ఆ తరువాత నాం పల్లి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.

## ఇంటర్నేషనల్ ఫేక్ కాల్‌సెంటర్ ముఠా గుట్టురట్టు

### సైబర్ నేరాలకు పాల్పడుతున్న తొమ్మిది మంది అరెస్టు

**హైదరాబాద్ (మాదాపూర్), నవంబరు 29, ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ ఫేక్ కాల్ సెంటర్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఆస్ట్రేలియా పౌరులను టార్గెట్గా చేసుకొని ఈ ముఠా మోసాలకు పాల్పడుతోంది. ఏకంగా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని మరీ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. నకిలీ కాల్ సెంటర్ ముఠా మోసాలకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు, ఎస్‌వోటీ పోలీసులు చెక్ పెట్టేశారు. నకిలీ కాల్ సెంటర్‌పై సంయుక్తంగా దాడులు చేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సుధీంద్ర మీడియాతో మాట్లాడుతూ నగరంలోని మాదాపూర్‌లో నకిలీ కాల్ సెంటర్‌పై పోలీసులు దాడులు చేసి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న 9 మందిని అరెస్ట్ చేశారని తెలిపారు. వీరంతా రిడ్జ్ ఐటీ సొల్యూషన్ పేరుతో కాల్ సెంటర్ నడుపుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు.

వారి వద్ద నుండి 12 కంప్యూటర్లు, 21 మొబైల్ ఫోన్లు, టీపీ లింక్ రౌటర్, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గత 2 సంవత్సరాలుగా ఫేక్ కాల్ సెంటర్ నడుపుతూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, 2 ఏళ్ళలో 8 నుంచి 10 కోట్లు ఆస్ట్రేలియా పౌరులు నుంచి దోచుకున్నారని సైబర్ క్రైమ్ డీసీపీ వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు కలకత్తాకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. ఆస్ట్రేలియాలో చదువుకునే ఇండియా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్స్ కొనుగోలు చేసి ఇండియా నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఆస్ట్రేలియా బ్యాంక్ అకౌంట్స్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడటంతో ఇండియాలో ఉన్న నిందితుల్ని గుర్తించడం కష్టంగా మారిందని అన్నారు. ఆస్ట్రేలియా భాషలో మాట్లాడటానికి ప్రత్యేకంగా ఇక్కడ కాల్ సెంటర్‌లో ట్రైనింగ్ ఇస్తున్నారని వివరించారు.



నిందితుల్లో ఎక్కువగా కోల్‌కతాకు చెందిన వారు ఆరుగురు ఉండగా.. ఖమ్మంకు చెందిన గణేష్, కేశవ్ వ్యక్తులు ముందు ఉండి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని విచారణలో బయటపడిందని సైబర్ క్రైమ్ డీసీపీ తెలిపారు.

## జిల్లాలకు పార్టీ ఇన్-చార్జిలను నియమించిన బిజెపి చీఫ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు 29:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు రాష్ట్రంలోని 38 జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జులను నియమించారు. ఈ మేరకు ఆ జాబితాను శనివారం విడుదల చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే అరుణతార, మంచిర్యాల ఇన్‌చార్జిగా కె.ఓదెలు, నిర్మల్‌కు గోపిడి శ్రవంత్‌రెడ్డి, కొమురం బీం ఆసిఫాబాద్ జిల్లాకు కోమల ఆంజనేయులు, నిజామాబాద్‌కు మాధవరం కాంతారావు, కామారెడ్డికి విక్రమ్‌రెడ్డి, కరీంనగర్‌కు బండారి శాంతికుమార్, జగిత్యాలకు గడ్డం శ్రీనివాస్, పెద్దపల్లికి రాజమౌళిగౌడ్, రాజన్న సిరిసిల్లకు గంగడి మోహన్‌రెడ్డి, సంగారెడ్డికి పెదకుల శ్రీనివాస్, మెదక్‌కు బోఖా నరసింహారెడ్డి, సిద్ధిపేటకు జె.సంగప్ప, రంగారెడ్డి అర్బన్‌కు అలె భాస్కర్, రంగారెడ్డి రూరల్‌కు వీరబెల్లి రఘునాథరావు, వికారాబాద్‌కు ఏ.సుధాకర్‌రావు, మేడ్చల్ అర్బన్‌కు సేవెళ్ల మహేందర్, మేడ్చల్ రూరల్‌కు సామ రంగారెడ్డి, నల్గొండకు ఉదయ్ ప్రతాప్, సూర్యాపేటకు డా.తూటుపల్లి రవికుమార్, యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎన్.శ్రీవర్ధన్‌రెడ్డిని నియమించారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా బిజెపి ఇన్‌చార్జిగా రంజిత్ మోహన్, వనపర్తి జిల్లాకు బొక్కా బాల్‌రెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాకు కెవిఎల్‌ఎన్ రెడ్డి (రాజు), జోగులాంబ గద్వాలకు బాపురెడ్డి, నారాయణ్‌పేట్‌కు మాజీ మేయర్ బండా కార్తీక్‌రెడ్డి, హన్మకొండకు డా.బూర నర్సయ్యగౌడ్, వరంగల్‌కు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ధషమంత్‌రెడ్డి, జనగాంకు కట్టా సుధాకర్‌రెడ్డి, మహబూబాబాద్‌కు డా.జారుప్లవత్ గోపి (కళ్యాణ్ నాయక్), ములుగుకు డా.కోరాడల నరేష్, ఖమ్మంకు బద్దం మహిపాల్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెంకు డా.విజయ్‌చంద్రారెడ్డి, గోల్కొండ గోషామహల్‌కు యాతిపాటి శ్రీధర్, భాగ్యనగర్ మలక్‌పేట్‌కు జె.రంగారెడ్డి, మహంకాళి సికింద్రాబాద్‌కు నదనం దివాకర్, హైదరాబాద్ సెంట్రల్‌కు వీరెల్లి చంద్రశేఖర్‌లను నియమించినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ సక్రమంగా లేదు

### రాష్ట్ర బిసి కమిషన్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ల ప్రక్రియ సక్రమంగా లేదని రాష్ట్ర బిసి కమిషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఖరారు అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని వెల్లడించింది. తక్షణం ఎన్నికలను నిలిపివేసి, రిజర్వేషన్లను సవరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి మ్ రంగు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించిన రిజర్వేషన్లను సమీక్షించినట్టు వెల్లడించారు. 2019లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 22.78 శాతం రిజర్వేషన్లు లభించాయని, కానీ ప్రస్తుతం 21.39 శాతమేనని, మొత్తంగా బీసీ కోటాలో గతంతో పోల్చితే 1.39 శాతం తగ్గిందని వివరించారు. రాష్ట్ర జనాభాల బీసీలు 56.33 శాతం ఉన్నట్టు ఇటీవలి ఇంటింటి సర్వేనే తేల్చిందని, అయినా గతంలో కంటే బీసీలకు రిజర్వేషన్లు తగ్గడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## మరింత విషమించిన ఖలీదాజియా ఆరోగ్యం

### బంగ్లాకు రావాలని ఉన్నా రాలేకపోతున్నా..

### జియా కుమారుడు తారిక్ రెహామాన్



**ఢాకా, నవంబరు 29:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని బిఎన్‌పి చీఫ్ ఖలీదాజియా (80) ఆరోగ్యం విషమించింది. ఆమెకు ఛాతిలో ఇన్ఫెక్షన్, గుండె ఊపిరి తిత్తులకు వ్యాపించిందని ఆసుపత్రిలో ప్రస్తుతం ఐసియులో చికిత్స పొందుతున్నట్లు ఆమె సన్నిహిత సహాయకుడు తెలిపారు. వైద్యులు కూడా ఆమె ఆరోగ్యం విష మంగా ఉందని చెప్పారని బిఎన్‌పి సెక్ర టరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంగీర్ వెల్లడించారు. జియా చాలాకాలంగా కాలేయం, మూత్రపిండాల సమస్య లు, మధుమేహం, ఆర్థరైటిస్ కంటి సంబందిత వ్యాధులతో సహా అనేక ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. ఆమె పెద్దకుమారుడు తారిఖ్ రెహామాన్ బిఎన్‌పి యాక్టింగ్‌చైర్మన్‌గా ఉన్నారు. 2008నుంచి లండన్‌లోనే ఉంటున్నారు. షేక్ హసీనా గత ఏడాది ప్రధానిపదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియాకు ఉన్న జైలుశిక్షను రద్దుచేయడంతో ఏడేళ్ల జైలుజీవితంనుంచి విముక్తిపొందారు. ఇదిలా ఉంటే తారిక్ రహమాన్ తాను బంగ్లాకు వచ్చి బిఎన్‌పి క్రియాశీలక రాజకీయాలు పర్యవేక్షించాల్సి ఉందని అయితే అందుకు పరిస్థితులు అనుకూలంగా లేవని వాపోయారు. తన తల్లి ఆరోగ్యం మెరుగు పడాలని బంగ్లాప్రజలు, పార్టీ నేతలు తమతమ ప్రార్థనల్లో ప్రస్తావించాలని ఆయన కోరారు. రాజకీయ వాతావరణం అనుకూలించిన వెంటనే తాను బంగ్లాదేశ్‌కు వస్తానన్నారు. ఢాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో ఖలీదా జియా కరోనరీ కేర్‌యూనిట్‌లో కొనసాగుతున్నారు. ఈనెల 23నుంచి కూడా ఖలీదా ఆసుపత్రిలోనే ఉంటున్నారు. మెడికల్‌బోర్డు సూచనలమేరకు ఆమెకు గుండె, ఊపిరితిత్తుల్లో ఉన్న ఇన్ఫెక్షన్ కట్టడిచేసి నిర్మూలించేందుకు కృషిచేస్తున్నట్లు అందుకు స్పెషలిస్టు వైద్యుల బృందం పనిచేస్తోందని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.

## జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుంది

### గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** జంపింగ్ పాలిటిక్స్‌తో (ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి) కొంతకాలమే బాగుంటుందని, కానీ దీర్ఘకాలంలో రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే అది సరైన మార్గం కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది నేతలు గతంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లలో పనిచేసినవారేనని ఆయన గుర్తు చేశారు. ఈ సంస్థలలో పని చేస్తే కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. శనివారం గాంధీ భవన్ ప్రాంగణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, యూత్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడి తెలుస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులు కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా, డీసీసీ అధ్యక్షులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఇలాంటి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ కూడా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లను ఎంతగానో అభిమానిస్తారని ఆయన తెలిపారు. యువతకు మరింత మంచి అవకాశాలు లభించాలని ఆయన ఆకాంక్షి ంచారు. కష్టపడి పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో యువతకు ఉన్నత పదవులు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## గవర్నర్‌ను కలిసిన ట్రైనీ ఐపిఎస్‌లు

### అభినందించిన జిష్ణుదేవ్‌వర్మ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రాష్ట్ర పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 77వ ఆర్ఆర్ బ్యాచ్‌కుచెందిన ప్రొబెషనరీ ఐపీఎస్లు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి కేటాయించిన నలుగురు ట్రైనీ ఐపీఎస్లు శనివారం రాజ్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ బృందంతో పాటు పోలీస్ అకాడమీ డైరెక్టర్ జనరల్ అభిలాషా బిస్త్ ఉన్నారు. వారి నేతృత్వంలో ఐపీఎస్‌లు శిక్షణలో ఉన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమాలు, ఫీల్డ్ ఎక్స్‌పోజర్ గురించి గవర్నర్‌కు తెలియజేశారు. సమావేశంలో, సేవ బాధ్యతకు అంకితమైన వృత్తిని ఎంచుకున్నందుకు ప్రొబేషనర్లను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. రాజ్యాంగ విలువలను నిలబెట్టడంలో, ప్రజా భద్రతను నిర్ధారించడంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఇండియన్ పోలీస్ సర్వీస్ కీలక పాత్రను వారికి గవర్నర్ వివరించారు. అంకితభావంతో, విధులను నిర్వర్తిం చాలని వారిని గవర్నర్ ప్రోత్సహించారు.

## అవగాహన లేకుండా మాట్లాడకండి

### ప్రతిపక్షాల విమర్శలకు శ్రీధర్‌బాబు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రామగుండం, పాల్వంచ, మక్తల్లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. గ్రిడ్ స్టెబిలిటీ కోసం థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నామని ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

## జిల్లా శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్

శ్రీకాకుళం నవంబర్ 29 ప్రభాతవార్త
1975లో శ్రీకాకుళం జిల్లా శ్రీశయన సంఘం ఏర్పడి నేటికి 50 సంవత్సరాలు గడిచినందున గోల్డెన్ జూబ్లీ వేడుకలను జిల్లా శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం పట్టణంలోని 80 అడుగుల రోడ్డు జంక్షన్ వద్ద గల ఇందిరా విజ్ఞాన భవన్‌లో ఉదయం 9 గంటల నుండి వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రి గౌతు శివాజీ, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరవుతారు. వివిధ రాష్ట్రాల నుండి శ్రీశయన సంఘం నాయకులు, రాష్ట్ర శ్రీశయన నాయకులు లోడ అప్పారావు ఇతర జిల్లాల్లో ఉన్న శ్రీశయన సంఘాల ప్రతినిధులు, జిల్లాలో గల శ్రీశయన సంఘం నాయకులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని శ్రీశయన కుటుంబీకులు అందరూ జయప్రదం చేయవలసిందిగా జిల్లా శ్రీశయన కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.



## ఫుడ్ ఫెస్టికల్‌లో రుచులు అదుర్స్

### కేజీబీవిలో ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన

కంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త :
జాడుపూడి పంచాయతీ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం పండగ వాతావరణాన్ని తలపించింది. వంటల్లో నూనె వాడకాన్ని తగ్గిస్తూ పౌష్టికాహార తయారీపై అవగాహన కల్పించారు. ఈ మేరకు శనివారం ఆర్ వి ఎం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంచార్జి ప్రిన్సిపాల్ వాణికుమారి ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మంచి పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గిస్తూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పిస్తూ పలు రుచికరమైన వంటకాలను, ఫ్రూట్ సలాడ్లను తయారుచేసి పండగ వాతావరణం విద్యార్థినులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంపై తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు. చదువుతో పాటుగా అన్ని రంగాల్లో విద్యార్థులు ముందంజలో ఉండాలని రాజీవ్ విద్యా మిషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ సభ్యులతో పాటుగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బాలికలు తయారు చేసిన రుచికరమైన తినుబండరాలు, పళ్ళతో తయారుచేసిన సలాడ్లు రుచి చూసి విద్యార్థినిలకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇష్టపడి ఏ పని చేసిన ఖచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని ఆకాంక్షించారు. నేడు సమాజంలో అన్ని రంగాలలో బాలికలే ముందంజలో ఉన్నారని గుర్తు చేశారు. రానున్న పబ్లిక్ పరీక్షలలో ఇష్టపడి చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత చెందాలని పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయ అధ్యాపక సిబ్బంది విద్యా కమిటీ సభ్యులు, పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్యం షాపులో !! కల్తీ మద్యం సీసాలు స్వాధీనం



సరుబుజ్జిలి, నవంబర్ 28 ప్రభాతవార్త:
ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ పైడి రామచంద్రరావు అదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పల్లి మురళీధర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ మర్రాపు శ్రీనివాసరావు సరుబుజ్జిలి గ్రామంలో గల పీఆర్ వైన్స్ షాప్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు జరిపిన దాడిలో 10.88 లీటర్ల నీళ్లు కలిపిన కల్తీ మద్యం పట్టుబడగా ఒక లీటర్ పరిమాణం గల కల్తీ మద్యం, వాటర్ బాటిల్స్ 9, అంతేకాక 11 నిబ్ నీళ్ళు కలిపిన బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతేకాక కూసుంవలసకు చెందిన నాగేశ్వరరావు మరియు దన్నానపేటకు చెందిన సాసుబిల్లి శ్రీనివాసరావులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ దాడులలో రమణ, విజయ్, వెంకటేష్, గాలిబ్‌లు పాల్గొన్నారు. కేసును ఆమదాలవలస ఎక్సైజ్ స్టేషన్‌కి అప్పజెప్పడం జరిగింది. కేసులో అరెస్ట్ అయిన ఇద్దరు వ్యక్తులకు జ్యూడిషియల్ రిమాండ్ విధించినట్లు ఆముదాలవలస ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రణస్థలం, నవంబర్ 29 ప్రభాతవార్త:
మండలంలోని రణస్థలం పంచాయతీ పరిధిలో గల బండిపాలెం గ్రామంలో ఎండ ఉగాదికి చెందిన పూరిల్లు ఇటీవల ఆగ్నికి ఆహుతయ్యింది. కట్టుబట్టలతో మిగిలిన ఆ బాధిత కుటుంబాన్ని రణస్థలం ఎంపిటీసీ ప్రతినిధి మజ్జి రమేష్ శనివారం పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వండక రమణ, గొర్లె హరి, వాళ్లే రమణ, వాళ్ళే రాములనాయుడు, పచ్చిపాల వంటి, లుకలాపు దుర్గారావు, పైడిపల్లి పండు, సన్యాని శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌స్థాయి క్రికెట్ పోటీలకు 16 మంది ఉపాధ్యాయులు ఎంపిక



కవిటి, నవంబర్ 29 ప్రభాతవార్త:
కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఎంఈఓ 1 ధనుంజయ మజ్జి, ఎంఈఓ 2 రామకృష్ణల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల మధ్య క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన పలాసలో జరుగు డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలకు కవిటి మండలం తరఫున 16 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఎంఈఓ ధనుంజయ మాట్లాడుతూ ఉపాధ్యాయులలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసుకురావడానికి ఈ ఆటలు ఉపయోగపడతాయని తెలియజేశారు.

## విద్యార్థులకు సరిపడేంత భోజనం పెట్టాలి ..ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు



సీతంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:
విద్యార్థులకు సరిపడేంత భోజనం పెట్టాలని దోనుబాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల దత్త అధికారైన ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు స్పష్టం చేశారు. శనివారం ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు స్పష్టం చేశారు. ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా విద్యార్థులకు వండి పెడుతున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు సరిపడేంత భోజనం పెట్టాలని పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికను సక్రమంగా జరిగేలా చూడాలని హెచ్‌ఎం సుకుమార్ సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అదనపు తరగతులు నిర్వహించాలన్నారు.

## ప్రతి పాఠశాలలో మన్యం డ్యాన్స్ అమలు చేయాల్సిందే



వీరఘట్టం, నవంబరు 29 ప్రభాతవార్త
ప్రతి పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మన్యం డాన్స్ కార్యక్రమాన్ని అమలు చేయాల్సిందేనని డిప్యూటీ డిఈఓ పద్మ కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్లను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం ప్రేయర్ కు బదులుగా మండలవ్యాప్తంగా అనంతరం మన్యం డ్యాన్స్ కార్యక్రమంలో భాగంగా ఏరోబిక్స్ కార్యక్రమాన్ని విద్యార్థులతో ఉదయం 9 నుండి 9:15 వరకు నిర్వహించి జాతీయ గీతంతో ముగించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా తిలకించారు. ఇక నుండి ప్రతి శనివారం ఉదయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వీరఘట్టం బాలుర బాలికోన్నత పాఠశాలలో ప్రార్థన సమయానికి ముందుగానే విచ్చేసి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరిని సమావేశపరిచి, ఏరోబిక్ డాన్స్ తో విద్యార్థులందరిని ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరు నాయుడు, ఆర్.ఆనందరావులు కూడా డాన్స్ వేస్తూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు బి.సోంబర, కేపీ నాగమణి, ఆర్.రత్నాకర్, పి.సుధారాణి, డి.నాగమణి, ఎం.ఈశ్వరరావు, బి.రామారావు ప్రధానోపాధ్యాయులతో పాటుగా వ్యాయామ ఉపాధ్యాయులు మరియు స్థానిక ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మాజీ శాసనసభాపతి



ఆమదాలవలస, నవంబర్ 29 ప్రభాతవార్త :
కనకమహాలక్ష్మి అమ్మవారిని శనివారం సతీసమేతంగా దర్శించుకున్న మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం. విశాఖపట్నంలో కనకమహాలక్ష్మి అమ్మ వారి మార్గశిర మాస మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులకు ముందుగా ఆలయ అధికారులు స్వాగతం పలుకగా ఆలయ పూజారులు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వికసత్వానికి ప్రతీక క్రీడలు : ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్



కవిటి, నవంబర్ 29 ప్రభాతవార్త
రాజపురం మోడల్ స్కూల్లో నిర్వహించిన క్రీడా మహోత్సవాన్ని ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా ప్రతీక అని అన్నారు. ప్రతి విద్యార్థిలో క్రీడా స్ఫూర్తి, ఐకమత్యం, సహకార భావనలు పెరిగితే రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు విస్తారంగా ఉంటాయని ప్రేరేపించారు. స్కూల్ ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న బోరు మోటార్‌కు ఆమె శంకుస్థాపన చేసి, హాస్టల్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థుల వసతి, ఆహార వసతులు, అవసరాలు, సౌకర్యాలపై వివరాలు సేకరించి సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ధనుంజయ మజ్జి, ఎంఈవో-2 సనపల కృష్ణారావు, ప్రిన్సిపాల్ వై.శైలజ, నాయకులు ఎన్ని అశోక్, బి.ఢిల్లిబాబు, కొర్రాయి గోపాల్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగ్గ కేసులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి .. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం, నవంబర్ 29 ప్రభాతవార్త:
డిసెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ లోక్ అదాలత్ కేసులతో పాటు బెయిల్స్, రానున్న ఎన్నికల దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలో గల డీఎస్పీలు, సీఐలు మరియు పలువురు ఎస్సైలతో సమీక్ష సమావేశం నిర్వహించి, పలు ముఖ్యమైన అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 13న జిల్లాలోని న్యాయస్థానాల్లో నిర్వహించే లోక్ అదాలత్‌లో కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, చిన్న క్రిమినల్, ట్రాఫిక్, కాంపౌండు కేసులు వంటి రాజీకి సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించాలని సూచించారు. ఇరు వర్గాలతో సంప్రదింపులు జరిపి, సానుకూల దృక్పథంతో, స్వీయ ఒప్పందంతో రాజీకి ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పోలీసు స్టేషన్‌లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కేసుల రాజీలో పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం శాతం పెరగడం వల్ల ప్రజలకు వేగవంతమైన న్యాయం అందుతుందని అన్నారు. రాజీ పడదగ్గ కేసు పత్రాల సిద్ధీకరణ వంటి అంశాలు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో కొనసాగించాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. రానున్న ఎన్నికలు దృష్ట్యా సున్నితమైన, అత్యంత సున్నితమైన గ్రామాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి సమగ్రమైన ముందస్తు చర్యలను పర్యవేక్షించేందుకు జిల్లాలోని గ్రామాల సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని, ప్రతి గ్రామానికి సంబంధించి జనాభా వివరాలు, కమ్యూనిటీ ప్రదేశాలు, ముఖ్యమైన ప్రాంతాలు, ఇదివరకు గొడవలు జరిగే ప్రాంతాలపై సమాచారాన్ని ఖచ్చితంగా సేకరించాలని తెలిపారు. ముఖ్యమైన కేసులలో బెయిల్ విచారణ సమయంలో సంబధిత పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లతో సమన్వయంతో కోర్టులో బెయిల్ వాదనలు సక్రమంగా జరిగే చూడాలన్నారు. బెయిల్ షరతులు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ కెవి.రమణ, డీఎస్పీలు సి.హెచ్.వివేకానంద, డి.లక్ష్మణరావు, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన 'మనబడి'



సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త
చలి తీవ్రత ఎక్కువగా ఉండడం కారణంగా గోవిందపురం, నరసాపురం, వడ్డివాడ పంచాయతీలలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎస్.కృష్ణంరాజు, కోరాడ రవీంద్ర, తులసీరామ్, రెడ్డి చిన్న, వారణాసి సాయి కిషోర్‌లు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించారు. పై మూడు పంచాయతీలలో నిరుపేద వృద్ధులను గుర్తించి సుమారు 150మందికి పంపిణి చేశారు. ఈ దుప్పట్లను మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న ఎర్నాగుల ధర్మారావు మాస్టర్‌లు అందించారు.

## హైవేపై వాహనాలు నిలుపుదల చేస్తే కఠిన చర్యలు



కోటబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త:
మండలం జాతీయరహదారి పైన, సర్వీసు రోడ్డుల్లో లారీలు, ఇతర వాహనాలు నిలుపుదల చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ శనివారం తెలిపారు. జిల్లా ఎస్పీ కె.మహేశ్వరరెడ్డి ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగా శనివారం కొత్తపేట కూడలి, పెద్దబమ్మిడి, చిన్నబమ్మిడి, ఎత్తురాళ్లపాడు వద్ద గస్తీకాసి వాహనదారులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వారికి రూ.1000లు ఆపరాధ రుసుము విధించటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## కూటమితోనే అభివృద్ధి : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, నవంబర్ 29 ప్రభాతవార్త:



డబుల్ ఇంజన్ సర్కారు తోడ్పాటుతో రాష్ట్రం రెట్టింపు వేగంతో మరింత అభివృద్ధి వైపు పయనిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా గార మండలంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత వమరవల్లి డైట్ పాఠశాలలో అదనపు భవనాలకు 2.4 కోట్లు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తయిన అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్‌తో కలసి ఆయన ప్రారంభించారు. నూతన భవనాల్లో ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది విద్యార్థులకు సేవలు అందే విధంగా పలు సూచనలు చేశారు. అదనపు తరగతి



గదుల్లో బోధనా గదులు 2, స్మార్ట్ క్లాస్ గదులు 2, కంప్యూటర్ ల్యాబ్ కమ్ ఐటి ల్యాబ్, సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్ లాంగ్వేజ్ ల్యాబ్, సోషల్ సైన్సెస్ ల్యాబ్, వర్క్ ఎక్స్‌పీరియన్స్‌కు ల్యాబ్, ఫిజికల్ లిటరసీ ల్యాబ్, గర్ల్స్ వాల్టింగ్ హాల్‌లతో కలిపి ఈ భవనాలను 2.40 కోట్ల రూపాయలతో నిర్మించారు. భవనంలోని గదులు పరిశీలించిన కేంద్ర మంత్రి అందించిన వసతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇదే ప్రాంగణంలో ఆడిటోరియం, రెండు డార్మిటరీలు గ్రౌండ్ ఫ్లోర్‌లో అన్ని వసతులతో కూడిన 4 గదులు, మొదటి అంతస్తులో 4 గదుల డిజైన్‌తో 6.06 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవన సముదాయానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు 40 లక్షలతో గార మండల కేంద్రంలో నిర్మించిన సచివాలయ భవనాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. గదులను పరిశీలించి సౌకర్యంగా ఉన్నాయని కితాబిచ్చారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని చాపురం, పాత్రునివలస గ్రామాల్లో రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనడంతో పాటు డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీకాకుళం నగరంలోని పిఎస్ఎన్ఎం పాఠశాల ఎదురుగా రోడ్డుతో పాటు, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు పేరుతో నిర్మించిన పార్క్‌ను రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. పార్క్ పరిసరాలను కలియ తిరిగి నిర్మాణం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో నియోజవర్గ కూటమి శ్రేణులు ఎక్కడికక్కడ ఘన స్వాగతాలు పలికారు. ఈ సంధర్భంగా పలు చోట్ల ఆలయాలను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## క్యూబిటెక్ సంస్థతో ఐతం ఎమ్ఒయు!

టెక్కలి, నవంబర్ 29 ప్రభాతవార్త:
సాంకేతిక విద్యలో నూతన మార్గాలను సృష్టిస్తున్న టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ మరో కీలక అడుగు వేసింది. క్వాంటం కంప్యూటింగ్, ఆధునిక పరిశోధన, స్మార్ట్ సొల్యూషన్‌ల అభివృద్ధి వంటి రంగాల్లో విద్యా-పరిశ్రమల సహకారాన్ని బలోపేతం చేయడానికి హైదరాబాద్‌కు చెందిన క్యూబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ సంస్థతో ఐతం కళాశాల యాజమాన్యం ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు తెలిపారు. ఐతం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐతం కళాశాల తరపున డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు, క్యూబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ తరఫున సంస్థ సహ వ్యవస్థాపకుడు ప్రుధ్వి పిన్నాక పాల్గొని ఈ అవగాహనా పత్రంపై సంతకం చేశారు.

### ఈఎమ్ఒలో ముఖ్యాంశాలు:

క్వాంటం కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, స్మార్ట్ టెక్నాలజీలపై ప్రత్యేక శిక్షణ విద్యార్థులకు ఇండస్ట్రీ-ఆధారిత నైపుణ్యాల అభివృద్ధి సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, సాంకేతిక వర్క్‌షాప్‌లు అధ్యాపకులకు ఎఫ్ డి పిలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్ అవకాశాల విస్తరణ ఆధునిక సిమ్యులేటర్లు, పరిశోధనా ప్రయోగశాలల సదుపాయాల వినియోగం ఈ సందర్భంగా ఐతం డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, భవిష్యత్తును ఆకర్షించే క్వాంటం కంప్యూటింగ్ రంగంలో విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ అందించేందుకు ఈ ఒప్పందం ఎంతో దోహదం చేయనుంది. ఇది ఐతం ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌కు ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. క్యూబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ సహ వ్యవస్థాపకుడు ప్రుధ్వి పిన్నాక మాట్లాడుతూ, సాంకేతిక విద్యలో ఆధునిక అవకాశాలను ప్రాదేశిక విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా. అకాడెమియా-ఇండస్ట్రీల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో ఈ ఒప్పందం కీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యంతో పాటు ప్రిన్సిపాల్ డా ఎ.ఎస్.శ్రీనివాసరావు, అసోసియేట్ డీన్ డా బి.రాజేష్, అన్ని విభాగాల హెచ్ఒడిలు అధ్యాపకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కంచిలి మండల సమస్యలు లేవనెత్తిన మండల జెడ్పీటీసీ లోలక్ష్మి కృష్ణారావు



కంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త
కంచిలి మండలం జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలక్ష్మి కృష్ణారావు శనివారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీలో పాల్గొంటూ మండలంలో ఉన్న సమస్యలపై లేవనెత్తారు. నేషనల్ హైవే నుండి కేసరిపడ రేఖాదేవిపురం రోడ్డు పనులు, నాబార్డు నుండి మంజూరైన ఈ రోడ్డు పని ఎప్పుడు ప్రారంభమవుతుంది? అని ఆర్అండ్‌బి అధికారులతో ప్రస్తావించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కంచిలి మండలంలో ప్రతి గ్రామానికి స్మశాన వాటికలు మరియు మండపాలకు సంబంధించిన నిధుల మంజూరు కోసం పీడీని అడిగారు. వెలుగు కార్యాలయం మరియు దానికి సంబంధించిన మరుగుదొడ్ల సరిపోవడం లేదు. దీనిపై పీడీ/డిఆర్‌డీఓతో అడిగారు. ఆర్టీసీ బస్సు/సిటీ బస్సు కంచిలి మండల కేంద్రం వరకు రాకుండా ఉండటం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. కాబట్టి మండల కేంద్రం వరకు రావాలని, దీని గురించి ఆర్‌టిసీ డీఎంను అడిగారు. కేసరిపడ, బెల్లుపడ పంచాయతీల ఏకగ్రీవం నిధులు మంజూరు కోసం అడిగారు.

# శ్రీకాకుళం వార్త



## సేవలు మరింత సులభతరం

## వాట్సాప్ గవర్నన్స్‌కు ఎమ్మెల్యే గౌతు శిరీష శ్రీకారం



పలాస, నవంబర్ 29 ప్రభాతవార్త :
ప్రజా సమస్యల పరిష్కారం మరింత వేగవంతం చేసేందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతివారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌కు హాజరు కాలేని వారికి తీయని వార్త అందించారు. వాట్సాప్ గవర్నన్స్ తీసుకువచ్చారు. ఏ సమస్య ఉన్నా వాట్సాప్‌లో సమాచారం అందిస్తే పరిష్కారం చూపనున్నారు. మన గౌతు శిరీష ఎమ్మెల్యే పలాస పేరిట ఉన్న 9752485999 నంబర్‌కు సమస్యలు పంపించవచ్చని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు. ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు కార్యాలయానికి రాలేని పరిస్థితులున్న నేపథ్యంలో వారికి ఈ వాట్సాప్ గవర్నన్స్ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## కళ్యాణి పాఠశాలలో ఆకట్టుకున్న షేక్స్పియర్ డ్రామా



కవిటి, నవంబర్ 29 ప్రభాతవార్త
రాజ్యాంగ వారోత్సవాలలో భాగంగా కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాల ఆవరణలో విద్యార్థులు ద మర్చంట్ ఆఫ్ వెనిస్ షేక్స్పియర్ డ్రామా కోర్టు సీను రూపంలో శనివారం ఉదయం వేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఏవో రాణి తెలియజేశారు. దీనిలో బేసినియో, ఆంటోనియో, శైలాక్ వేసిన సన్నివేశాలు లాయర్ పాత్రధారులు వేసిన సన్నివేశాలు జడ్జి వేసిన సన్నివేశాలు విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో చదువుతోపాటు ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల యొక్క సృజనాత్మక శక్తి బయటకు వస్తుందని వారి యొక్క మనోవికాసం పెరుగుతుందని ఏవో రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతు సేవలో కూటమి ప్రభుత్వం

ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త
రైతు సేవలో కూటమి ప్రభుత్వం తరిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. రైతు మీ కోసం కార్యక్రమంలో భాగంగా తేలుకుంచిలో సమావేశం నిర్వహించారు. రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. రబీ విత్తనాలు పంపిణీ చేశారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి రైతుల అవసరాలు తెలుసుకోవాలని కోరారు. ఏడీ వెంకటేష్, ఏఓ అజయ్‌కుమార్, ఎంపీడీఓ ప్రభాకరరావు, ఎఎంసి చైర్మన్ మణిప్రకాష్, జనసేన నాయకులు దాసరి రాజు, లోపింటి పద్మనాభం, దక్కత ఢిల్లీరావు, మేర ుగు సూర్యనారాయణ, మేరుగు నారాయణ, మేరుగు హరికృష్ణ, దూపాన సూర్యనారాయణ పాల్గొన్నారు.

## బీపీఎస్ కోసం ధరఖాస్తు చేసుకోండి

ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త
అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీపీఎస్ పథకం కోసం ధరఖాస్తు చేసుకోవాలని కమీషనర్ ఎన్.రమేష్ కోరారు. 1985 - 2025 ఆగస్టు 31 మధ్యలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు 10వేల రూపాయలు చెల్లించి బీపీఎస్ పథకంలో చేరాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ కాపీ, ఈసీ, ప్లాన్‌తో పాటు ఇతర ధృవీకరణ పత్రాలు అందజేయాలని, 1997కు ముందు నిర్మించిన భవనాలకు అపరాధ రుసుంలో 25 శాతం రాయితీ, మురికివాడలో 50శాతం రాయితీ ఉంటుందని చెప్పారు. క్రమబద్ధీకరణ చేయకపోతే క్రిమినల్ చర్యలు తప్పవని చెప్పారు. అక్రమ కట్టడాలు కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



కంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త
కంచిలి మండలం, చిన్నకొజ్జిరియా పంచాయతీ సర్పంచ్ గొనప సీతారాం పెద్దమ్మ గొనప శ్యామలమ్మ (65) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కంచిలి బీపీ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త బదకల బిజు (50) ఇటీవల గుండెపోటు రావడంతో సోంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందారు. బోగాబెణి పంచాయతీ, బాసు బంజరి గ్రామానికి చెందిన గుర్రు బైరి (61) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గోకర్ణపురం గ్రామానికి చెందిన మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు యారాడి ఆనందరావు పెద్దనాన్న యారాడి పురుషోత్తం (80) ఇటీవలే స్వర్గప్రాప్తి పొందారు. వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి, వారి కుటుంబీకులను ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాసి ధర్మారావు, జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బెందాళం శోభన్‌బాబు, సర్పంచ్ గణప సింహాచలం, మండల వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బేసి రమేష్, వంకల జయరాం, వంకల దుర్యోధన, శ్యామప్రభ, జోగేశ్వర్ చౌదరి పెద్దలు, యువకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## డిప్యూటీ ఎంపీడీఓగా ఎం.భాస్కరరావుకు పదోన్నతి

హిరమండలం, నవంబర్ 29 ప్రభాతవార్త
బూర్జ మండలం డిప్యూటీ ఎంపీడీఓగా హిరమండలం మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న మూల భాస్కరరావుకు పదోన్నతి పొందారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ఆదేశాలు అందినట్లు భాస్కర్ రావు శుక్రవారం హిర మండలం మేజర్ పంచాయతీ కార్యాలయంలో తెలిపారు. ఈఓగా మూల భాస్కర్ రావు హిర మండలం మేజర్ పంచాయతీ కార్యాలయంలో 2025 జులై 1వ తేదిన బాధ్యతలు స్వీకరించారు. బూర్జ మండలం డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా నియమితులయ్యారు. మండలంలోని గులుమూరు పంచాయతీ సెక్రటరీ ఐ.శివాజీకి హిరమండలం మేజర్ పంచాయతీ ఇన్‌చార్జి ఈఓగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

## కొత్తూరు ఏపీఎన్జీజీవోస్ ఎన్నికలు ఏకగ్రీవం



కొత్తూరు, నవంబరు 29 ప్రభాతవార్త
కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏపీఎన్జీజీవోస్ నూతన యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, సెక్రెటరీ చల్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా ఐసీడీఎస్ అధికారిణి రాధాకృష్ణ, కే.జయరావు వ్యవహరించారు. కొత్తూరు తాలూకా యూనిట్ నూతన కార్యవర్గానికి అధ్యక్షుడిగా అల్లు తిరుపతి రావు, సెక్రటరీ ఇప్పిలి జానకిరామయ్య, ట్రెజరర్ లోకేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.మహేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ 1 నవీన్, వైస్ ప్రెసిడెంట్ 2 జగన్నాథం, వైస్ ప్రెసిడెంట్ 3 చంటిబాబు, జాయింట్ సెక్రెటరీ 1 కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ 2 నరేష్, జాయింట్ సెక్రటరీ 3 రవి కిషోర్, వుమెన్ జాయింట్ సెక్రటరీ రమ్య, ఈసీ మెంబర్స్ రాజగోపాల్ రావు, సోమేశ్వరరావు, చామంతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. 'హక్కుల కోసం పోరాడేటప్పుడు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలి. తాలూకా యూనిట్‌లోని ఉద్యోగులంతా సంఘటితంగా ఉండి, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి' అని ఆయన కోరారు. జిల్లా సంఘ నాయకులు ఇరిగేషన్ రాజ్ కుమార్, ఏ.ఎస్.ఓ. బాలరాజు, డిప్యూటీ తహసీల్దార్ మురళి కృష్ణ, రెవెన్యూ జిల్లా జాయింట్ సెక్రటరీ గిరీష్ కుమార్ పట్నాయక్ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## అపరిచిత వ్యక్తులు పట్ల ప్రజలు అప్రమత్తం : మెరైన్ సీఐ రాము



సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త
అపరిచిత వ్యక్తులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంతబొమ్మాళి మండలం భావనపాడు మెరైన్ పోలీస్ స్టేషన్ సిఐ డి.రాము అన్నారు. శనివారం లింగుడు పంచాయతీ ఎం.సున్నపల్లి గ్రామంలో స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. క్షుద్ర శక్తులు తెలియని వ్యక్తులతో పరిచయాలు చేయరాదు అన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది స్థానిక గ్రామ పెద్దలుఉన్నారు.

## పోలీస్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ విక్రాంత్



వీరఘట్టం, నవంబర్ 29 ప్రభాతవార్త
మండలంలోని బిటివాడ గ్రామానికి చెందిన పరసుబోతు పోలీసు నాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ శనివారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, నేనున్నానంటూ వారికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విక్రాంత్‌తో పాటు పాలవలస ధవలేశ్వరరావు, వైశ్యరాజు గోవిందరాజులు, పి.వెంకటరమణ, ఎన్. శ్రీనివాసరావు, బలగ త్రినాధరావు, గుత్తావల్లి రమణ, మన్మథరావు, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ కవితా పురస్కారానికి ఎంపికైన "శ్యామల".. నేడు అవార్డు ప్రధానం

గజపతినగరం, నవంబర్ 29, (ప్రభాతవార్త)



ఈనెల 30వ తేదీన(నేడు) గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా విజయనగరం సాహితీ చైతన్య సమాఖ్య గురజాడ ఉత్తమ కవితా పురస్కారానికి స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ప్రముఖ కవయిత్రి చెల్లిపిల్ల శ్యామల ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30న విజయనగరంలో జరుగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారం శ్యామల అందుకోనున్నారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రమేష్ కుమార్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.శ్యామల రాసిన అనేక కవితలకు బహుమతులు రావడం, ఆమె పలకరింపులు, మినికవితా సంపుటి గతంలో విశేష ఆదరణ లభించింది.

## అట్టహాసంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు

గరివిడి నవంబర్,29 (ప్రభాతవార్త)



ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో మండల విద్యాశాఖాధికారి 2 అప్పన్న ఆధ్వర్యంలో అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.బాలభాస్కరరావు, కాపు శంబాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ, ఆటల పోటీల నిర్వాహక మండల ఇంచార్జి ఉదయ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పర్యవేక్షణలో క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహకర వాతావరణంలో జరిగాయి. పురుషులకు క్రికెట్, మహిళలు కి త్రోబాల్ పోటీలు నిర్వహించారు. 50 మంది పాల్గొన్న ఆటల పోటీల్లో 16 మంది ఉపాధ్యాయులు డివిజన్ స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ 13,14 తేదీల్లో చీపురుపల్లిలో జరిగే డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో ఎంపికైన ఉపాధ్యాయులు పాల్గొంటారని ఉదయ్ కుమార్ వెల్లడించారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలి

### రహదారి ప్రమాదాలు లేని జిల్లాగా పార్వతీపురం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, నవంబర్ 29, (ప్రభాతవార్త) :



జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ, రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, ఎస్పీ యస్.వి.మాధవ్ రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో డ్రగ్స్, గంజాయి నివారణపై మైకు ద్వారా, ప్రతీ 10 ఇళ్లకు ఒక వాలంటీరును ఏర్పాటుచేసుకొని ప్రచారం నిర్వహించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను భాగస్వాములను చేస్తూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల కట్టడికి చేపడుతున్న కట్టుదిట్టమైన చర్యలను కలెక్టర్కు వివరించారు. జిల్లాలో ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. లారీ, ఆటో డ్రైవర్లు, అద్దెకి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు

నెల్లిమర్ల, నవంబర్ 29 (ప్రభాతవార్త)



రైతు సంక్షేమమే తమ కూ టమి ప్రభుత్వ ధ్యేయమని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారాజు అన్నారు. మండలంలోని కొండవెలగాడ గ్రామంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ– రైతన్న మీకోసం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అన్నదాత సుఖీభవ ద్వారా అందిస్తున్న సహాయం, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. వ్యవసాయాన్ని ఆధారపడిన కుటుంబాలకు మరింత బలమైన మద్దతు అందించే విధానాలను అమలు చేయడంలో తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కొండవెలగాడ టిడిపి నాయకులు దంతులూరి అజయ్ బాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను), తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు కర్రి రాజశేఖర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ నాయకుల స్పందన ఏది.. నిర్వాసితుల సూటి ప్రశ్న..

శృంగవరపుకోట,నవంబర్29,(ప్రభాతవార్త)..



మండలంలోని బొడ్డవరలో జిందాల్ ప్రాజెక్టు నిర్వాసితులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసనలు,నిరాహార దీక్షలు శనివారంతో 169వ రోజుకు చేరుకున్నాయి.ఎన్ని రోజులుగా నిర్విరామంగా పోరాడుతున్నా, ప్రభుత్వం, అధికారులు తమ పట్ల చేస్తున్న తప్పిదాలు, అన్యాయాలను ప్రతిరోజూ పత్రికల ద్వారా తెలియజేస్తున్నా ఎస్సీ,ఎస్టీ నాయకులు స్పందించకపోవడం విచారకరమని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేనా మీబాధ్యత అంటూ వారు ప్రశ్నించారు. కనీసం ఒక్క సారైనా నిరసన శిబిరాన్ని సందర్శించక పోవడం వెనుక ఏదో దురుద్దేశ్యం ఉందని ఆరోపించారు. తమకి న్యాయం జరిగే వరకూ తమ భూములు తమకి వచ్చే వరకూ పోరాటం కొనసాగిస్తామని నిర్వాసితులు తెల్చి చెప్పారు.

## సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే కోళ్ల..

శృంగవరపుకోట,నవంబర్29,(ప్రభాతవార్త)..



ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోట నియోజకవర్గం జామి తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతీ అర్జీను స్వీకరించి నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. తహశీల్దార్ కృష్ణంరాజు, ఎంపీడీవో అప్పలనాయుడు,వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీలక్ష్మి,పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణ,మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు రమణ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రంపేట సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో

నెల్లిమర్ల, నవంబర్ 29, (ప్రభాతవార్త).



మండలంలోని చంద్రంపేట గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో కే.రామకృష్ణ రాజు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

## కోనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిపై విచారణ

గరివిడి నవంబర్,29 (ప్రభాత వార్త)



మండలంలోని కోనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సిహెచ్ .వెంకట రమణమ్మ పై శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారి సుబ్రహ్మణ్యం దర్యాప్తు నిర్వహించారు. వైద్యాధికారి రమణమ్మపై కోనూరు మాజీ సర్పంచ్ వెంపడాపు రమణమూర్తి,గ్రామ ప్రజానీకం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జీవన రాణి కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో దర్యాప్తు అధికారిగా సుబ్రహ్మణ్యం శనివారం కోనూరు విచ్చేసి పిహెచ్సిలో దర్యాప్తు నిర్వహించారు. వైద్యాధికారి విధులకు సకాలంలో హాజరు కాకపోవడం, ప్రభుత్వ నిధులు సొంత ఖర్చులకు వినియోగించడం, ఆసుపత్రిలో గర్భిణీలకు పరీక్షలు నిర్వహించక పోవడం, ఆసుపత్రిలో ప్రసవాలు నిర్వహించేందుకు ముందుకు రాకపోవడం ఆరోపణలు నేపథ్యంలో ఆమెపై విచారణ చేపట్టారు. ఫిర్యాదు దారులతో కలిసి దర్యాప్తు అధికారి విచారణ చేపట్టారు. దర్యాప్తు అంశాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి నివేదించనున్నట్లు తెలిపారు.

## ఏది మంచిదో ఏది ముంచినదో ప్రజలే తెలుసుకోవాలి..

చీపురుపల్లి నవంబర్ 29 (ప్రభాతవార్త)..



ఏది మంచి ప్రభుత్వమొ ఏది ప్రజలను ముంచే ప్రభుత్వమొ ప్రజలే తెలుసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం నాడు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో ఆమె పర్యటించారు.ఆమె మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రజలు కూటమి ప్రభుత్వం మోసాలను తెలుసుకోవాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను నెరవేర్చకుండానే ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్న కూటమిపాలకులకు బుద్ధి చెప్పాలని కోరారు. వైద్యం విద్య పేదవారికి దూరం చేయాలన్న దురుద్దేశంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా నిర్మించిన వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్యను దూరం చేస్తుందని ఆమె అన్నారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరాల నాయుడు, నియోజకవర్గ వైస్సార్సీపీ వాలంటీర్ విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాథ్, స్థానిక సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, ఎంపీటీసీ బాణాన రామరత్నం, రమణ వైస్సార్సీపీ నాయకులు బొత్స అనూషకు ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరించి ప్రజలకు అర్థమయ్యేలా కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ అరాచక విధానాన్ని వివరించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న కూటమి పాలకులకు ఓటేసినందుకు ప్రజలు తలదించుకుంటున్నారని ఆమె వివరించారు. బాణాన,శ్రీను, బాణావాళ్ళలక్ష్మి, బాణానరమణ,రామకృష్ణం,ప్రభాత్, కర్రోతు ప్రసాద్, ఈశ్వరావు, కొయ్యన రమణ, లక్ష్మీనారాయణ, దాలినాయుడువైస్సార్ నాయకులతోపాటు,వార్డ్ మెంబర్స్ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతును రాజుగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయం:ఎమ్మెల్యే కోళ్ల

వేపాడ, నవంబర్ 29, (ప్రభాతవార్త)



రైతును రాజుగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని సోంపురంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆమె పాల్గొని అన్నదాతలతో మాట్లాడారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాలతో అన్నదాతలకు అండగా నిలవడానికి రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక లాభాలు వచ్చే పంటలను సాగుచేసి రైతులు ఆర్థికంగా పురోగతి చెందాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన పెంచుకుని ఆ దిశగా పంటలను సాగుచేస్తే మేలు చేకూరుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంతో భూసారం పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా లభిస్తుందన్నారు. రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి, యూనిట్ ఇంచార్జ్ గొర్లెపాటి శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్లెపాటి రాము, ప్రధాన కార్యదర్శి గొర్లెపాటి సింహాద్రి (నల్లబాబు), జాకేరు గ్రామ పెద్ద బుద్ధ అప్పల నాయుడు, మాజీ ఎంపీటీసీ దుల్ల వెంకటరావు, సెక్రటరీ జాగరపు రామకృష్ణ, జాగరపు రాము, వ్యవసాయ అధికారిణి స్వాతి,పంచాయితీ సెక్రటరీ కృష్ణారావు, సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురజాడ వర్ధంతి

నెల్లిమర్ల, నవంబర్ 29, (ప్రభాతవార్త)



ప్రముఖ రచయిత స్వర్గీయ గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా జరిగింది. డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.కే. రేఖ అధ్యక్షత వహించారు. రాష్ట్ర సాహితీ ప్రవంతి గౌరవ అధ్యక్షులు తెలకలపల్లి రవి ముఖ్యఅతిథిగా హాజరై తొలుత గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాగి శివ సీతారామరాజు కళా పీఠం తరఫున 50 పుస్తకాలను కళాశాల విద్యార్థుల కొరకు ప్రిన్సిపల్కు అందజేశారు. తెలుగు అధ్యాపకురాలు డాక్టర్. ఎం. రమా గీతా దేవి మాట్లాడుతూ కందుకూరి సాంఘిక విప్లవాన్ని, గిడుగు భాష విప్లవాన్ని, అంది పుచ్చుకొని, సకలత్త విప్లవానికి అభ్యుదయానికి, నాంది పలికిన వైతాళికుడు గురజాడని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ డాక్టర్ జీ.వీ.ఎస్. జయపాల రావు, వైస్ ప్రిన్సిపల్ డా.టి. అప్పారావు, డాక్టర్. పి.జయలక్ష్మి, డా. బి.శుభ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గందరగోళంలో మున్సిపల్ లీగల్ అడ్వైజర్ ఎన్నిక


సాలూరు నవంబర్ 29 (ప్రభాతవార్త)



సాలూరు పట్టణ మున్సిపాల్టీకి సంబంధించిన వివిధ కేసులు అలాగే ఇతరఅంశాలకు న్యాయపరమైన సలహాల కోసం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారు మూడేళ్లకు ఒకసారి ఎన్నిక జరుగుతుంది. అందులో భాగంగా శనివారం ఉదయం చైర్ పర్సన్ ఈశ్వరమ్మ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్లో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అలాగే నోటిఫికేషన్ జారీ చేసిన మేరకు స్థానిక బార్ అసోసియేషన్ నుండి రెండు అప్లికేషన్లు అడ్వకేట్ తాడ్డి తిరుపతిరావు ఒకరు వడ్డాది షణ్ముఖరావు మధ్య ఎన్నిక నిర్వహించారు. 24 మంది స్టాండింగ్ కౌన్సిలర్లు వాదోప వాదాల అలాగే గందరగోళంలో ఎట్టకేలకు అడ్వకేట్ షణ్ముఖరావుకు మెజార్టీ దక్కడంతో లీగల్ అడ్వైజర్గా ఎన్నుకోవడం జరిగింది. అడ్వకేట్ తాడ్డి తిరుపతిరావుకు 9 మంది కౌన్సిలర్లు ధ్రువీకరణ చేయగా షణ్ముఖరావుకు 12 మంది కౌన్సిలర్లు అలాగే చైర్ పర్సన్ ఈశ్వరమ్మ ఇంకా వైస్ చైర్మన్ అప్పలనాయుడు సపోర్ట్ చేశారు. దీంతో అందరూ ఆయనకు అభినందనలు తెలియజేసారు. మున్సిపల్ కమిషనర్ టిటి రత్న కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, గిరి రఘు, రాపాక మాధవరావు, గొర్లె వెంకటరమణ పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమాన వల్లంపూడి ఎస్సై ఎస్.సుదర్శన్

వేపాడ, నవంబరు 29, (ప్రభాతవార్త)



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మద్యం తాగి ఆటోలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని వల్లంపూడి ఎస్సై ఎస్.సుదర్శన్ తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం తాగి ఆటోలు నడపడం చట్టరీత్యా నేరమైనందున ముద్దాయిలు ఇద్దరికీ ఏడు రోజులు పాటు జైలు శిక్ష, ఇద్దరికీ చెరో 10వేల రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ కొత్తవలస కోర్టు న్యాయమూర్తి విజయ్ చంద్ర తీర్పు చెప్పారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, నవంబర్29, (ప్రభాతవార్త):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన స్థానిక గాయత్రి డిగ్రీ కళాశాలలో జరగబోయే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 23 బహుళ సంస్థల ప్రతినిధులు పాల్గొని అర్హులను ఎంపిక చేస్తారన్నారు. 10వ తరగతి నుండి పీ.జి వరకు చదివిన యువతీ యువకులు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి అర్హతను బట్టి రూ.10,000 నుండి 25,000 వరకు వేతనం లభిస్తుందని అన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా కోటి సంతకాల సేకరణ

గజపతినగరం, నవంబర్ 29 (ప్రభాతవార్త)



ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండలంలో జోరుగా సాగుతుంది. ఇందులో భాగంగా శనివారం గజపతినగరం పట్టణంలోని సిమెంట్ రోడ్, గల పాపులకు వెళ్లి ఆ పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ గేదెల జగదీశ్వరరావు, వివర్స్ వింగ్ అధ్యక్షులు ఊట్లారు శ్రీనివాసరావు, రూంకన భాస్కరరావు, అల్లి రాము నాయుడు, గేదెల వాసు, బూర్ల గణేష్, బూర్ల పైడ్రాజు, గోపి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ..

చీపురుపల్లి నవంబర్ 29 (ప్రభాతవార్త)



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం నాడు చీపురుపల్లి మండల కేంద్రంలో ఏపీ ఎస్ ఎస్ ఎ.డి.పి.సి.యు వారి ఆదేశాల మేరకు చైతన్య భారతి ప్రవేటు యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ సదస్సులు నిర్వహించారు. చీపురుపల్లి బస్టాండ్ ప్రాంతం నుండి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య భారతి ఎన్జీవో యూనిట్ ప్రాజెక్టు మేనేజర్ ఓ. ఉపేంద్ర, ఐసిటిసి కన్సిలర్ ఎస్ శ్రీనివాసరావు, ఏఎస్ఎం లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు, స్థానిక మానవీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బివి గోవింద రాజులు సారధ్యంలో పలు ప్రైవేట్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ పైన అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్య అధికారి తిరుపతిరావు కళాశాల విద్యార్థులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కొరకు పోలీస్ శాఖ 'అభ్యుదయం సైకిల్ యాత్ర'

పాచిపెంట, నవంబర్ 29 (ప్రభాతవార్త)



పోలీసుశాఖ అభ్యుదయం సైకిల్ యాత్ర' ద్వారా అవగాహన కల్పిస్తున్న సిబ్బందికి అభివృద్ధిమస్తూ ఘన స్వాగతం పలుకుతూ, అట్టహాసంగా పార్వతీపురం మన్యం జిల్లాకు ఆహ్వానించిన జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఉత్తర్వుల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లా, పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాంచాలి మీదుగా పాచిపెంట గ్రామంలో 'అభ్యుదయం సైకిల్ యాత్ర'చేశారు. సిబ్బందిని పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజానాయకులు, యువత, విద్యార్థుల వారిని ఆహ్వానిస్తూ, అభ్యుదయం సైకిల్ యాత్ర కోలాటాలు, వాయిద్యాలు, డిజె, తప్పెటగుళ్ళు, గిరిజన సాంప్రదాయ నృత్యం దింసాతో అసేన జనసమూహం నడుమ ఖాళీ చేశారు. అనంతరం పంచాలి గ్రామంలో ర్యాలీగా కోలాటాలు, వాయిద్యాలు, డిజె, తప్పెటగుళ్ళు తో విశేష జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ సుమారు 500 మంది పైగా విద్యార్థులు, ప్రజలు, యువతతో ముందుకు సాగుతూ, పంచాలి గ్రామంలో గల స్కూల్ నందు విద్యార్థులతో మమేకమై వారికి మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలు, వాటిని అరికట్టడానికి చేపట్టే చర్యలు గురించి జిల్లా అదనపు ఎస్పీ అవగాహన కల్పించారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, సమాజంలో మార్పు కోసం ఒక దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశాలతో జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే ప్రక్రియలో అనేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు, అలాగే యువత భవిష్యత్తును కాపాడేందుకు విద్యా సంస్థలను మత్తు రహిత ప్రాంతాలుగా మార్చడం అవసరం అన్నారు. ఈ రోజు ఈ కార్యక్రమంలో సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ, కొటియా సిఐ చంద్రకాంత్ కుమార్, సాలూరు పట్టణ సిఐ అప్పలనాయుడు, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్, మక్కువ ఎస్సై వెంకట రమణ, ఈగల్ సిబ్బంది, చైర్మన్ ఎం.సూర్యనారాయణ, పాంచాలి సర్పంచ్, టిడిపి మండల అధ్యక్షులు జె.యుగంధర్, నాయకులు, యువత, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

వార్త 25 విజయనగరం పార్వతీపురం మన్యం

## సాదాసీదాగా మండల బడ్జెట్ సమావేశం

రామభద్రపురం, నవంబర్ 29, (ప్రభాతవార్త)



ఇద్దరు సభ్యులు అడిగిన ప్రశ్నలు, అధికారుల మౌనంతో మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. శనివారం ఉదయం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 2025–26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్ తోపాటు, 2026–27 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ను ఏకగ్రీవంగా ఆమోదించారు. మామిడివలస యమ్పీటీసీ సభ్యుడు మడక తిరుపతినాయుడు విద్యుత్ శాఖ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విద్యుత్ స్తంభాలు రహదారుల పక్కనే వేస్తున్నారని, ఎక్కడ వేస్తున్నారో కనీసం గ్రామ సర్పంచ్లకు సమాచారం ఉండట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రొంపల్లి యమ్పీటీసీ సభ్యుడు భవిరెడ్డి శంకరరావు తమ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలకు చాలా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని అధికారులను సరి చేయాలని కోరారు. మండల తహశీల్దార్ అబుజాన్నీరాష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం రత్నం, యమ్పీటీసీలు, సర్పంచ్లు,అన్ని శాఖల అధికారులు,మండల పరిషత్ సీనియర్ సహాయకుడు చొక్కాపు శ్రీరాములునాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాలవలస పరామర్శ

మక్కువ నవంబర్ 29 (ప్రభాతవార్త):



మక్కువ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మావుడి సోదరులను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, పార్వతీపురం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు శనివారం వారి స్వగృహంలో పరామర్శించారు. కీర్తిశేషులు అరుణమ్మ చిత్రపటానికి ఎమ్మెల్సీఅంజలి ఘటించారు. వైసీపీ నాయకులు దండి శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్కు విశేష స్పందన : మంత్రి "కొండపల్లి"కి వినతుల వెల్లువ

గజపతినగరం, నవంబర్ 29 ( ప్రభాతవార్త)



రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ శనివారం సాయం త్రం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభించింది. అర్జీదారులు తమ సమస్యలపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్కు వినతులు అందజేశారు. అర్జీదారుల ప్రతి ఒక్కరి వినతిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్వయంగా విని, ఆ తర్వాత వినతులు స్వీకరించారు. సుమారు 40 మంది చిరు వ్యాపారులు, ఓ వ్యాపారి ఆర్థిక మోసానికి సంబంధించి మంత్రి కొండపల్లికి ఫిర్యాదు చేయడం విశేషం. అర్హులైన లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా దర్బార్లో అందజేసిన వినతుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తమ కూటమి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పివిపి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, రాపాక అచ్చంనాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్ని అక్కట్టుకున్న బెహరా కాలేజ్ సైన్స్ ఎగ్జిబిషన్ పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల


లక్కవరపుకోట నవంబర్ 29(ప్రభాతవార్త)



మండలంలోని కొత్తాడ గ్రామంలో గల బెహరా కాలేజీలో శనివారం జరిగిన 2025 నెక్స్ట్ టెక్ ఎక్స్పోజ్ ఆఫ్ జాయ్ పేరుతో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన వివిధ సైన్స్ ప్రయోగాల మోడల్స్ విద్యార్థులను అమితంగా ఆకట్టుకున్నాయి ప్రతి ఏడాది కళాశాల డైరెక్టర్ విజయ్ బెహరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్లో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొని ఎగ్జిబిషన్ ప్రారంభించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డైరెక్టర్ విజయ్ బెహరా మాట్లాడుతూ అదునాతన ల్యాబ్లు మంచి ఫాకల్టీ తోతక్కువ ఫీజులతో మంచి విద్యా బుద్ధులు నేర్పించేందుకు తమ సంస్థ ద్వారా అందిస్తున్నామని ఐటీఐ పాలిటెక్నిక్ ఇంటర్ నర్సింగ్ డిగ్రీ పిజిల వంటి కోర్సులు అందిస్తున్నామని అని ఆమె తెలిపారు. డైరెక్టర్ బెహరా భాస్కరరావు ఉపాధ్యాయులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా విహార యాత్ర ఏర్పాటు చేసిన ఎంపీపీ గేదెల

లక్కవరపుకోట, నవంబర్ 29, (ప్రభాతవార్త)



లక్కవరపుకోట మండల ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు శనివారం పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా మండల రోజే ఎంపీపీ వైసీపీ నాయకులకు కార్యకర్తలకు జగదల్పూర్ ప్రాంతానికి విహారయాత్రకు తీసుకువెళ్లగా అదే రోజు రాత్రి ఘనంగా పుట్టినరోజు వేడుకలు అక్కడే నిర్వహించుకున్నారు అనంతరం జరిగిన విహారయాత్రలో ఎంపీపీ తన అనుచరులను నాయకులను కార్యకర్తలను జగదల్పూర్ పరిసర ప్రాంతాలు గల అలయాలు వాటర్ ఫాల్స్ ఇతర పర్యాటక ప్రదేశాలకు తీసుకువెళ్లారు. ఎంపీపీ తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకొని కార్యకర్తలు నాయకుల కళ్ళలో సంతోషాన్నిచ్చి ఆయన సంతోషం పొందారు. ఈ పుట్టినరోజు విహారయాత్రలో ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అధైర్యపడవద్దు.. అండగా ఉంటా : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, నవంబర్ 29,(ప్రభాతవార్త)



కార్యకర్తలు ఏ ఒక్కరూ అధైర్య పడవద్దని, మీకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి శ్రీనివాస్ నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, సామాన్య కార్యకర్తల లోనుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అన్న నందమూరి తారక రామారావు నుండి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నాయకులందరూ సామాన్య ప్రజానీకానికి దగ్గరగా ఉండాలని సూచిస్తున్నారని అన్నారు. ప్రతివారం గజపతినగరం పార్టీ కార్యా లయంలో తన ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక నాయకుల సహకారంతో పరిష్కారం కాని అంశాలను విజయనగరంలో ఉన్న మంత్రి కార్యాలయంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు తమ కార్యాలయం తలుపులు ఎల్లప్పుడూ తెరుచుకొని ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ గోపాలరాజు, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, రాపాక అచ్చం నాయుడు, కొండపల్లి భాస్కర్ రావు, చప్ప చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్లు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు


గజపతినగరం, నవంబర్ 29 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన ఉపాధ్యాయుల మండల స్థాయి క్రికెట్, త్రో బాల్ పోటీలు మండలంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగాయి. ఈ పోటీల్లో పురుష ఉపాధ్యాయులకు కోసం నిర్వహించిన క్రికెట్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే మహిళా ఉపాధ్యాయినీలు కోసం నిర్వహించిన త్రోబాల్ పోటీలు కూడా అంతే ఉత్సాహంగా జరిగాయి. పోటీలు అనంతరం డివిజనల్ స్థాయికి వెళ్లే జట్టును క్రీడా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు ప్రతిభ ఆధారంగా ఎంపిక చేశారు. మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ, బి.సాయి చక్రధర్, మండల ఇంచార్జ్ చింత సత్యనారాయణ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టాలి -సిఐ నారాయణరావు

రామభద్రపురం, నవంబర్ 29 (ప్రభాతవార్త)



రామభద్రపురం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు అన్నారు. శనివారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని బొబ్బిలి సాలూరు జంక్షన్ నుండి రాజాం రోడ్ గాంధీ బొమ్మ వరకు సంకల్పం ర్యాలీ నిర్వహించారు. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం నివారణకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ గంజాయి, ఖైనీ గుట్కాల వంటి మాదక ద్రవ్యాల వాడకం వల్ల యువత చిన్న వయసులోనే తమ ఆరోగ్యాన్ని కోల్పోయి క్యాన్సర్ వంటి జబ్బుల బారిన పడు తున్నారని,వారు మరణించి కుటుంబాలను రోడ్డుపై పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అబుజాన్నీరాష్, యమ్పీడీఓ యమ్ రత్నం,మండల విద్యాశాఖాధికారి సురేష్,స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్, జిల్లా సన్నకారు సంఘం అధ్యక్షుడు మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు, నర్సాపురం సర్పంచ్ కోట వెంకట నాయుడు,బెవర సీతారాం,జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాలనాయుడు, స్థానిక యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

30-11 pg 9.qxd:30-11 pg 9.qxd 1/1/02 6:07 AM Page 1



# శనగ రుచులు

తెల్లటి కాబూలీ శనగలు. గోధుమ రంగు దేశీ శనగలు వేటికవే మహా రుచి. నానబెట్టి మొలకలొచ్చాక తిన్నా, ఉడికించి గుగ్గిల్లు తిన్నా మంచి పోషకాహారం. ఇక శనగలతో చేసే వంటలైతే చేసే వంటలైతే వహ్వా అనిపిస్తాయి. వాటిల్లో మీ కోసం కొన్ని..

## ఫలాఫెల్...

కావలసినవి : శనగలు-2 కప్పులు, శనగపిండి లేదా మైదా-2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు-అర కప్పు, వెల్లుల్లి తరుగు-చెంచా, ధనియాల పొడి-2 చెంచాలు, జీలకర్ర చెంచా,



మిరియాల పొడి-చెంచా, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి ముద్ద - అర చెంచా, కొత్తిమీర తరుగు - అర కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** శనగలు కడిగి 12 గంటలు నానబెట్టాలి. వీటికి కాస్త గాలి తగలాలి కనుక మూతపెట్టకుండా శుభ్రమైన వస్త్రాన్ని కప్పాలి. ఆ నీళ్ల తీసేసి కడిగి మిక్సీ జార్‌లోకి తీయాలి. అందులో శనగ లేదా మైదాపిండి, ఉల్లి, వెల్లుల్లి తరుగు, ధనియాల పొడి, జీలకర్ర, మిరియాల పొడి, కారం, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసికాస్త బరకగా ఉండేలా గ్రేండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నిమ్మకాయంత ఉండలు చేసి కాగుతున్న నూనెతో వేయించుకుంటే సరిపోతుంది. ఇవి కొబ్బరి పచ్చడితో మరింత కమ్మగా ఉంటాయి.

## హమ్మస్ తాహినీ..



కావలసినవి : ఉడికించిన శనగలు-కప్పున్నర, నువ్వులు-ముప్పావు కప్పు, ఆలివ్ నూనె-4 టేబుల్ స్పూన్లు నిమ్మరసం-2 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-2, ఉప్పు-తగినంత, రెడ్ పెప్పర్ ఫ్లేక్స్-అర చెంచా. కొత్తిమీర తరుగు-చారెడు, సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో, కీరదోస ముక్కలు-అన్నీ కలిపి అర కప్పు, పిటా బ్రెడ్-150 గ్రాములు.

**తయారీ :** ముందుగా నువ్వులను వేయించాలి. వాటికి రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె జతచేసి రుబ్బి, తాహినీ తయారుచేసుకోవాలి. పిటా బ్రెడ్‌ను కాస్త వేడి చేయాలి. మిక్సీ జార్‌లో ఉడికించిన శనగలు, కొన్ని నీళ్ల, మిగిలిన ఆలివ్ నూనె, నిమ్మరసం, వెల్లుల్లి రెబ్బలు ఉప్పు, తాహినీ వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ఒక ప్లేటులోకి తీసి రెడ్ పెప్పర్ ఫ్లేక్స్ కొత్తిమీర తరుగు ఉల్లి టొమాటో, కీరదోస ముక్కలతో గార్నిష్ చేసి. పిటా బ్రెడ్‌తో సర్వ్ చేయాలి.

## చనా పులావ్ ...

కావలసినవి : శనగలు-2 కప్పులు, బాస్మతి బియ్యం-కప్పున్నర, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-టేబుల్ స్పూన్, ఉల్లి పాయ-1, పచ్చిమిర్చి-4, వెల్లుల్లి రెబ్బలు-4, అల్లం ముద్ద-చెంచా, దాల్చిన చెక్క-అంగుళం ముక్క, బిర్యానీ ఆకులు-2, మిరియాలు-అర చెంచా, బ్లాక్ కార్డమం-1, లవంగాలు-5, జీలకర్ర-టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-చారెడు.

**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి కడిగి నానబెట్టాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె కాగా ఉల్లి తరుగును వేయించాలి. అది కాస్త వేగాక, దాల్చినచెక్క బిర్యానీ ఆకులు, మిరియాలు, బ్లాక్ కార్డమం, లవంగాలు జీలకర్ర, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముద్ద వేసి రెండు నిమిషాలు వేగనివ్వాలి. అందులో 8 కప్పుల నీళ్ల శనగలు వేసి కలియతిప్పి.. సెగ పెంచాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు కడిగిన బియ్యం, ఉప్పు వేసి మీడియం సెగ మీద ఉడికించాలి. దించే ముందు నెయ్యి కొత్తిమీర వేయాలి. □



# సహాయ కోచ్‌గా సేవలందిస్తూ..



కళ్యాణి

అప్పటివరకూ గల్లీలో క్రికెట్ ఆడినా.. అందులో భవిషత్తు ఊహించుకోలేదు. కానీ, ఓ పత్రికా ప్రకటన ఆమె ప్రయాణాన్ని మలుపు తప్పింది. లేటు వయసులో సెలెక్షన్స్‌కి వెళ్లి విశాఖ జిల్లా క్రికెట్ జట్టుకి ఎంపికయ్యారు కోసన కళ్యాణి. ఇప్పుడు బిసిసిఐ నుంచి ఆంధ్ర క్రికెట్‌కు లెవెల్-1 సహాయ కోచ్‌గా సేవలందిస్తున్నారు. చిన్నప్పటి నుంచీ నాకు ఆటలంటే ఇష్టం. స్కూల్ స్థాయిలో ఎన్నో ప్రైజులూ అందుకున్నా. వీధిలో అన్నయ్య, స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడటం నాకెంతో సరదా! కానీ, అందులోనే ఎదగాలని ప్రత్యేకంగా ఎప్పుడూ అనుకోలేదు. డిగ్రీ చదివేటప్పుడు.. జిల్లా మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పత్రికల్లో ప్రకటన వచ్చింది. అన్నయ్య దాన్ని చూపించి.. రోడ్డు మీద ఆడటం కాదు.. అక్కడ నిరూపించుకో అన్నాడు. అది 2006. అప్పటికి మహిళా క్రికెట్‌కు అంత ఆదరణ లేదు. అయినా హాజరయ్యా. బౌలర్ బంతి వేయగానే గట్టిగా కొట్టా. అది చాలా దూరం వెళ్లి కాలేజీ కిటికీని తాకింది. గ్లాసు పగిలింది. అప్పటి వరకూ ఎవరూ అలా కిటికీ అద్దాల్ని పగలగొట్టలేదన్నారు. శక్తిని ఉపయోగించి కొట్టిన ఆ బంతి దెబ్బకు విశాఖ జిల్లా జట్టులో స్థానం సంపాదించగలిగా. అదీ 19 ఏళ్ల వయసులో చాలా ఆలస్యంగా ఇందులోకి అడుగుపెట్టా. ఆ తర్వాత అనంతపురంలో జరిగిన ఇంటర్ స్టేట్ మీట్‌లో పాల్గొన్నా.

**వివాహమైనా...** అదే సమయంలో నాకు పెళ్లయ్యింది. తర్వాతా నాకు ఆడాలనే ఇష్టం ఉన్నా.. కొద్ది రోజులు క్రికెట్‌ని వదిలేయాల్సి వచ్చింది. ఆపై కొన్నాళ్లకు అండర్-19 స్టేట్ సెలెక్షన్ కోసం విశాఖ నుంచి ప్రాతినిధ్యం వహించాలని పిలుపొచ్చింది. దీంతో ప్రూవ్ చేసుకోవడానికి ఇంట్లోవాళ్లని రెండేళ్ల సమయం అడిగా. వారు ఒప్పుకోవడంతో ఆట మీద దృష్టిసారించా. ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఏయూ నుంచి పాల్గొన్న మొదటి మహిళా జట్టులోనూ ఉన్నా. నాకు ఫీల్డింగ్ అంటే ఇష్టం. యువరాజ్‌సింగ్, మహమ్మద్ కైఫ్‌ల ఆటను స్ఫూర్తిగా తీసుకున్నను.



దాంతో చాలా రోజులు జట్టు సభ్యురాలిగానే మిగిలిపోయా. రాష్ట్రంలో బెస్ట్ ఫీల్డర్‌గా ఉండడంతో బ్యాటింగ్ కు అవకాశం దొరికేది కాదు. ఈ వివక్ష మీద అప్పట్లో సెలక్టర్లని ప్రశ్నించా. 2009-10 సీజన్‌లో ఆంధ్ర క్రికెట్ సీనియర్ల జట్టులో చోటు దక్కించుకున్నా. టీ 20లకూ ఎంపికయ్యా. మొదటిసారి గోవాలో జరిగిన మ్యాచ్‌కు హాజరయ్యా. అయితే, దురదృష్టవ శాత్తు ఆ ముందురోజు గాయం కావడంతో స్టాండ్‌కే పరిమితమవ్వాల్సి వచ్చింది. తర్వాత బాబు పుట్టడం, ఆపై జరిగిన రోడ్డు ప్రమాదంతో ఆటకు దూరమవ్వాల్సి వచ్చింది.

**కోచ్‌గా అవకాశం :** విమెన్ క్రికెట్ మాజీ ప్లేయర్లకు కోచ్‌గా అవకాశం ఇవ్వడంతో నేషనల్ క్రికెట్ అకాడమీ లెవెల్-1 కోచ్‌గా 2023లో ఎంపికయ్యా దానికంటే ముందు ఏసిఏ తరపున వీడిసిఏలో రెండేళ్లపాటు ఉచితంగా పిల్లలకు కోచింగ్ ఇచ్చా. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో క్రికెట్ కోర్సు చేశా. ఆ సర్టిఫికెట్, క్రీడానుభవం కోచ్‌గా అవకాశం తెచ్చింది. దీంతో బిసిసిఐ తరఫున ఏసిఏ విమెన్ క్రికెట్ కోచ్‌గా పనిచేసే అవకాశం లభించింది. □

# దేవుడి వాక్యం బ్రతికిస్తుంది..



'నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది' (కీర్తన 119: 50), 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది' (కీర్తన 119:105). దేవుడి వాక్యం సజీవమైనది. దేవుడు మనతో నిత్యం తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. మనకు ఆహారం కూడా వాక్యమే. మనం ఏదీ చేసినా అదంతా దేవుడి వాక్యాను సారంగా ఉండాలి. ఎందుకంటే వాక్యమంటే దేవుడు దేవుడంటే వాక్యం. ఆదియందు వాక్యం ఉండెను.. వాక్యం దేవుడై యుండెను అని యోహాను 1:1లో సెలవిస్తున్నది. వాక్యం భవిష్యత్తుపై ఆశల్ని చిగురింప చేస్తుంది. నిరాశ, కృంగుబాటులో ఉన్నవారు బైబిల్ చదివినప్పుడు దేవుడు వారికి వాక్యం ద్వారా ఓదార్చుతాడు. అంతే కాదు, ఆ కష్టాల నుంచి బయటికి తీసుకొస్తానని వాగ్దానం చేస్తాడు. అంతే కాదు వాక్యం దేవుడికి మరింత సమీపం లోకి తీసుకొని వస్తుంది. కాబట్టి దేవుడి వాక్యాన్ని చదవడంలో నిర్లక్ష్యం ఉండ కూడదు. ప్రతిరోజూ బైబిల్ చదవాలి, ప్రార్థన చేసుకోవాలి. ఈ రెండు రైలుపట్టాల్లాంటివి.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## బోలెడు లాభాలు..

పొయ్యిమీద అన్నం ఉడుకుతోంది. మూత తీయడానికి సమయానికి హోల్డర్ కానీ, బట్ట కానీ లేదు. గాజు సీసా మూత బిగుసుకు పోయింది. ప్రయత్నిస్తుంటే చేతికి జారిపోతుంది. వెల్లుల్లిపై పొట్టు తియాలి. వీటన్నింటికి వేర్వేరు పరికరాలకోసం వెతక్కండి. సలికాన్ ట్రైవెట్స్ సెట్ ఒకటి ఇంట్లో ఉంటే చాలు. ఇవి వంటింట్లో ఎన్నో రకాలుగా ఉపయోగపడాయి.



వీటిపై ఉండే డిజైన్ తేనెటీగలు పెట్టే హనీ కాంబ్‌లా ఉంటుంది. దీంతో వేడిపాత్రల్ని పట్టుకోవచ్చు. ఇవి వేడికి కరగవు. మూతలు తీయడానికి అనుకూలంగా ఉంటాయి. వెల్లుల్లి పొట్టుని వీటితో నలిపి తీయడం తేలిక. వేర్వేరు రంగుల్లో దొరుకుతాయి కాబట్టి డైనింగ్ టేబుల్‌పైన టీకప్పులు పెట్టుకొనే కోస్టర్లుగా కూడా పనికొస్తాయి. □

## ముఖంపై గీతలు



మేకప్ సరిగా వేసు కోకపోతే ముఖంపై గీతలు కనిపిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. అలా కాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.

ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృతకణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగాకనిపిస్తుంది. మేకప్ వేస్తే నిండుగా ఉంటుంది. ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారితకీన్స లర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియో గించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి. నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడతాయి. □

## మనసు స్థిరంగా..

మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తు న్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజిటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగాఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగే, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం. □



# తెర



## 'అఖండ 2' రుద్ర తాండవ విన్యాసం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా ఖిఅఖండ 2: తాండవంఖి. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ^అఖండ 2: తాండవ౦ 2డీ, 3డీ రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. భారీ సంఖ్యలో అభిమానులు హాజరైన ఈ వేడుక అద్భుతంగా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం, ఈ వేడుకకు విచ్చేసిన అభిమానులందరికీ ధన్యవాదాలు. ఇన్ని కోట్ల మంది అభిమానుల ప్రేమను పొందడం పూర్వజన్మ సుకృతం. మనది జన్మజన్మల అనుబంధం. మనిషి నిత్యవసర వస్తువులనే సినిమాని కూడా ఎంచుకున్నాడు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ... ఈ వేడుకల్లో పాల్గొన్న పెద్ద వాళ్ళందరికీ, సోదర సమానులైన నందమూరి అభిమానులకు సినీ అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. తెలంగాణ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పోలీస్ డిపార్ట్మెంట్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

## స్వర్ణోత్సవానికి 'సోగ్గాడు'




నటభూషణ శోభన్ బాబు నటించిన 'సోగ్గాడు' చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ కలెక్షన్లను హోరెత్తించి...అనేక రికార్డులను సొంతం చేసుకుంది. పల్లెటూరు నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం తర్వాత 'సోగ్గాడు' శోభన్ బాబు అని పిలవడం మొదలు పెట్టారు. శోభన్ బాబు, జయచిత్ర, జయసుధ నాయకానాయికలుగా కె.బాపయ్య దర్శకత్వంలో సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై డి.రామానాయుడు నిర్మించిన ఈ చిత్రం నాటి ఇంటిల్లిపాదినీ ఆకట్టుకుని అజరామరంగా నిలిచింది. 1975 డిసెంబర్ 19న విడుదలైన ఈ చిత్రం సరిగ్గా ఈ ఏడాది డిసెంబర్ 19 నాటికి 50 ఏళ్లు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవం జరుపు కోనున్నది. ఈ నేపథ్యంలో సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్‌బాబు సేవాసమితి సంయుక్తంగా శ్రేయాస్ మీడియా సౌజన్యంతో డిసెంబర్ 19 తేదీన హైదరాబాద్‌లో స్వర్ణోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించ నున్నాయి. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ పోస్టర్‌ను హైదరాబాద్, రామానాయుడు స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు విచ్చేశారు. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి.సురేష్ బాబు మాట్లాడుతూ, ఈ సినిమాలోని కామెడీ ట్రాక్ తనకే కాదు ప్రతీ ఒక్కరినీ అలరించిందని అన్నారు.

## సావిత్రి 90 వ జయంతి సభ



డిసెంబర్ 6న సావిత్రి 90 వ జయంతి సభ : 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలకు సత్కారం మా మాతృమూర్తి, మహానటీ అయిన శ్రీమతి సావిత్రి గారి 90వ జయంతి వేడుకలను హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు^సావిత్రి మహోత్సవ్‌ఖి పేరిట నిర్వహిస్తున్నాము. ప్రముఖ కళా సంస్థ "సంగమం" ఫౌండేషన్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో డిసెంబర్ 1 నుంచి 5 వరకు సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90 వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకాదత్, స్వప్నాదత్ లనూ, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్య లనూ ప్రత్యేకంగా సత్కరిస్తున్నాము. మండలి బుద్ధప్రసాద్ గారి అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు ముఖ్య అతిథిగా, చలన చిత్ర ప్రముఖులు "ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు" అని విజయచాముండేశ్వరి తెలిపారు.

డిసెంబరు 25న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలోని ఎమోసనల్ డ్రామా అంటూ కొనసాగే ఓ మాసివ్ పాటను చిత్ర సమర్పకుడు సురేష్‌బాబు విడుదల చేశారు. శుక్రవారం జరిగిన ఈ పాత్రికేయుల సమావేశంలో ఈ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ కొత్తతరం అంతా కలిసి ఈ సినిమా చేశారు. ఎంతో డబ్బు ఖర్చు పెట్టి ఎంతో రిచ్‌గా చేశారు. నాని బండ్రెడ్డి మంచి క్రియేటివిటి ఉన్న పర్సన్. కెమెరా వర్క్ అన్ని బాగున్నాయి. ఈ సినిమా కోసం ఎంతో ఖర్చు పెట్టి క్లైమాక్స్‌ను షూట్ చేశారు. ఓ స్టేడియంను తీసుకుని, పతంగుల పోటీ పెట్టి ఎంతో భారీగా ఆ పతాక సన్నివేశాలు తీశారు. సినిమా తప్పకుండా అందరికి నచ్చుతుంది. తప్పకుండా ఈసినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాతల్లో ఒకరైన నాని బండ్రెడ్డి మాట్లాడుతూ సినిమాను, నన్ను నమ్మి సురేష్‌బాబు గారు ఈ సినిమాకు సమర్పకునిగా వ్యవహరి స్తున్నారు. ఆయనకు నా కృతజ్ఞతలు. నవ్యమైన కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది అన్నారు. సంగీత దర్శకుడు జోస్ జిమ్మి మాట్లాడుతూ సురేష్ బాబు గారి చేతుల మీదుగా సాంగ్ విడుదల కావడం ఆనందంగా ఉంది. నేను పుట్టింది కేరళలో అయినా పెరిగింది భీమవరంలో. నా పాటలు, సినిమా అందరికి నచ్చుతుందని నమ్మకం ఉంది. అన్నారు. పూజిత్ మాట్లా డుతూ ఈ సినిమాలో ప్రతి సాంగ్ అందరిలో హుషారు తెప్పించే విధంగా ఉంటుంది. ఈ పాటలు నా మ్యూజికల్ టేస్ట్‌ను మార్చేశాయి. తప్పకుండా ఇలాంటి ఓ బ్యూటిఫుల్ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నారు అన్నారు. ప్రణవ్ కౌశిక్ మాట్లాడుతూ మా చిన్న సినిమాను అందరూ సపోర్ట్ చేయాలి. సినిమాపై మంచి నమ్మకం ఉంది. అందరం కొత్త వాళ్లమే. కష్టపడి ఓ మంచి సినిమాను పెద్దగా తీశాం. సురేష్‌బాబు గారు యాడ్ అవ్వడంతో ఈ సినిమా రేంజ్ మారిపోయింది. మా సినిమాపై ఉన్న టెన్షన్ అంతా పోయింది. ఎమోస నల్ డ్రామా అనే సాంగ్ ఎంతో మాసివ్‌గా ఉంటుంది.

## అందరికి నచ్చుతుంది 'పతంగ్'



## అర్జునుడి గీతోపదేశం' శరవేగంగా షూటింగ్



రాజు వెడ్స్ రంబాయి ఫేమ్ అఖిల్ రాజ్ హీరోగా సతీష్ గోగాడ దర్శకత్వంలో ఫస్ట్ కట్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై త్రిలోక్ నాథ్ కాళిశెట్టి నిర్మిస్తున్న చిత్రం టైటిల్ 'అర్జునుడి గీతోపదేశం'రాజు వెడ్స్ రంబాయి ఫేమ్ అఖిల్ రాజ్ దివిజ ప్రభాకర్, ఆదిత్య శశికుమార్, సదన్, వసంతిక మచ్చ, హీరో హీరోయిన్స్ గా రూపొందుతున్న చిత్రం అర్జునుడి గీతోపదేశం. వరలక్ష్మి శరత్ కుమార్ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తున్నారు. సతీష్ గోగాడ ని దర్శకుడిగా పరిచయం చేస్తూ ఫస్ట్ కట్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై త్రిలోక్ నాథ్ కాళిశెట్టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 80 షూట్ హైదరాబాద్, రాజమండ్రి, అమలాపురం పరిసర ప్రాంతాల్లో జరిగింది. ఆఖరి షెడ్యూల్ డిసెంబర్ లో మొదలవుతుందని చిత్ర నిర్మాత త్రిలోక్ నాథ్ కాళిశెట్టి తెలిపారు.

## 'డిస్కవర్ ఆంధ్ర' ఈవెంట్‌లో సాయిదుర్గ



ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నవదీప్ పల్లపోలి, సాయి దుర్గ తేజ్ సారథ్యంలో శ్రీకాంత్ మన్నెపురి ^డిస్కవర్ ఆంధ్ర డాక్యుమెంటరీని తెం^కెక్కించారు. ఈ ప్రాజెక్ట్‌ని పడాల సురేందర్ రెడ్డి, శ్రావ్య కూనం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. శ్రీకాంత్ కోసం ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఆంధ్రను ఇంత అద్భుతంగా చూపిస్తున్న శ్రీకాంత్ గారికి థాంక్స్. నవదీప్ మాట్లాడుతూ ..^శ్రీకాంత్ 2014లో ఈ వైల్డ్ లైఫ్ జర్నీని ప్రారంభించారు. శ్రీకాంత్ తీసిన డాక్యుమెంటరీని నాకు చూపించారు. అదంతా ఏపీలో తీసింది అని చెప్పడంతో షాక్ అయ్యాను.. శ్రీకాంత్ మన్నెపూరి మాట్లాడుతూ ..నేను నా గ్రాడ్యుయేషన్ పూర్తయిన తరువాత వైల్డ్ లైఫ్ గురించి ఎక్కువగా రీసెర్చ్ చేశాను. ప్రతీ ఒక్కరూ ఏదో ఒక ప్లేస్ గురించి చెప్పారు. కానీ మన తెలుగు రాష్ట్రాల గురించి ఎవ్వరూ చెప్పలేదు. కానీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లో వాలంటీర్‌గా చేసిన తరువాత నాకు చాలా విషయాలు తెలిశాయి. మన ఆంధ్రలోనే ఎన్నో అద్భుతాలున్నాయి.